Sri C. V K Rao —Under Rule 194 of the Rules of Procedure and Cunduct of Business in the A P Legislative Assembly it is stated as "194 Question of privilege—A member may, with the consent of the Speaker, raise a question involving a breach of privilege either of a member or of the House or of a Committee thereof " The Budget Session is very important thing and in a Budget session they have got to give full facilities to the House and also to Members to participate in the discussion and for that purpose definite Rules have been laid down and it is the duty of the Government, the Ministers to scrupulously observe those Rules If they fail to do it amount to a breach of privilege, because as you know sir, the Budget is of the highest importance in the Legislature and for that a large portion of time is being devoted Therefore it is of great significance in the entire administration and the democratic functioning As such the Minister in-chage of that Demand is bound by the procedure and the fuctioning of the Leg slative Assembly He has got to honour it He should not belittle the House and thereby commit a breach of privilege sir Now with regard to the Ruling, (which you have given the other day) the directions of the Speaker are binding on all In order to facilitate the Members to study the demand in full on which a policy statement will be made by the Minister concerned and the particular demand you have directed the Minister to make that policy statement available a day in advance It happened so on one day In another case they have delayed and you pulled up the Government Yesterday they have deliberately made that policy statement very late It is not one demand there are nearly four demands and they are important demands concerning the Budget They have just placed them at 9-30 or so, circulated it, and as such your order was flouted by the Ministers concerned and that it is a serious matter If you permit the Minister to flout the Order of the Speaker then the entire functioning of the Legislature gets into chaos and as such it is the bounden duty of every Legislator to see that the Orders issued by the Speaker are respected and

followed fully Time and again I have brought to your notice how the Ministers are taking it very lightly.

Sri G Rajaram —But don't provoke the hon Speaker

Sri C V K Rao —We are not following the orders This is a very bad remark by the Minister He should not have made that The question of provocation does not arise and on the other hand that kind of comment is unwarranted and disrespectful Let me tell him Excuse me Sir the Member should not interrupt when I am quoting the rule to ask you to give a Ruling Can any Member prevent the Speaker, Sir Is not the Speaker competent enough to pull up a Member? Therefore the Minister has made a statement uncalled for and unwarranted You are giving as much liberty as possible to the House The Ministers who are highly responsible to this House cannot flout it that way If that were so the honour and prestige of the House which has been built up for years would go to naught and your Ruling has been flouted You have already pulled up in another instance When there was a discussion on the Demands, you were not present sir Had you been present you would have given a warning The Deputy Speaker was there and after that I drew the attention of the Dy Speaker also

According to the provision under Rule 163 sub rule 2 "Each demand shall contain first, a statement of the total grant proposed, and a statement of the detailed estimates under each grant divided into items' It is highly essential, otherwise you don t know what the Government is doing The Government has kept the majority here, the Opposition is a microscopic minority and it is the bounden duty of the Opposition to haul up the Government The Ministers are accountable to this House They have to give detailed estimates under each grant

Sri G Rajaram — Under which rule

Sri C V K Rao - You better read fully the Rules I have already quoted the rule 163 sub rule 2 on page 51

Sri G Rajaram —Please read Rule 165

Sri C V K Rao — He wants me to explain Rule 165 I will read Rule 165, Sir "The Minister while moving a demand for grant shall furnish to the House an explanatory note regarding the working of the department during the year and may make a statement explaining the policy underlying the demand' He has moved a Demand The Minister cannot say that he has not moved the Demand

Sri G Rajaram — At the time of moving or before moving only we have supplied it

10 30 a m

Sri C V, K Rao — Sir, printing is a different matter The notes are prepared by the concerned Heads of Departments and the Secretaries, but the Ministers do not read them and place without reading

Now, in the note, the working of the Department has not been given here I would request to go through Demands If it is a Demand on Power, the working of the Department concerned, etc, its functions, progress and failures ought to have been here Whatever, the grant, the working of the Department concerned should be placed in the shape of a Note, which is not here

There are number of Demands Minor Irrigation, Multipurpose River Project and then the Major Irrigation, etc

There are simply three names on the front page without each Demand containing an Explanatory Note in the following pages, and also the statement is not there

The Government has miserably failed to comply with the provisions of Rule 165, and the directions of the Chair Therefore, it is a clear breach of privilege and they should be dealt with according to Rules, Hence, here is my Privilege Motion

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —అధ్యక్షా అక్కడ రైల్ మూవింగ్ ది డిమాండు పెట్టుమని వుంది ఆ విషయములో రాజారాంగారు కరక్టు అనుకుంటున్నాను While moving the Demands they have followed neither the Rule nor the convention స్పీకరుగారు ఖచ్చితమైన ఆదేశాలు అంతకుముందు యిచ్చి వున్నారు డిమాండు మీద చర్చ జరగాలంటే డిమాండు యిచ్చే ముందు రోజు నోటు యిస్తే తప్ప సభ్యులు తయారు అయివస్తే తప్ప బాగుండదని చెప్పారు అందుకని కన్వెన్షన్‌ను బ్రేక్ చేశారు, రూలుకు భిన్నంగా కాదు, సాంప్రదాయానికి భిన్నంగా నడుచుకున్నారని మనవిచేస్తున్నాను

Sri C V K Rao —The Rules give you full power to ask for a policy statement Even while moving the Demands he has not given a note, even though you had directed in earlier cases to place policy statements

Sri A Sriramulu —Apart from Rules, let us go by facts These are the types of notes, prepared in a perfunctory manner to enable the Members to know the activities of the Department In fact they are supplied so that the Members could make useful contribution after studying it If a note is supplied at 9-30, how is it possible to go through this Is it the intention of the Government that no Member makes a contribution If the Government really wishes that Members also should participate and make some contribution, these Notes and other relevant papers be supplied at least 48 hours before the discussion takes place Some better convention can be established You, Mr Speaker, can help in this

శ్రీ జి రాజారాం —అధ్యక్షా, రూలు ప్రకారముగా వయతేటు చేయలేదు కొన్ని పరిస్థితులలో అప్పుడప్పుడు ఒక రోజు యివ్వలేకపోతున్నాము

Mr Speaker —You can convince the House as to why you were not able to give it earlier

శ్రీ జి రాజారాం —పవరు ఫేల్యూరు కావడమువల్ల ప్రింటింగు ప్రెస్ మూడు నాలుగు గంటలు ఆగిపోయింది ఇంకా అనేక యిబ్బందులు వచ్చాయి, రాత్రి అంతా కూర్చుండి చేసినప్పటికి కూడా యిబ్బందులవల్ల సాధ్యం కాలేదు అది ఒక కారణం, కరక్షన్స్ ప్రూఫ్స్ వల్ల కొంత ఆలస్యం అయింది బడ్జెటు ప్రజంటు చేసి డిమాండ్సుకు వచ్చేవరికి కొన్ని యిబ్బందులు వస్తున్నాయి ఇంత వరకు ఒకటి రెండు రోజుల ముందు అందించే ప్రయత్నం చేశాము, యీవిషయము లో జాప్యం జరిగి ది, ప్రింటింగ్ ప్రెస్‌లో పవరు పోవడము వల్ల అందజేయలేక పోయాము అంతకు తప్ప వేరే కారణం లేదని మనవి చేస్తున్నాను

Sri A Sriramulu —This is not a Question Paper that has to be prepared and printed overnight It might have been prepared even before the Assembly was convinced And I have stated earlier you can leave the Rules, at least by convention or traditional practice, these things may be supplied sufficiently in advance It cannot be an excuse What was the Minister and the Departments under him doing all the time? Why did they not prepare it in advance and keep ready as other things are kept ready

శ్రీ జి రాజారాం — అధ్యక్షా, బడ్జెటు ప్రజంటు చేసేవరకు దేనికి ఎంత డబ్బు యిస్తున్నారు, ఏ ప్రాజక్టుకు ఎంత వుంటుంది వివరాలు చెప్పడానికి సిద్ధంగా వుండలేము, ఏ డిపార్టుమెంటుకు ఎంత వస్తుంది ప్రణాళికలో ఎంత యిస్తున్నారు యివి అన్ని ఆధారముగా డిపార్టమెంట్సు వర్క్అవుట్ చేస్తాయి మొట్ట మొదటనే అంటే బడ్జెటు లీక్ అవుతుంది

మిస్టర్ స్పీకరు — బడ్జెటు ప్రెజంటు చేసి 6 రోజులు జనరల్ డిస్కషన్ చేశాము, ఫలాన రోజున ఫలాన డిమాండే వస్తుందని ఫిక్సప్ చేశాముగదా, What I suggest is that if there is a power failure or the Minister has any such difficulty in giving these papers 24 hours or 48 hours before, he may explain as to what had been the difficulty, instead of keeping Members un-informed,

మధ్యతరహా నీటిపారుదల మంత్రి (శ్రీ వి కృష్ణమూర్తినాయుడు) — వాస్తవంగా దీనికి సంబంధించి ప్రూఫ్స్‌లో చాలా కరక్షన్స్ వచ్చాయి మళ్లీ తిరిగి పంపించి ప్రింటు చేయించడములో ఆలస్యం అయింది

మిస్టర్ స్పీకరు —ముందే ఎందుకు చేయించకూడదు ? The whole point is that it should be done at least 24 hours before the Demand is moved or even 48 hours before, if possible

శ్రీ వి కృష్ణమూర్తినాయుడు — లేటెస్ట్ యిన్ఫర్మేషన్ తీసుకురావాలి ఇప్పుడు వున్నటువంటి స్కీమ్సు, వాటి లేటెస్ట్ పొజిషన్ తీసుకోవాలి . యివి అన్ని తీసుకువచ్చి ప్రింటింగుకు యిచ్చినప్పుడు కరక్షన్స్ ఎక్కువగా వచ్చినవి మళ్లీ చేయవలసి వచ్చింది ఇకముందు అలాంటిది లేకుండా చూస్తాము

శ్రీ సి వి కె రావు — లేటెస్ట్ యిన్ఫర్మేషన్ అంటే బడ్జెటు ఎస్టిమేట్స్ నిన్న పుదయం యిచ్చారు, అంటే మొన్న అర్ధ రాత్రి ప్రింటు చెశారా ?

శ్రీ జి రాజారాం — అర్ధ రాత్రి ప్రింటు అయిన మాట వాస్తవం

Sri S Jaipal Reddy —In the policy statement of the Minister I do not find any information worth its name. By no stretch of imagination, there is any latest information, and I think

Mr. Speaker – That is not the point

Sri Jaipal Reddy – Other Members have pointed out about the delay I would like the Minister to point out just one single information which could be called as 'latest' I have read it in full Let the Minister point that out '

శ్రీ సి వి కె రావు — డిలే వుంది 165 క్రింద

మిస్టర్ స్పీకరు — 165 ఎక్స్ప్లేన్ చేశారుకదా,

శ్రీ సి వి కె రావు — దానికి ఎక్స్ప్లేనేషన్ యివ్వలేదు, మూడు డిమాండ్సు వున్నవి ఈచ్ డిమాండుకు ఎక్స్ప్లేనేటరీ నోటు వుండాలి. రెండవది పాలసీ అండర్ లైనింగ్ ది డిమాండు వుండాలి, ఎ డిమాండుకు ఏమిటో ఏమి లేదు, మొత్తము అంతా కాగితము పిన్ చేసి యిచ్చారు, ఏది మల్టీపర్పస్ రివర్ ప్రాజెక్ట్సు, ఏది మైనర్ యిరిగేషనో ఏమి లేదు

మిస్టర్ స్పీకరు — పాలసీ స్టేటుమెంటు ఆఫ్ ది మినిస్టరు ఫర్ పవరు అనేది సెపరేట్ గా వుందిగదా,

శ్రీ సి వి కె రావు — మినిస్టరు ఫర్ పవరు అనేది వుంది పవరు ఫేల్ అయిపోయింది అది వుంది 16 పేజీలు వుంది మంత్రిగారికి డిమాండు అంటెను డిపార్టుమెంటు అంటేను తెలియదేమో ఒకే డిమాండులో రెండు 10-40 a m మూడు డిపార్టుమెంటులు ఉంటాయి కనుక వారు కన్ఫుజు అయి మమ్మును కన్ఫుజు చేయవద్దు ఇప్పుడు మూడు డిమాండ్సు ఉన్నాయి ఇందులో డిపార్టుమెంట్సు ఫంక్షనింగు చూడాలి నేను ముందుగా కూడా రయిజు చేశాను స్పీకరుగారు చెప్పాలన్నారు. ఒకే దానిక్రింద డంప్ చేశారు దానికి మా అభ్యంతరం ఉంది కనుక నేను యీ హౌస్ను కించపరచినట్లుగా భావిస్తున్నాను

శ్రీ జి రాజారాం — రూలు 163 సబ్ రూలు 3 చూడండి

Sri G Rajaram —I wo uld request to refer to sub-rule (3) of Rule 163, which reads

> "Subject to the provisions of sub rule (1) and (2) of this Rule, the Budget shall be presented in such form as the Finance Minister may consider best for its consideration by the Assembly"

Mr Speaker —The point is whether we have violated a Rule as such If we strictly confine to the Rule, there in no violation But a convention is there, in addition to the Rule When this matter was brought before the House and raised by some members, the Chair has given a direction that if anybody felt any inconvenience or difficulty in adhering to the direction of the Chair, they have got a right to rise and say 'Sir this is going to cause inconvenience, we will not be able to adhere to it' But when once the Chair gives a direction and there is no objection from anybody it should be taken that it is a rule as the House has accepted it as a rule If we now don't observe that convention it may be violation of such a convention Anyway, in view of the explanation given by the Minister, I once again direct that irrespective of their own difficulties, they should take steps to give the notes on the Demands that they are going to move, 24 hours in advance and I hope hereafter this lapse will not be repeated

Sri G Rajaram —Every effort will be made to comply with the direction of the Chair

Mr Speaker —Now, let us close this matter

## PAPERS LAID ON THE TABLE

I Rules Amendments under A P Gram Panchayat Samithies and Zilla Parishads Act 1959

The Minister for Minor Irrigation (Sri V Krishnamurthy Naidu) —Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table copies of the following notifications with which certain rules or amendmants to rules have been made as required under sub-section (2) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959

| Sl No | Reference to the G O | Reference to the Gazette and date |
|---|---|---|
| 1 | G O Ms No 107, P R (S im I) Department dated 23-2-74 | Published at page 37 of the Rules Supplement to part-VII of the Andhra Pradesh Gazette dated 14 3-74 |
| 2 | G O Ms No 108, P R (S I) Department dated 23-2-74 | Published at page 49 of the Rules Supplement to part VII of the Andhra Pradesh Gazette dated 21-3-74 |
| 3 | G O Ms No 162, P R (S I) Department date 19 3-74 | Published at page 56 of the Rules Supplement to part-VII of the Andhra Pradesh Gazette dated 18-4-74 |
| 4 | G O Ms No 208, P R (S I) Department dated 18-4-74 | Published at pages 61 62 of the Rules Supplement to part-VII of the Andhra Pradesh Gazette date 2-5-74 |
| 5 | G O Ms No 236, P R (S I) Department dated 6-5 75 | Published at pages 690-691 in part-I of the Andhra Pradesh Gazette dated 23-5-74 |

II Notification relating to Rules under A P Gram Panchayath Act 1961

Sri V Krishnamurthy Naidu —Sir on behalf of the Chief Minister, I beg to lay on the table copies of the following Notification with which certain rules have been made under Sections 75 217 (2) (viii), (ix) and (xi) of the Andhra Pradesh Gram Panchayat Act, 1961 and which have been published in the Andhra Pradesh Gazette as required under sub-section (5) of Section 217 of the said Act

| (1) | (2) | (3) |
|---|---|---|
| 1 | G O Ms No 161, P R (Sam I) Department dated 13-3-74 | Published at page 58 of Rules Supplement to part-VII of Andhra Pradesh Gazette date 25 4-74 |
| 2 | G O Ms No 218, P R (Sam 1) Department dated 24-4-74, | Published at p p 69-70 of rules supplement to part VII of A P, Gazette dt 23-5-74 |
| 3 | G O Ms No 235, P R (Sam I) Department dated 6-5-74 | Published at p p 71-72 of rules supplement to part VII of A P Gazette dt 30-5 74 |

III Two Notification under A P Relief undertakings (Special Provisions) Act, 1971.

Sri V Krishnamurthy Naidu —Sir, on behalf of the Minister for Public Works I beg to lay on the Table two notifications issued under Section 4 (1) of the Andhra Pradesh Relief Undertakings (Special Provisions) Act, 1971 as required under Section 6 of the said Act

Mr Speaker —Papers laid on the Table

## GOVERNMENT BILL

The Registration (Andhra Pradesh) Amendment Bill, 1974

Sri V Krishnamurthy Naidu —Sir, on behalf of the Chief Minister I beg to move "that leave be granted to introduce the Registration (Andhra Pradesh) Amendment Bill, 1974"

Mr Speaker —Motion moved

(Pause)

Mr Speaker —The question is —"That leave be granted to introduce the Registration (Andhra Pradesh) Amendment Bill, 1974"

The motion was adopted and the bill introduced.

## VOTING OF DEMANDS FOR 1974-75

Demand No XXXV—Minor Irrigation

Demand No XLIV—Multipurpose River Projects

Demand No XLV—Irrigation

Demand No XLVI—Power Development

Mr Speaker —We are closing the Demand to day. It is already 10-45 There are two Ministers who have to intervene and reply There are 35 Hon Members before me we who expressed their desire to participate What is to be done ?

తరువాత వ్యవసాయం చేసుకునే రయితులకు కరంటు సప్లయిచేయడంలేదు రయితులకు సక్రమంగా కరంటు సప్లయిచేసేట్లుగా చూడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎమ్ బాగారెడ్డి (జహీరాబాద్) —అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయంమీద ఆధారపడినటువంటి రాష్ట్రం ఈ రోజులలో వ్యవసాయం విద్యుచ్ఛక్తిమీద ఆధారపడి ఉన్నది ఆంధ్ర ప్రదేశ్ మొత్తంమీద చూస్తే 30% లాండు ఇరిగేషను క్రింద ఉన్నది ఆల్ ఇండియా లెవెల్‌లో చూస్తే 21% ఉన్నది. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో 49 శాతం ఉన్నది నీటివసరులు లేనటువంటి ప్రాంతాలలో 47 5% ఉన్నది డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాసుకు రిలీఫ్ కావాలంటె మైనర్ ఇరిగేషను సోర్సెస్ డెవలప్ చేయవలసి ఉంటుంది కాబట్టి వీటికి ఎక్కువ ప్రాధాన్యం యిచ్చి ఎక్కువ డబ్బు కేటాయించాలని నేను మనవి చేస్తున్నాను ఈ మైనర్ ఇరిగేషనులో కొన్ని డిఫెక్ట్సు ఉన్నాయి ఇంప్లిమెంటు చేయడంలో అవి ప్రభుత్వ దృష్టికి తేదలచుకున్నాను సర్వేలో ఆ రోజున నియమించినటువంటి రిటర్న్ పాయింటు ఏదైతే ఉందో దాని కాస్టు ఆఫ్ కనస్ట్రక్షను పెరిగి పోయింది కాబట్టి ఇరిగేషను సెస్సు కాకుండా కొన్ని ఇన్‌డైరక్టు ఇన్‌కమ్సు కూడా గవర్నమెంటుకు వస్తాయి కాబట్టి వెనుకబడిన ప్రాంతాలలో రిటర్న్ తక్కువ వచ్చినా ఈ స్కీమ్సు శాంక్షను చేయాలి ఇరిగేషను డిపార్టుమెంటులో సర్వే స్టాఫ్‌కు ఇన్‌సెంటీవ్సు లేవు వారికి ఎగ్జిక్యూషనులో కొంత లాభం వస్తుంది సర్వేలో ఉన్నవారికి ఇన్‌సెంటీవ్సు లేనందువల్ల వారు ప్రయత్నం చేసి కొంతకాలం ఎగ్జిక్యూషనులోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి సర్వే పనులు కుంటుపడుతున్నాయి వారికి డి ఎ, టి ఎ లలో కొంత ఇన్‌సెంటీవ్సు ఇచ్చి కాని లేక సర్వేలో ఇంతకాలం పని చేస్తే ఎగ్జిక్యూషనులో యింతకాలం పని చేయాలని పెడితే సర్వే తొందరగా జరుగుతుందని మనవి చేస్తున్నాను మైనర్ ఇరిగేషనులో కనస్ట్రక్షన్ ఆఫ్ ప్రోజక్ట్సు ఏవైతే తీసుకున్నారో అక్కడ రైతులను కన్‌సెంటు ఇవ్వమని అడుగుతున్నారు పెద్ద పెద్ద ప్రోజక్ట్సు తీసుకున్నప్పుడు—నాగార్జునసాగర్ తీసుకున్నప్పుడు, పటాన్ చెరువు దగ్గర హెవ్వీ ఎలక్ట్రికల్సు తీసుకున్నప్పుడు కన్‌సెంటు అడిగారా? అడగడం లేదు ఈ చిన్న మైనర్ ఇరిగేషను ప్రోజక్ట్సుకు రైతుల కన్‌సెంటు అడుగుతున్నారు ఈ ప్రోజక్టువల్ల ఈ భూమి మునిగిపోయినా పరవాలేదని ఏ రైతూ కూడా వ్రాసి ఇవ్వడు కాబట్టి కన్‌సెంటు అడిగే పద్ధతి తీసివేయాలని మనవిచేస్తున్నాను కంపెన్‌సేషనులో చాలా ప్రాజక్ట్సు అన్‌రెమ్యునరేటివ్ అవుతున్నాయి కోర్టుకు పోతే కంపెన్‌సేషన్ ఎక్కువ ఇస్తే గవర్నమెంటు తరపున ఆర్గ్యు చేసేవాళ్లకు పర్సంటేజి ఆఫ్ ఫీజు పెరుగుతుంది కాబట్టి అది లా డిపార్టుమెంటు ఎగ్జామిన్ చేయాలి 2 లక్షలు కంపెన్‌సేషను కొరకు పెడితే 10 లక్షల వరకు కోర్టులో పోయినవి ఉన్నాయని మనవిచేస్తున్నాను ఆ పాయింటు ఎగ్జామిన్ చేయాలి మెదక్ డిస్ట్రిక్టులో కొన్ని ప్రోజక్టుల విషయం మనవి చేస్తాను మెదక్ డిస్ట్రిక్టు హైదరాబాద్‌కు దగ్గర ఉన్నది సగం పోర్షను మంజీరా బేసిన్‌లో, సగం పోర్షను నిజాంసాగర్ బేసిన్‌లో, కొంత పోర్షను మానేరు బేసిన్ లోను ఉండడంవల్ల ఏ ప్రాజెక్టు కట్టడానికి అవకాశం లేదు ఏవైతే సర్వేచేసి కనస్ట్రక్షు 10 50 a m

చేశారో ఆ ప్రాజెక్టుల విషయమే మనవిచేస్తాను గుడగారేపల్లి ప్రాజెక్టు ఒకటి పెట్టబడింది, 3, 4 సంవత్సరాల క్రితం కాని వీయర్ కట్టలేదు లాస్టు సెషన్‌లో షార్టు నోటీసు క్వశ్చన్‌లో అడిగితే మాన్‌సూన్‌కంటె ముందే కనస్ట్రక్షను కంప్లీటు చేస్తామని చెప్పారు కాని ఇంతవరకు కనస్ట్రక్షను స్టార్టు కాలేదు టెండరుకాలేదు రెండు లక్షలతో అయ్యేది ఇప్పుడు 6 7 లక్షలు కావచ్చు ఇంకా ఆలస్యం చేస్తే 10 లక్షలకు పోతుందని మనవిచేస్తున్నాను మెదక్ డిస్ట్రిక్టులో జహిరాబాద్ తాలూకాలో జమకిమట్టడి అనే వర్కుకు 1967లో ప్రజలు 1/4 వ వంతు కాంట్రిబూషను ఇస్తే కడతామని ప్రభుత్వమువారు అన్నారు ప్రజలు దానికి 25 వేలు కాంట్రిబ్యూషను ఇచ్చారు అవి ఖర్చు పెట్టారు తరువాత ప్రభుత్వమువైపునుంచి కొంత ఖర్చు పెట్టి ఆపివేశారు కాబట్టి ఆ వర్కును పూర్తి చేయాలని కోరుతున్నాను తరువాత సత్వార్ ప్రాజెక్టు ఉన్నది 1961లో శాంక్షను అయింది టెండర్సు కాల్ ఫర్ చేసారు వర్కు లెట్ అవుట్ కాలేదు ఇరిగేషను డిపార్టుమెంటువాళ్లు తెలంగాణా రీజినల్ కమిటీ నుంచి దానికి కొంత శాంక్షను చేశారు రీజనల్ కమిటీకి తెలియకుండానే ఇరిగేషను డిపార్టుమెంటువాళ్లు ఫండ్సు డైవర్టు చేశారు కన్‌సెంటీవ్ స్టేటుమెంట్సు కలెక్టరుగారు వ్రాసి పంపించారు ఎవరో పేరు లేని వ్యక్తి ఆ ప్రాజెక్టు వద్దని ఒక అప్లికేషను పెడితే కలెక్టరు ఒపీనియన్‌కు పంపుతున్నారు

Sri C V K Rao -One Sri Krishna Murty belonging to my district and is an M L A has become unconscious and he is just now being taken in a taxi It is better you adjourn the House for some time Sir

Mr Deputy Speaker —I was told he is now all right

శ్రీ ఎమ్ బాగారెడ్డి,—కలెక్టరుగారు స్పెసిఫిక్‌గా వ్రాసినా చేయడం లేదు. ఎస్ ఇ గారు వర్క్సు రెమ్యునరేటివ్ కావు అని డిపాజిట్సు రీటరన్‌చేశారు కాన్‌ట్రాక్టరు చేస్తామని అన్నా డిపోజిటు రిటరన్ చేసారు ఆయనకేమి అభ్యంతరమో తెలియదు కాబట్టి ఈ ప్రాజెక్టు తొందరగా తీసుకోవాలని మనవిచేస్తున్నాను ఎడాకులపల్లి ప్రాజెక్టు కొత్తూరు ప్రాజెక్టు 1967-68లో సర్వేచేశారు ఎస్టిమేట్సుకూడా తయారైనాయి 5 సంవత్సరాల తరువాత రిసర్వేకొరకు పంపించారు ఇప్పుడు అవి రెమ్యునరేటివ్ వస్తుందో లేదో రెమ్యునరేటివ్ అయినా కాకపోయినా అవి శాంక్షను చేయాలని మనవిచేస్తున్నాను

11-00 a m ఇక ఎలిక్ట్రిసిటీ విషయం గురించి తెలంగాణా రీజనల్ కమిటీ నుంచి హరియానా ప్యాటర్న్ క్రింద చాలా గ్రామాలు శాంక్షన్ చేయబడినాయి నా నియోజకవర్గములో 12 గ్రామాలు శాంక్షన్ చేయబడినాయి ఆ 12 గ్రామాలలో కొన్ని గ్రామాలు తీసుకోవాలని నిర్ణయం చేశారు కాని దురదృష్టమైన విషయం ఏమిటంటే ఆ 12 గ్రామాలలో ఒక గ్రామం మాత్రమే వాళ్లు అటెండ్ చేశారు, మిగతా 11 గ్రామాలు ఇంతవరకు తీసుకోలేదు రీజినల్ కమిటీ నుంచి ఇదివరకు ఏ గ్రామాలు తీసుకొన్నారో వాటి పర్‌ఫార్మెన్సు కూడ చాలా హోప్‌లెస్‌గా ఉన్నది దానికి ఎలిక్ట్రిసిటీ బోర్డువాళ్లు తగినంత అటెన్షన్ ఇవ్వలేదని మనవి చేస్తున్నాను ఆ మిగతా 11 గ్రామాలు, జహీరాబాద్ తాలుకాలో, ఈ సంవత్సరము తప్పకుండా కంప్లీట్ చేయాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను

Sri A Sreeramulu — Mr Deputy Speaker, Sir, Time and again I have been arguing and pleading with the Government that when they come up with such huge demand involving nearly hundred crores of rupees, a performance budget should be present This is nothing but a catalogue of works taken up, that are in progress and the amounts that have been allocated for the spill-over schemes This is not sufficient for a scientific evaluation of the progress we have been making in regard to the money that we are spending, the works that have so far been executed, the targets we have achieved for ourselves and the achievements in terms of our targets This is a very important, essential factor of budget and unless this is furnished, it is not possible either for the Members of the House or for the public to understand effectively whether a systematic execution is going on according to specified plan I again retiterate my suggestion that at least next time, that the Minister must come up with a performance budget

The Public Works Department, I have been complaining time and again that there is a lot of wasteful expenditure and I need not repeat that charge of corruption because almost every Member who spoke on the Public Works Budget in this House has referred to that point of corruption Corruption is not possible to define It depends upon the socio-economic fabric in which we live and is a bigger question But as far as the Public Works Department is concerned, some wasteful expenditure can be minimised I shall make one or two concrete suggestions For example, the yard-stick that has been prescribed for sanction of a Division and Sub-division There is a G O issued in the year 1967 According to this G O for concentrated works if the cost of the work is between Rs 48 lakhs to 60 lakhs one Division can be sanctioned This amount of Rs 48 lakhs to 50 lakhs was prescribed in the year 1967 What exactly is the value of a rupee to-day? It has come down to 28 paise In terms of physical targets, the quantity of works that can be turned out with the amount of Rs, 60 lakhs, I thinks, it will have to go up to Rs 180 lakhs because the value of the rupee has gone down and the cost of material has also gone up This yard-strick continues to be unaltered.

Secondly, Sir, one important project that is not receiving adequate attention is the Godavari barrage I have had an opportunity to go and study the construction there Godavari barrage is the anicut that was built some 110 year ago It is not safe to rely on that anicut Any time the dam may get washed off If such a disaster takes place, the entire conutry will have to take the responsibility It is not as if the Government of Andhra Pradesh alone is responsible because the entire belt, the entire basin is supplying tons and tons of food-grains to the entire country I am glad that the Government has made some headway in securing a loan from the world Bank This world Bank Assistance must be outside the Plan and it should not be included in the Plan. Our State Government should make special efforts to convince the Government of India that it is as much their responsipility as that of the State Government and the world Bank Assistance should immediatly be secured within a period of four years and the reaches of the arms of the Godavari barrage must be completed Otherwise, we are going to run a very serious risk

In regard to Nagarjunasagar, this is dragging on for years together Last time when Mr Ramachandra Reddy presented the Vote-on Account he assured the House that some Rs 10 crores, the Planning Commission had agreed to given outside the plan Now, when Sri J Vengala Rao read his budget speech he made a deviation from that and said the Planning Commission had promised and the matter is being pursued I would suggest that the Government should not merely believe what is being said in New Delhi Becuase Delhi is prone to surrender to black mailing, not to reason and logic That is the political set-up of Delhi Maharastra could get Rs 250 crore grant for drought relief and in the name of the so-called six point formula a pittance of Rs 90 crores has been secured, Our Ministers pat themselves on the back that it is a grand achievement That is why the Delhi attitude is more in favour of black-mail and not for logic and reason

Nextly, Sir, in West Godavari there is Kolleru lake It covers nearly 71 villages with an area of nearly 70 000 acres This is subject to all sorts of natural vagaries, rains, submersion, flooding I had an opportunity to study the comprehensive scheme prepared by Mr Murray, Chief Engineer (General), I commend that scheme It is really an excellent scheme prepared by him He has suggested the setting up of a Kolleru Development Corporation He has also suggested and integrated development of Kolleru lake The scheme can be contemplated The scheme should include construction of resorvoirs, on the infalling major streams Ramaleru, Thammileru, Budameru etc to reduce the intensity and flooding in incoming floods widening pnd deepening of the outlets to the sea, viz, Upputeru, facilitating quick drining of the flood waters, channelising of the individual drains of the Kolhatipeta, reclamation and development of the land for raising the paddy crops These are the items of an integrated devolopment scheme Mr Murray has suggested He has also made some suggestions in regard to the fishes that are available Nearly 27 varieties of birds also come and go and this should be developed into a comprehensive multi purpose project And since the Government is setting up Corporations for all things, I think this is a fit case for setting up of a Corporation with Rs 7 crores And it is possible to attend to all these items At the same time, there is a way for collecting these Rs 7 crores from the persons who cultivate the land or from the people who do fishing or connected with this Integrated development of Kolleru With this, I leave Irrigation

I come to Power, Sir, there is a saying that agriculture in this country depends on monsoon It is a gamble on the monsoon Now, we have to see that power also is a gamble on the monsoon We have made a muddle of power planning, to be very frank

Sri G Rajaram —We are shifting to thermal power You know it

A Sreeramulu —I am gland that you are shifting But late If it had benn done earlier, all the miseries attached to this could have been avoided Now, this State Electricity Board, I am sorry to complain, it is a top heavy administration To be frank, the people cannot afford this luxury We have 4 Chief Engineers and 10 Superintending Engineers working in Vidyut Soudha I want to know what is the technical work turned out by the four Chief Engineers and

ten Superintending Engineers in the Vidyut Soudha This is a luxury and it is quite unnecessary Let the hon Minister explain the purpose in having such highly qualified people working in Vidyut Souh We have 8 Superintending Engineers at Kothagudem Yet the Kothagudem Plant does not work When you commission it, it goes out of order I do not know why eitht Superintending Engineers have been kept there Previouly one Superintending Engineer used to be incharge of a station but eight Superintending Engineers are there

In regard to the way the electricity Board has been making purchases of the materials, it is someting anachronistic and anomalous The Board does not have a standard list of suppliers It simply goes on in a market spree and whoever comes there, they place an order The materials that have been there are substandard There is over-programming or under programming, As a result of the erroneous policy in regard to the purchase of materials the Board has to-day dead-stocks and obsolete stocks to the tune of Rs 1 crore

Who are exactly responsible for this ? The material is lying idle in the godowns of the Electricity Board I will say a specific 11-10 a m example 250 Transformers were purchased and all of them have to be scrapped before the guarantee period expired Who was resposible for this and what was the necessity for the Board to scrap them before the guarantee period ? Then, Sir, we are not having any Chairman for the Electricity Board

Sri G Rajaram —We are having a Chairman, Sir

Sri A Sreeramulu —Temporary Chairman just like Temporary Chairman of the House I do not want that We must have some firm footing Some times Sir, it is waste of breath because Mr Rajaram and other friends discount our speeches

In regard to Power Station, monies for Thermal Stations had to be secured from Government of India What techniques should be adopted, etc I leave it to the Government The techniques or the strategy that have to be adopted in getting the amount, we leave it to you In the 5th Five Year Plan, in the interest of the public, Andhra Pradesh should not lag behind in power If that is assured, we say that the Power Minister has done a good thing

Sri S Jaipal Reddy —Hon'ble Speaker, Sir, I would like to confine myself to the power demand for want of time Power occupies a pride place in any scheme of economic growth—not only Industrial growth but also agricultural growth There are two fundamental raw materials needed for power development They are water and coal. But the Government and Electricity Board have not been rich enough in their own imagination to exploit these rich natural resources for power development You may note that the overall per capita consumption in our State today is only 54 units as against the All India Average 94 units in the year 1971-72

That is to say we are behind the National Schedule by about 100 per cent in terms of power consumption. We are in fact passing through notorious power crisis The present power crisis is obviously the result of the policies we have been adopting on the power front You know our Electricity Board is our biggest Corporate body

I may also add that it is most sickly coporate body It is thus a sick Giant among our Public undertakings in the State Let me now briefly diagnosise the disease of the sick Giant which is the there It is—First and foremost ailment has been the absence of any meaning ful co-relationship between power expansion and power generation The hon Minister in his note, admitted that even if there were public power generations in the State, there would be power shortage Who is responsible for this crisis I may tell you that the losses due to power crisis during the last 2 years will work out to a staggering figure In regard to Coromondal Fertilizers it is Rs 12 crores and production fell by 60,000 tonns of fertilizers Total losses in agricultural sector may run to 100 crores of rupees because of power shortage So, Rs 100s of crores losses due to power cricis is really a frightening figure Our Government should adopt an integrated policy We have been representing to give priority to agricultural sector But inspite of our protest to the Government, the agricultural sector has been consistently suffering from power shortage Apart from this another reason is, there has been power failure because of want of proper transmission lines You may see that there is loss nearly to 27% in transmission This is really regrettable and this must be remedied Sir, I would like to make a concrete suggestion In the erstwhile Hyderabad State they used to buy the material much in advance from the Reserve Fund in order to avoid worst situations. I would like to ask as to what prevents the Government in providing for Revolving Fund or using of Reserve Fund for buying meterial in advance You may be aware that none of the scheme taken up last year could be executed in my taluk out of 34 villagee taken in the Cluster Scheme Only 8 were supposed to be electrified It took one month for replacement of a burnt transmitter I will also name the village i e, Ravichedu in Kalwakurthy taluk I am not exaggerating and I am telling with the perfect sense of responsibility More than 500 electric meters were burnt in my taluk alone because of power shortage I therefore call upon the Government to appoint a Commission of Enquiry to assess the real damage caused hither in the agricultural or industrial sectors on account of power crisis Then, we will know as to how much money that was spent became a total waste If we buy the material in advance we will be able to stamp out corruption in the Electricity Board The Electricity Board is a carpet of confusion and also a carpet of corruption When I went to my village during my Election Compaign in 1972 and I told them that I brought Electricity to them, they said "we paid Rs 200 to the Supervisor for energising our pump sets"

Therefore, the magnitude of corruption was great in the electricity Board and no farmer can be persuaded to believe that he can get electricity or the burnt transmitter can be replaced without paying something to the concerned The scope of corruption is there for want of material and therefore, I urge upon the Government to come up with specific policy in regard to setting of Revolving Fund or providing for use of Reserve Fund for buying material in advanee.

The Electricity Board apart from being a sick Giant now, it is also an Orphan One Mr Tata Rao has been appointed as Chairman of the Electricity Board We have been waiting that he would join in a day or two I can concede the point that Mr Tata Rao is a great Engineer But I would like to know from the Government as to whether it considers any individual to be indispensable to this Institution We are awaiting the advent of new Chairman which has been coming for the last so many months This is avery regrettable state of affair, and the Government should make a specific policy statement in regard to this also

Lastly I once again ask the Government to appoint a commission of Enquiry to go into the exact extent of damage caused to agricultural and industrial consumers I also urge that the electrical consumers whether they belong to industrial or agricultural, should be protected against the vagaries of power supply I cannot understand as to why a farmer, after having invested so much, should depend upon the vagaries of power supply If the farmer loses on account of power supply, the Electricity Board should make good the loss Only then, we can say that the Electricity Board is behaving well 11-20 a m

Thank you, Sir.

శ్రీ పి జనార్ధనరెడ్డి —అధ్యక్షా. తెలంగాణ రాయలసీమ ప్రాంతంలో చాలపూర్వం నుంచి జలాశయాలు, లేదా యిరిగేషన్ ఫెసిలిటీస్ చాలతక్కువ ఉన్నాయి ఏమైనా డెవలప్ కావాలంటే మైనర్ ఇరిగేషన్ బావులు తప్ప వేరే గత్యంతరంలేదు అయితే ఈమధ్య చీఫ్ ఇంజనీర్‌గారు సర్క్యులర్ ఇస్యూ చేసినారు ఈ సర్వే ఇన్‌వెస్టిగేషన్‌కు సంబంధించిన సర్క్యులరు యిది పూర్వంనుంచిఉన్న సర్క్యులరును మార్చవలసిన అవసరం ఏమివచ్చినది పూర్వంఉన్న స్టాండర్డ్సుతో చెరువులు కుంటలు కట్టుకొన్న అనుభవంవున్నది అవి వందల సంవత్సరాలనుంచి బాగా పనిచేస్తున్నవి ఆస్టాండర్డ్సు చూశాము. ఆస్టాండర్డ్సు ఆ స్పెసిఫికేషన్స్ మార్చవలసిన అవసరం ఏమి ఏర్పడినది చెరువుల కట్టలు వెడల్పుగా ఉండాలని, మత్తడి ఉండాలని, అట్లా వుంటేనే అవి పనిచేస్తాయని ఈ సర్క్యులరువల్ల తెలుపబడింది అది అనవసరమని మనవిచేస్తున్నాను కొత్త కుంటల నిర్మాణం కావలసియున్నదని మనవిచేస్తున్నాను తెలంగాణాలో ఇరిగేషన్ అభివృద్ధి కావద్దని ఈ సర్క్యులరు ఇస్తున్నారా అని అనిపిస్తున్నది అందుకని పూర్వపు స్థితికి తేవాలి లేక ఈ సర్క్యులరుకు అమెండ్‌మెంట్ చేయాలని మనవిచేస్తున్నాను

చాలమంది సభ్యులు ఎలక్ట్రిసిటీ విషయం చెప్పారు మన ప్రాంతంలో అసలు జనరేషను తక్కువఉన్నది జనరేషను అభివృద్ధికొరకు రామగుండం సూపర్ పవరు స్టేషన్ చేయాలని మనవిచేసుకుంటున్నాను జనరేషన్ లేనిది ఎక్కడైనా ఈ అవస్థ ఉంటూ వుంటుంది రైతులు యిబ్బందుల పాలు అవుతున్నారు ఏగ్రామంలో అయినా 50 హెచ్ పి ఉన్నది అనుకుంటే

కనెక్షన్స్ మాత్రం 60 హెచ్ పి దాకా ఇస్తున్నారు టెయిల్ ఎండ్‌లో ఉన్నవారు కష్టపడేది వాస్తవం పవర్ ఫెయిల్యూర్ వల్ల చాల యిబ్బందుల పాలు అవుతున్నారు పంటలు ఎండిపోతున్నాయి ఏమిచేయాలో అర్థంకాకుండా యున్నది ఇండస్ట్రియలైజేషన్ కావాలంటే పవరు అభివృద్ధి అవసరం కాని పల్లెటూరులలో ఆల్టర్నేటివ్‌గా ఆల్ ఇండియా అగ్రికల్చర్ సైంటిఫిక్ రిసర్చి వారు చాలవరకు కృషిచేస్తున్నారు గోబర్ గాస్ ప్లాంట్స్ మూక ఉమ్మడిగా పెట్టవచ్చుననే అభిప్రాయానికి వచ్చారు 200 పశువుల వరకు ఉన్న గ్రామంలో గ్రామానికి మూక ఉమ్మడిగా 100 ఇండ్లకు సరిపోయే పవర్ వంటవండుకొనే శక్తి గోబర్ గాస్ ప్లాంట్ ద్వారా కలుగుతుంది లైట్స్‌కూడ వెలిగించుకోవచ్చు వంట చేసుకోవచ్చు ఆ పెండలో మెన్యూరల్ శక్తి ఎక్కువ అయిపోతుంది పంటకు యింకా దోహదం చేసే శక్తి దానిలో ఎక్కువ అవుతుంది ఒక పైలట్ స్కీమ్ మాదిరిగా 40 గ్రామాలకు, ఒక తాలూకాకు గోబర్ గాస్ ప్లాంట్ ద్వారా పవర్ వస్తుందా రాదా అనేది ఎక్స్‌పెరిమెంట్ చేయాలని నేను వారితో మనవి చేసుకుంటున్నాను మహబూబ్‌నగర్ న్యూక్లియర్ పవర్ స్టేషన్ వచ్చేది ఉన్నది దానిని ఎక్స్‌పిడైట్ చేయాలి శ్రీశైలం ప్రాజెక్టు వల్ల మహబూబ్‌నగర్ ప్రాంతంలో చాలా భూములు మునిగిపోయినాయి సబ్‌మెర్జి అయిన వారికి అయినా యిరిగేషన్ ఫేసిలిటీస్ ఆ ప్రాజెక్టు ద్వారా కల్పించాలని మనవి చేసుకుంటున్నాను ఎలక్ట్రిసిటి బిల్స్ కట్టేవారు పల్లెటూళ్లలో చాల మంది ఉంటారు మొదలు పోస్ట్ ఆఫీస్ ద్వారా కట్టుకొనేది యున్నది ఇప్పుడు ఆ సౌకర్యం తీసివేసి రైతు డిపార్టుమెంటుకు పోయి కట్టాలి లేదా డిపార్ట్‌మెంట్ యినస్పెక్టరు బిల్ కలెక్టరు వచ్చినప్పుడు యివ్వాలి అంటే అప్పుడు రైతులదగ్గర డబ్బు ఉండదు అందుచేత బ్యాంక్స్‌లో డిపార్ట్‌మెంట్ కౌంటర్స్ ఓపెన్ చేయడం, లేదా పోస్ట్ ఆఫీసులో డిపార్ట్‌మెంట్ కౌంటర్స్ ఓపెన్ చేస్తే రైతులు పోయి కట్టుకొనే అవకాశం కలుగుతుందని మనవి చేస్తున్నాను

తెలంగాణలో మేజర్ ప్రాజెక్టు పోచంపాడు దానిలో లక్ష ఎకరాలకు సరిపోయిన నీరు ఉన్నా మన ప్రభుత్వం వారి అశ్రద్ధ వల్ల కాలువలు నిర్మాణం చేసుకోలేకపోయాము ల్యాండ్ డెవలప్ చేసుకోలేకపోయాము లక్ష ఎకరాల నీరును 10 వేల ఎకరాలకే వాడుకొని మిగతా నీరు నిరుపయోగకరం అయిపోయింది ఈ నిర్లక్ష్యం ప్రభుత్వం ఎందుకు మాపుతున్నదో తెలియకుండా యున్నది ఈ సంవత్సరం ఏదో డబ్బు కేటాయించారు అది చాలా తక్కువ ఉన్నదని మనవి చేస్తున్నాను మైనర్ యిరిగేషన్ ప్రాజెక్ట్స్ మా దగ్గర స్పెసిఫిక్ ఎగ్జాంపిల్ చెపుతాను గుండేడు అనే గ్రామం యున్నది అక్కడ కాకతీయుల కాలం నాడు ఎప్పుడో మట్టి ఆనకట్ట పోసుకొని దాని క్రింద 400 ఎకరాలు కాస్తు అవుతున్నది రెండువందల సంవత్సరాల క్రిందట మట్టికట్ట పోసి యున్నది. ఇప్పుడు అది చెడిపోయింది దానిని నిర్మాణం చేయాలని నాలుగైదు సంవత్సరాల నుంచి దరఖాస్తులు పెట్టుకుంటున్నాము రెవెన్యూబోర్డ్ వారు దానిని మెయిన్‌టెనెన్స్ క్రింద తీసుకోవాలని అంటున్నారు కాకతీయుల కాలం నాడు మట్టి పోసుకొని 400 ఎకరాలు కాస్తు చేస్తే యిప్పుడు మెయిన్‌టెనెన్స్ క్రింద వస్తుందని డెఫినిషన్ యిచ్చినందువల్ల 5, 6 సంవత్సరాల నుంచి పని కుంటుపడిపోయింది

మెయిన్‌టెనెన్స్‌కు చాలా తక్కువ ఉంటుంది ఒక్కొక్క జిల్లాకు వచ్చేది 4 లక్షల రూపాయలు ఈ ఆనకట్టకు రు 2,50,000 లు కావాలని ఎస్టిమేట్ చేశారు ఇటువంటి పాత జి ఒ లు, ట్రెడిషన్, యివన్నీ మార్చుకోవలసిన అవసరంయున్నది తెలంగాణలో మైనర్ యిరిగేషన్, ఎలక్ట్రిసిటి చిన్న ఆనకట్టలు వీటికి స్పెషల్‌గా ఫండ్స్ ప్రొవైడ్ చేయాలి ప్లానింగ్ కమిషన్ వారు చెప్పినట్లు బాక్‌వర్డ్ ఏరియాస్ డెవలప్ కావాలంటే, on par with developed areas, స్పెషల్‌గా కేటాయించాలి ఎలక్ట్రిసిటికి కేటాయించాలి, మైనర్ యిరిగేషన్‌కు కేటాయించాలి ప్రత్యేక కేటాయింపులు బాక్‌వర్డ్ ఏరియాకు చేయనిదే డెవలప్‌డ్ ఏరియాస్‌గా మార్చలేరని మనవి చేస్తున్నాను 35 లక్షల ఎకరాలు కెనాల్ పారకాలు ఉంటే తెలంగాణలో రెండు లక్షల 7 వేల ఎకరాలు ప్రభుత్వం కావాలని యిది చేస్తున్నదా అనిపిస్తున్నది పోచంపాడు నిర్మాణంలో 10, 20 సంవత్సరాల నుంచి మమ్ములను నెగ్‌లెక్ట్ చేశారు ఈ డిస్‌పారిటి పోవాలంటే, బాక్‌వర్డ్ ఏరియాస్ అన్నీ సమంగా అభివృద్ధి కావాలంటే బాక్‌వర్డ్ ఏరియాస్‌కు ఖచ్చితంగా ఫండ్స్ ఎక్కువ ఎలాట్ చేసి అభివృద్ధి చేస్తేనే సాధ్యం అవుతుందని మనవి చేస్తున్నాను

శ్రీమతి బి కళావతి (మాడుగుల) —అధ్యక్షా, మన రాష్ట్రం నూటికి 90 వంతులు వ్యవసాయోత్పత్తిపై అధారపడినటువంటిది ఇంత పర్సెంటేజ్ అగ్రికల్చర్‌పై అధారపడినప్పుడు అదృష్టమో దురదృష్టమోగాని వర్షాలపైన, ప్రకృతి చల్లని చూపుమీద అధారపడి బ్రతుకుతున్నారుగాని, మన ప్రభుత్వంపై మాత్రం కాదని చెప్పడానికి నేను విచారిస్తున్నాను కాని, ప్రకృతి విరుద్ధంగా వున్నప్పుడు తట్టుకోగలిగిన శక్తి యివ్వగలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది అందుచేత నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే—కోట్లుఖర్చుఅయ్యే మేజర్ ప్రాజెక్టుల విషయం తరువాత ఆలోచిద్దాం, కొద్ది ధనంతో అయ్యే ప్రాజెక్టుల గురించి తీవ్రంగా ఆలోచించి, ఆ పథకాలు చేపట్టి అవి పూర్తిచేసే బాధ్యత తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను ముఖ్యంగా, మా విశాఖపట్నం జిల్లాలో అయిదు నదులు ఉన్నాయి వాటి క్రిందకూడా ఏమీ ఎస్యూర్డ్ వాటర్ సప్లయివున్న లాండ్స్ లేవని చెప్పడానికి నాకు చాలా బాధగావున్నది మేజర్ ప్రాజెక్టుల వదిలేసినప్పుడు, మీడియం ప్రాజెక్టులలో యీ అయిదు నదులలో ఒక నది అయినటువంటి శారదానదిపై రైవాడవద్ద ప్రాజెక్టు కడితే దానిక్రింద కనీసం 38 వేల ఎకరాలు సాగు అవుతుందని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను దీనిపై ఇదివరకు ఆరండేల్ డామ్ అని ఒక డామ్ ఉండేది ఆది పడిపోయికూడా కొన్ని సంవత్సరాలైనది దీనిపై ఒక డామ్ కావాలని, ఒక రిజర్వాయర్ కావాలని, 15 సంవత్సరాలబట్టి విశాఖపట్నం జిల్లా ప్రజలందరూ ఎంతో ఆశతో ప్రభుత్వానికి ఎన్నో మెమొరాండములు సబ్మిట్ చేస్తూ వచ్చారు, కాని, ఇప్పటివరకు ఎటువంటి ఇన్వెస్టిగేషన్‌కూడా జరగలేదు అందుచేత, ఇన్వెస్టిగేషన్ జరపవలసినదిగా నేను కోరుతున్నాను తదుపరి, విశాఖపట్నం జిల్లా వర్షాలపై ఆధారడివున్నది కాబట్టి, 15 వుంటేనేగాని ఫీజిబుల్ కాదని మానివేయడం చాలా అసందర్భకరమైన విషయం అందుచేత, ఫీజిబులిటీ ప్రసక్తినే తీసివేసి, అక్కడవున్న వాటర్ సదుపాయాన్ని చూసుకుని ఎక్కడెక్కడ 11-30 a m

రిజర్వాయర్స్ కావాలో అక్కడ కట్టాలి ముఖ్యంగా, శారదానదిపై రైవాడ రిజర్వాయర్ కట్టాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

ఇంక, మైనర్ యిరిగేషన్‌గురించి మాట్లాడవలసివచ్చినప్పుడు-మా విశాఖ పట్నం జిల్లాలో యింతకుముందు చాలా జమిందారీ లాండ్స్‌వుండడంవల్ల అక్కడ చాలా జమిందారీ టాంక్స్ వుండేవి '47 లో యీ టాంక్సు అన్నీ హాండోవర్ చేసుకోవడం జరిగింది 2780 టాంక్సులో ' 47 నుంచి '74 వరకు 960 టాంక్సు ఎస్టిమేట్ చేయడం, అందులో 912 టాంక్సు మాత్రం రిపేరు చేయడం జరిగింది ఇంకా 1800 టాంక్సు రిపేరు చేయవలసివుంది ఈ పద్ధతిప్రకారం చేస్తే ఇంకా కనీసం 30 సం లు పడుతుంది అందుచేత యీ 1800 టాంక్సు గురించి ఎడిషనల్ ఎమౌంట్స్ శాంక్షన్‌చేసి ఆ టాంక్సు అన్నీ రెస్టోర్ చేయవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఇవి చాలా తక్కువ డబ్బుతో జరిగేవి కాబట్టి ఇవి చేపట్టినట్లయితే కొంతమంది పేద రైతులకు మనం న్యాయం చేకూర్చగలమని, ఈ పనులను వెంటనే టేకప్ చేయవలసినదిగా కోరుతున్నాను క్రిందటి సంవత్సరం వరకు యీ టాంక్సును రెస్టోర్ చేయడానికిగాను సంవత్సరానికి అయిదు లక్షల రూ లు యిస్తూవుండే వారు ఈసారి ఆ అయిదు లక్షలూకూడా బడ్జెట్‌లో కేటాయించలేదు అందు చేత అయిదు లక్షలేగాక, ఈ 1800 టాంక్సు కనీసం రెండు మూడు సంవత్స రాలలో రెస్టోర్ చేసేవిధంగా మాకు కొంత ఎక్కువ ఫండ్సు ఎలాట్ చేయమని కోరుతున్నాను

నా నియోజకవర్గానికి సంబంధించినంతవరకు, మోర్ దెన్ 45 పర్సెంట్ గిరిజనులు వున్నారు కాని, చాలామంది గిరిజనులు ప్లెయిన్స్ ఏరియాలో వుండడంచేత గిరిజనులకు రావలసిన ఫెసిలిటీస్ అన్నీ వారు పొందడంలేదు గిరిజనులు ఎక్కువగా వున్న ప్రాంతాలలో-ఉరకగడ్డ, గొరిగడ్డ రిజర్వాయర్సుకు కనీసం ఒక్కొక్కదానికి 15 నుంచి 20 వేల వరకు ఖర్చుపెడితే ఒక్కొక్కచోట ఆరు వేలు, ఎనిమిది వేల ఏరియా ఆయకట్టు క్రింద పండుతుంది కాబట్టి వెంటనే ఇది చేపట్టాలని నేను కోరుతున్నాను విశాఖపట్నంలో వర్షాధారం తప్ప ఇంకొక ఆధారం లేదు అండర్ గ్రౌండ్ వాటర్ కొరకు సర్వే చేయించి, ప్రభుత్వం బావులు త్రవ్వించి, అదేవిధంగా ప్రైవేట్ పార్టీస్‌కూడా కొన్ని బావులు త్రవ్వించే సదుపాయాలు కల్పించాలని నేను ప్రభుత్వాన్ని తమద్వారా కోరు తున్నాను అంతేగాక, మా ఏరియాలో కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్సు కావా లని కోరడం జరిగింది అందులో దేవరపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌స్కీము యిన్వెస్టిగేట్ చేయడం కూడా జరిగింది ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును చేపట్టి ఈ సంవత్సరం లోనే పూర్తి చేయవలసినదిగా నేను తమద్వారా ప్రభుత్వాన్ని కోరు తున్నాను

ఇంక, పవర్ గురించి మాట్లాడవలసివస్తే, పవర్ షార్టేజ్ మనం ఈ హౌస్‌లోకూడ అప్పుడప్పుడు చవిచూస్తున్నాం అందుచేత, ఈ పవర్ షార్టేజిలో ఫ్రీక్వెంట్ బ్రేక్‌డౌన్స్ వస్తున్నాయి ఈ ఫ్రీక్వెంట్ బ్రేక్‌డౌన్స్‌వల్ల ఎంత

నష్టం వస్తున్నదో మనం గమనించడంలేదు ఒక గంట బ్రేక్ డౌన్ వస్తే షుగర్ ఫ్యాక్టరీస్‌లో కనీసం ఒక వెయ్యి రూపాయలయినా నష్టం వస్తుంది అదే విధంగా, కొన్ని కొన్ని ఆయిల్ మిల్స్ జామ్ అయిపోయి, కొన్ని రోజులవరకు ఆ ఆయిల్ మిల్స్ నడపడానికికూడా వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది ఇంక అగ్రికల్చరల్ విషయంలో చెప్పనే అక్కరలేదు వర్షం రాకపోతే సమయానికి మనం నీరు సప్లయి చేయవలసిన అవసరం వున్నది ఈ టైములో షార్టేజ్ వస్తే నీరు సప్లయి చేయలేకపోతే ఏమాత్రం అగ్రికల్చర్ ప్రొడక్షన్ ఇంక్రీజ్ చేయలేము ఒకప్రక్కన కరెంటు ఇవ్వలేకపోతున్నాము, మరొకప్రక్కన నీరు యివ్వలేకపోతున్నాము ఇంకొకప్రక్కన ఫెర్టిలైజర్ ఇవ్వలేకపోతున్నాము, 80 పర్సెంట్ అగ్రికల్చర్‌పై ఆధారపడివున్న దేశంలో మనం ఇంక ఏమి చేకూర్చగలుగుతామో నాకయితే తెలియడంలేదు అందుచేత, ఫ్రీక్వెంట్ బ్రేక్ డౌన్స్ లేకుండా వుండే సదుపాయం ఏమైనా ఆలోచించవలసినదిగా కోరుతున్నాను అదేవిధంగా మెడికల్‌లోకూడా కరెంటు ఫెయిల్యూరు వలన కొన్ని కొన్ని సమయాలలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతూ ఉంటాయి, ఇంక, అన్-కనెక్టడ్ లోడ్స్ విషయం మాట్లాడాలి 1973 డిశంబరు వరకు కొన్నిచోట్ల ఈ ఎరియర్స్ వుంటే, కొన్నిచోట్ల రైటాఫ్ చేశారు కాని ఇండస్ట్రీస్ వారికి ఇటువంటి సదుపాయం చేకూరడంలేదు 1973 డిశంబరు వరకు రైటాఫ్ చేసిన కేసులు కూడా ప్రతిఒక్కరికి తెలియవు అందుచేత 74 డిశంబరు వరకు ఎక్స్టెండ్ చేసి ఇక్కడ ఇండస్ట్రీసుకు, అగ్రికల్చర్‌కు తెలియజేసి రైటాఫ్ చేయాలని కోరుతున్నాను

మనం ఎంతసేపూ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌పై ఆధారపడి వున్నాము అందుచేత, ఇటువంటి మాన్‌సూన్ ఫెయిల్యూర్స్ సమయంలో ఎలక్ట్రిసిటీ సప్లయ్ చేయలేకపోతున్నాము అందువలన, ఆటమిక్ పద్ధతిలో న్యూక్లియర్ ప్లాంట్స్‌ను పెట్టి, తద్వారా మన రాష్ట్రానికి ఎలక్ట్రిసిటీ అందజేయాలని కోరుతున్నాను నాకీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను

* శ్రీ బి రామశర్మ — అధ్యక్షా, ఈ ఇరిగేషన్ డిమాండుకు సంబంధించి సుమారు 95 కోట్లపైన చూపించినప్పటికి, ఇందులో చిన్న తరహా నీటిపారుదల క్రింద 7 కోట్లు మాత్రం కేటాయించారు, ఇది ఏ మోతాదులోనూ సరిపోయేది కాదు ప్రధానంగా తెలంగాణా వర్షాభావానికి గురి ఆయ్యే ప్రాంతం ఇక్కడ పెద్ద నీటి వసతి కలిగిన ప్రాజెక్టులు లేవు అందువల్ల చిన్న నీటివనరులపైన ఆధారపడవలసివుంది ముఖ్యంగా నల్గొండ జిల్లా చూస్తే నాగార్జునసాగర్ ప్రాజెక్టు వున్నప్పటికి ఒక్క రెండు తాలూకాలు మినహాయిస్తే, మిగతా అయిదు తాలూకాలు ఎల్లప్పుడూ వర్షాభావానికి గురియ్యే తాలూకాలు చిన్న నీటి వనరులు, గండ్లు పూడ్చడం యీ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం చాలా అశ్రద్ధ చేస్తున్నది దిండి ప్రాజెక్టు వుంది దీనిక్రింద 2 లక్షల 99 వేలు ఖర్చు పెడుతున్నట్లు చూపించారు ఇందులో స్టాఫ్‌కు మాత్రం ఖర్చు పెట్టేది లక్షా 97 వేలు, ఈ ప్రాజెక్టు క్రింద ఖర్చు అయ్యేది లక్షా 2 వేలు మాత్రం ఖర్చుపెట్టడం జరుగుతున్నది ఇది 15 వేలు ఆయకట్టుగలిగిన ప్రాజెక్టు మొత్తం పూడిపోయి,

మొత్తం ఆయకట్టు సేద్యంగాకుండా నష్టం జరుగుతున్నది 12 వేలకుమించి సేద్యం కావడం లేదు. డామ్‌పై షట్టర్సు వేయడానికి అవకాశం వున్నదని సర్వే కూడా జరిపించారు ఇప్పుడు పునాదులు మార్చవలసిన అవసరం లేదు లోపల ఆయకట్టు కూడా మునిగే అవకాశం లేదు ఇప్పుడు మూడడుగులు—షట్టర్సు వేయడంవలన 15 వేల ఎకరాలు పోగా అదనంగా 3 వేలకు సాగు కావడానికి అవకాశం ఉంది అందువల్ల షట్టర్సు వెయ్యాలని ప్రభుత్వంవద్ద యింతకుముందు రిప్రజెంట్ చేయడం జరిగింది దానిపై ఎలాంటి చర్య తీసుకోలేదు ఇదే ప్రాజెక్టుకు ఎడమవైపున మరొక కాల్వ పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నట్లు
11 40 a m దీనిపైన వార్తలు వస్తున్నవి ఉన్న ఆయకట్టు దెబ్బతినిపోతుంటే క్రొత్తగా మరొక కాలవ తీస్తే ఆ ప్రాజెక్టుకు నష్టమవుతుంది షట్టర్సు వేసిన తరువాత ఆ రకమైన చర్య తీసుకుంటే బాగుంటుంది ఈ డామ్‌పైన షట్టర్సు వేసే కార్యక్రమానికి ప్రభుత్వం సర్వే రిపోర్టును దృష్టిలో పెట్టుకొని తెలంగాణా డెవలప్‌మెంటు నిధులనుంచి డబ్బు ఖర్చుపెట్టి పూర్తి చేయాలని కోరుతున్నాను దేవరకొండ తాలూకాలో మేళ్లమ్మ చెరువు ఉన్నది గండి పూడిపోయింది డిండి నది నుంచి కాలవ ఉన్నది ఈ కాలవ బాగు చేసినట్లయితే యీ మేళ్లమ్మ చెరువు క్రింద సుమారు 1,500 ఎకరాల వరకూ సేద్యమయ్యే అవకాశమున్నది క్రిందటి సంవత్సరం యీ చెరువు క్రింద 150 ఎకరాలు మాత్రమే సాగయింది ఈ కాలవను మరమ్మతు చేసినట్లయితే 1,500 ఎకరాలు సాగవుతుంది సర్వే అయి సిద్ధంగా వున్నది దాని నమలు చేయడానికి డబ్బు కేటాయించవలసిన అవసరమున్నది దేవరకొండ తాలూకాలోనే తునుగామ గ్రామములో అంజనవల్లి అనే చెరువు ఉన్నది దానికి గండి పడింది ఆ చెరువుకు గండి వేసినట్లయితే దానిద్వారా 500 ఎకరాలు సాగయ్యే అవకాశమున్నది ప్రభుత్వానికి రిప్రజెంటేషను చేయడం జరిగింది మేడవరం చెరువు నుంచి పాలువాయి చెరువులోకి నీరు వచ్చేటట్లు చేయాలని అడిగాము దానిని అమలు చేస్తే మేడవరం చెరువు క్రింద వెయ్యి ఎకరాలు సాగవుతుంది చిన్న చిన్న చెరువులు, కుంటలు పూర్తి చేయడానికి పూనుకుంటే తప్ప మెట్ట ప్రాంతంగా, కరువుకు గురయ్యే ప్రాంతంగా వున్నదానిని అభివృద్ధి చేయడం సాధ్యం కాదు క్రిందటి సంవత్సరం కరువు పనులలో పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తుద్వారా చింతపల్లి సమితిలో 100 చెరువులు, కుంటలు, దేవరకొండ సమితిలో 40 50 చెరువులు కుంటలు మరమ్మతు చేశారు క్రిందటి సంవత్సరం వర్షాలవల్ల చింతపల్లి సమితిలో 80 చెరువులు కుంటలు తెగిపోయాయి, దేవరకొండ సమితిలో 25 తెగిపోయాయి వాటికి మరమ్మతు లేదు మళ్లా వర్షం వస్తే నీరు నిలిచే పరిస్థితి లేకుండా పోయింది జిల్లా పరిషత్తులను, పంచాయతీ సమితులనూ మరమ్మతు చేయమని అడిగితే డబ్బు లేదు అంటున్నారు ఇందుకోసం మైనరు యిరిగేషను క్రింద సమితులకూ పరిషత్తులకూ ఎక్కువ డబ్బు కేటాయించాలి వినీకోలను ప్రాజెక్టును 1952 లో సర్వే చేశారు దానిని పూర్తి చేస్తే 4 వేల ఎకరాలవరకూ సేద్యమవుతుందని రిపోర్టు వున్నది. ఆ ప్రాజెక్టును ఎందుకు మరచిపోయారో తెలియదు కేంద్ర ప్రభుత్వంవారు కరువు ప్రాంతాల అభివృద్ధికోసం డబ్బు ఇస్తామంటున్నారు ఆ డబ్బుతో యీ ప్రాజెక్టు

మరమ్మతు చేశారు సుమారు రెండు మూడు వేల ఎకరాలు సేద్యమయ్యే చెరువు అది గండి పడినచోట కాకుండా వేరేచోట చేయడంవల్ల ఎక్కువ నీరు సేద్యానికి ఉపయోగపడకుండా పోయింది ఇట్లా ఎందువల్ల జరిగింది? దీనికి బాధ్యులు ఎవరు అనే విషయం ప్రభుత్వం పరిశీలన చేయాలి

ఇక విద్యుచ్ఛక్తి విషయిమున్నది మా తాలూకాలో 210 గ్రామాలు న్నాయి వీటిలో సుమారు 100 గ్రామాలకు కరెంటు లేదు అందులో ప్రత్యేకంగా 15 గ్రామాలలో శాంక్షను అయి యింతవరకు పని పూర్తి కాలేదు లోను స్కీము క్రింద 7 గ్రామాలు, తెలంగాణా గిరిజనుల కమిటీ ఫండ్సు క్రింద 5 గ్రామాలు క్లస్టరు స్కీము క్రింద 10 గ్రామాలు శాంక్షను అయినాయి కానీ పని అమలు జరగడం లేదు లోను స్కీమ్సు క్రిందివి కూడా యింతవరకూ అమలు జరపలేదు కరెంటు లేకపోవడంవల్ల వున్న కొద్దిపాటి బావుల నుంచి అయినా నీరు తీసుకోడానికి వీలులేక సేద్యానికి అవకాశం లేకుండా ఉంది వెనుకబడిన నల్లగొండ జిల్లాలో భూగర్భ జలాల సర్వే జరిపించారు రామన్నపేట, సూర్యాపేటలలో మాత్రమే సర్వే చేశారు కానీ దేవరకొండ, నల్లగొండలలో సర్వే చేయలేదు భూగర్భ జలాలసర్వేచేయించి బావుల త్రవ్వకం కోసం ఎక్కువ మొత్తాలు యిచ్చి చెరువులు కుంటలు ప్రభుత్వం మరమ్మతు చేయిస్తే తప్ప కరువు బాధ తప్పదు క్రిందటి సంవత్సరం దేవరకొండ తాలూకాలో 50 ఎం ఎం వర్షం వుంటే యిప్పుడు 17 ఎం ఎం వర్షం మాత్రమే వచ్చింది కేంద్ర ప్రభుత్వం యిచ్చే గ్రాంట్సు నుంచిగానీ లేక మన ప్రభుత్వం కేటాయించిగానీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అదనపు నిధులు కేటాయించి చెరువులు కుంటలు మరమ్మతులు చేయించాలని కోరుతూ నేను యింతటితో విరమిస్తున్నాను

శ్రీ కె వి ఆర్ ఎస్ పద్మనాభరాజు (శృంగవరపుకోట) —అధ్యక్షా, ఇరిగేషను, ఎలక్ట్రిసిటీ డిమాండ్సును నేను బలపరుస్తూ తమద్వారా ప్రభుత్వాని కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను విశాఖపట్టణం జిల్లా వెనుకబడిన జిల్లా అది కేవలం మైనరు యిరిగేషను మీద ఆధారపడిన జిల్లా అక్కడ సుమారు 8 వేల మైనరు యిరిగేషను టాంక్సు ఉన్నాయి ఈ 8 వేల మైనరు యిరిగేషను స్కీమ్సు డెవలప్ చేసేవరకూ ఆ జిల్లా అభివృద్ధిలోకి వస్తుంది అంటే నాకు నమ్మకం లేదు మేజరు స్కీములు—1-2 నదుల నుంచి విశాఖపట్టణం వరకూ నీటిని తీసుకు వెళ్లే పరిస్థితులలో—యీ ఎం ఐ టాంక్సును రిపేరు చేసే పరిస్థితిగానీ, పనులు తీసుకొనే పరిస్థితిగానీ లేదు ప్రస్తుతం మా జిల్లా చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నది ఇది మన మంత్రిగారికి తెలియని విషయం కాదు వారు కూడా శ్రీకాకుళం ప్రాంతం నుంచి వచ్చినవారే 8 వేల చెరువుల క్రింద వున్న ఆయకట్టు 8 లక్షల 80 వేల ఎకరాలు సుమారు 10 సంవత్సరాల నుంచి విశాఖ పట్టణం జిల్లా కరువుకు గురవుతోందన్న సంగతి తమకు కూడా తెలుసు కరువు పరిస్థితులలో కూడా ఆ జిల్లాకు ప్రయారిటీ యిచ్చి పనులు చేయడం లేదు ఆ జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిలోకి తీసుకురావాలనే పత్రికో

ప్రకటనలు, స్టేటుమెంట్సు తప్ప తీసుకునే కార్యక్రమాలు కనబడనందుకు నిరుత్సాహపడవలసి వుంటున్నది ఇప్పుడు జరుగుతున్న పద్ధతిలోనే పనులు జరిగితే 30 సంవత్సరాలవరకూ ఆ చెరువులు రిపేర్సు అవుతాయనే నమ్మకం లేదు అది పూర్వం జమీందారీ ప్రాంతమైయున్నది వంద ఎకరాలు, 300 ఎకరాలు, వేయి ఎకరాలు ఆయకట్టు కలిగిన యీ చిన్నచిన్న చెరువుల విషయంలో — మైనరు యిరిగేషను టాంక్సుకు ఎక్కువ ఎలాటుమెంటు చేసి అభివృద్ధి చేయాలని కోరుతున్నాను మొన్న ముఖ్యమంత్రిగారికి కూడా రిప్రజెంటు చేయడం జరిగింది కలెక్టర్సు వచ్చినప్పుడు మీటింగ్సులో చెప్పడం జరిగింది 1 5 రెవిన్యూ యిన్‌కం కావాలని చూచుకొంటున్నారు అక్కడ 50 వేలు, 70 వేలు, లక్ష విలువగల స్కీములున్నాయి 1 5 అనే ప్రభుత్వ పాలసీ మార్చుకోకపోతే అక్కడ ఏ ఒక్క స్కీము కూడా తీసుకోలేరు ఇంక ఐదారు సంవత్సరాలవరకూ కూడ ఆ స్కీములకు ఎస్టిమేట్సు తయారై ఆఫీసులలో ఉండవలసిన పరిస్థితే తప్ప తీసుకొని పనిచేసే పరిస్థితి ఉండదు 0 5 రెవిన్యూ అనే నిర్ణయం తీసుకొని — వెనుకబడిన ప్రాంతంకాబట్టి ఆ కన్సెషను యిచ్చి ఆ చిన్న చిన్న స్కీములను తీసుకున్నప్పుడే ఆ జిల్లాను అభివృద్ధి పరచగలరని మనవిచేస్తున్నాను నాకు

11 50 a m ముందు మాట్లాడిన సభ్యులు కూడా ఇదే విషయం చెప్పారు నాలుగు మాసాల క్రితం శృంగవరపుకోటకు ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ఇరిగేషన్ మహాసభలో చెప్పారు కృష్ణమూర్తి నాయుడుగారికి కూడా మనవిచేయడం జరిగింది వాటిని గురించి తప్పకుండా ఆలోచన జరుగుతుందని వారు సెలవిచ్చారు కలెక్టర్ల సమావేశంలో కూడా ఈ విషయం చెబితే తప్పనిసరిగా ఆలోచిస్తాం అన్నారు ఇరిగేషన్ మంత్రిగారిని కోరేది ఏమిటంటే — వచ్చే కేబినెటు మీటింగులో ఈ విషయానికి ప్రాధాన్యత ఇస్తారని కోరుతున్నాను విద్యుచ్ఛక్తి విషయంలో మా జిల్లాకు ఎంతో అన్యాయం జరిగింది 12 49 శాతం మాత్రమే తీసుకున్నారు ఇది రాష్ట్రం మొత్తం మీద తక్కువ శాతం కొద్దిగా ఉన్న నీరు పంప్సు పెట్టి తోడి వ్యవసాయం చేసుకోవాలంటే రూరల్ ఎలక్ట్రిఫికేషన్ చాలా అవసరం క్లస్టర్ స్కీములని పెట్టారు అవి ఎప్పుడు అవుతాయో తెలియకుండాఉంది వాటికి ప్రాధాన్యతఇచ్చి తీసుకుంటారని అనుకుంటే వాటిలో కొన్ని పొరపాట్లు జరిగాయి చుట్టూఉండే పదిగ్రామాలు క్లస్టర్ స్కీము క్రింద చేర్చి మధ్యవున్న ఒక గ్రామాన్ని వదిలివేసిన సందర్భాలున్నాయి మంత్రిగారి దృష్టికి తెచ్చాం అటువంటి గ్రామాలను చేరుస్తారని ఆశిస్తున్నాను నా నియోజకవర్గం గురించి కొంచెం చెప్పి సెలవు తీసుకుంటాను జామి ఆనకట్ట అని తాడిపూడి రిజర్వాయరు క్రింద ఉంది 50 సంవత్సరాల క్రితం కట్టిన ఆనకట్ట రిపేర్సు లేవు అక్కడక్కడ క్రాక్స్ ఉన్నాయి. ఆనకట్ట దెబ్బ తింటుందేమో అని రైతులు భయపడుతున్నారు దానికి రు 50,000 ల ఎస్టిమేటు తయారుచేసి డిపార్టుమెంటు పంపారు వెంటనే రిపేర్సు శాంక్షన్ చేయాలని కోరుతున్నాను మాది వెనుకబడినజిల్లా అక్కడ కొన్ని గడ్డలు పారుతున్నాయి వీరభద్రపేట వద్ద లిఫ్టు ఇరిగేషన్ స్కీము పెడితే నాలుగైదువేల ఎకరాలు సాగులోనికి రావడానికి వీలుంటుందని ప్రభుత్వ దృష్టికి తెస్తూ దీనిని తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందనలు తెలియచేస్తున్నాను

శ్రీమతి ఎన్ విజయలక్ష్మి (తుని) — అధ్యక్షా! ఇరిగేషన్ డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేయదలచాను కోస్తా ఆంధ్ర ప్రాంతంలో వెనుకబడిన ప్రాంతాలకు 61 లక్షలు, గోదావరి బరాజ్‌కు 2 కోట్లు, తాండవ రిజర్వాయరుకు 60 లక్షలు కేటాయించారు సంతోషకరమైన విషయం గోదావరి బరాజ్ యొక్క విశిష్టత, ప్రాముఖ్యత మనకందరికి తెలిసిన విషయమే ఎన్నో లక్షల ఎకరాలు సాగుచేస్తున్న రైతులకు అది జీవనజ్యోతి దానికి కేటాయించిన రెండు కోట్లు సరిపోవని మాకు తోస్తున్నది ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయవలసినవి ఉన్నాయి తగినన్ని నిధులు దీనికి వచ్చే బడ్జెటులోనయినా కేటాయించాలని కోరుతున్నాను పోలవరం బరాజు విషయం ఎన్నోసార్లు ప్రస్తావించాము దానిని నామమాత్రంగానైనా ఇందులో సూచించలేదు విషాదకరమైన విషయం ఈ బరాజు వల్ల ఉభయ గోదావరులు, కృష్ణాజిల్లాలలో ఎన్నో గ్రామాలకు ఉపయోగపడే బృహత్తర పథకం అంతేకాకుండా కాలువలకు రెండు ప్రక్కలఉండే పలుప్రాంతాలకు శాశ్వతమైన మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేసే పథకం దీనిని నెగ్లెక్టు చేయడం మంచిదికాదనిపిస్తున్నది మనది వ్యవసాయరాష్ట్రం దానికి ప్రాముఖ్యత ఇవ్వాలంటే ఇటువంటి బరాజులకు ప్రాముఖ్యత ఇవ్వవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం మనకందరకు తెలిసిన విషయమే మనవద్ద ఫండ్స్ లేకపోవచ్చును కాని ప్రపంచ బ్యాంకువంటి ప్రపంచ సంస్థల ద్వారానైనా మనం దీనిని చేపట్టాలని మరొకసారి మనవిచేస్తున్నాను మా తాలూకాలోని ఇరిగేషన్ సోర్సెస్ గురించి చెప్పదలిచాను మా తాలూకా పూర్తిగా రెయిన్‌ఫెడ్ ఏరియా చెరువులన్నీ వర్షాల మీద ఆధారపడిఉంటాయి వర్షం పుష్కలంగా కురిసినప్పుడే పుష్కలమైన నీరు చెరువులలో ఉంటుంది సాధారణంగా అన్‌యూజువల్‌గాను అన్‌టైమ్లీగాను వర్షాలు పడుతూంటాయి అతివృష్టి, అనావృష్టి వీటికి మేము గురిఅవుతున్నాం రైతులకు నీరు ఒకటి రెండు వెట్టింగ్స్‌కు సరిపోతుంది ఫైనల్ వెట్టింగ్ వచ్చేసరికి చెరువులో నీరు నిల్ ఐపోతుంది ఎష్యూర్డ్ వాటర్ సప్లయి ప్రభుత్వం కల్పించాలని మనవిచేస్తున్నాను చెరువుల మెయింటెనెన్స్ విషయంలో యార్డ్ స్టిక్స్ బట్టి పదెనిమిది రూపాయలు మినహాయిస్తున్నారు దీనిని టాంక్ బెడ్స్ బ్రాడెన్ చేయడానికి ఉపయోగిస్తున్నారుతప్ప డీపెన్ చేయాలన్నా, సిల్ట్ క్లియర్ చేయాలన్నా, సాధ్యపడడం లేదు మేట పట్టిన చెరువులకు సిల్ట్ క్లియరెన్సుకు బుల్‌డోజర్సునుఉపయోగించే ఆవశ్యకత ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను మా ప్రాంతంలోఎక్కడ చెరువులున్నాయో అక్కడ బోర్స్ కొట్టించి దానిద్వారా పంపు చేయించి యిరిగేషన్ కెనాల్స్ ద్వారా సప్లయి చేయిస్తే ఎష్యూర్డ్ వాటర్ సప్లయిఉంటుంది ఇటువంటి పథకం ధవళేశ్వరం, పుణ్యక్షేత్రం, రాజోలు ప్రాంతాలలో అమలు చేస్తున్నారు అప్‌లాండు ప్రాంతాలకు కూడా వాటిని అమలు చేయాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను హై లెవెలు ఛానెలు కొలువూరు అని వుంది బుద్దవరం రిజర్వాయరు కట్టాలని పంపాం ఇవి పెండింగుగా ఉన్నాయి పోలవరంవద్ద చిన్న రిజర్వాయరునైనా ? లని ప్రపోజలు పంపాం

దానిని గురించి యిక్కడ సూచించలేను అక్కడ చేపట్టితే ఎర్ అన్నవరం మొ లు విశాఖపట్టణం జిల్లాలోని జగ్గయ్యపేట గ్రామం వరకు అన్ని గ్రామాలకు ఉపయోగపడుతుంది దీనివల్ల మా తాలూకాలో వెనుకబడిన ప్రాంతాలలో 30 వేల ఎకరాలు సాగు చేసుకోడానికి అవకాశం ఉంటుంది. విశాఖపట్టణం జిల్లాలోని పాయకరావుపేట తాలూకాలో 30 వేల ఎకరాల వరకు భూమి సాగు చేయుడానికి అవకాశం ఉంటుంది కనుక దీనిని పునరాలోచించాలని కోరుతున్నాను తాండవ రైట్ కెనాల్ విషయం చాలాసార్లు ప్రస్తావించాము ఎడమ కాలువ మీద పని జరుగుతన్నది కాని కుడి కాలువ మీద పని జరగడం లేదు దీనిని పొడిగించి మరొక 25 మైళ్లు తీసుకుపోతే బాగా వెనుకబడిన అన్ని గ్రామాలు యిరిగేషన్‌కు ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను దీనికి చాలా వివాదాలు, ఆటంకాలు ఉన్నప్పటికి కామన్ గుడ్ కోసం పబ్లిక్ వెల్ఫేరు కోసం దృష్టిలో ఉంచుకొని తప్పకుండా చేపట్టాలని మనవి చేస్తున్నాను మంచినీటి సౌకర్యం సరిగా లేదు రిగ్స్ ద్వారా యింకా ఎక్కువ బోర్ వెల్స్ తీయించాలని కోరుత న్నాను విద్యుచ్ఛక్తి విషయం కొంత చెప్పదలచుకున్నాను ఈ విషయంలో మా తాలూకా చాలా వెనుకబడి ఉంది వ్యవసాయ రంగంలో కాని పారిశ్రామిక రంగంలో కాని ఎక్కువ ఉత్పత్తి సాధించాలంటే విద్యుచ్ఛక్తి ఆవశ్యకత ఎంతైనా ఉంది మా తాలూకాలో 52 గ్రామాలలో 23 గ్రామాలే ఎలక్ట్రిఫై ఐనవి. మిగిలిన గ్రామాలు వదిలివేశారు కొద్ది గ్రామాలు క్లస్టర్ స్కీము క్రింద ఉన్నాయి మిగిలిన గ్రామాలు కూడా విద్యుద్దీకరణ చేయాలని మనవి చేస్తున్నాను వదిలివేయబడిన గ్రామాలలో చాలా ముఖ్యమైన గ్రామాలున్నాయి వ్యవసాయ రంగంలో ఎక్కువ ఉత్పత్తి చేసే గ్రామాలున్నాయి గంపల మల్లారం గ్రామంలో ఎకరం సుమారు 20 వేలు ఖరీదు చేస్తుంది భూసారము అటువంటిది వాటర్ సోర్సెస్ లేనందువల్ల వ్యవసాయానికి యిబ్బందులు ఏర్పడుతున్నాయి ఇటువంటి గ్రామాలకు ముందు విద్యుచ్ఛక్తి యివ్వాలి నెరవాయిపేట గ్రామం ఫిషర్మెన్ ఎక్కువగా ఉండే గ్రామం ఆ వృత్తిపై బ్రతికే వారు ఎక్కువ చేపలను క్యూర్ చేయాలన్నా వాటిని నిలువ చేయాలన్నా విద్యుచ్ఛక్తి చాలా అవసరం అటువంటి గ్రామాలకు ముందుగా యివ్వాలని కోరుతున్నాను గ్రామాల విద్యుద్దీకరణకు ఎక్కువ కేటాయించాలని కోరుతున్నాను హరిజనవాడలో విద్యుద్దీకరణ తప్పకుండా చేయాలని కోరుతున్నాను వ్యవసాయానికి సంబంధించినంతవరకు పవర్ కట్ సమంజసంగా లేదు ఎంటర్‌టెయిన్‌మెంట్స్‌కు షాపింగ్ సెంటర్స్ డిక్లరేషన్‌కు యిప్పుడు యిస్తున్నది కట్ షార్టు చేసి ఐనా వ్యవసాయానికి ఎక్కువగా యివ్వాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*Dr Fathimunnisa Begum (Pedakurapadu) —Hon Speaker Sir, I do conform the budget on the demands on Irrigation and Power presented by the respective Ministers I am specially interested in the Nagarjunasagar Project because 80% of my constituency comes under that ayacut It is a known fact that the localisation of the original Nagarjunasagar project is not stabilised resulting in the failure of water supply to the tailend villages As I understand there are two reasons for the shortage of water supply to the tailend villages In the upper reaches of the right canal lands were classified as dry wet are converted into wet lands and thereby lower reaches do not get sufficient water for irrigation This can be remedied by allotting water first to the lower reaches and then to the upper reaches in a phased manner 12-00 noon

Unauthorised cultivation also is being done in the lands which are not under the ayacut This is being done by illegally tappping of water This has to be strictly prohibited by the Department by stern action to prevent such malpractices One alternative I suggest is widening of the canals This can be thought of by the Irrigation Department One more alternative is tapping of additional source of perennial water from the perennial streems by construction of dams or anicuts across them and the storage water there can be connected with the already existing canals so as to serve the tailend villages One such scheme has been already investigated as long ago as 1967 on Edduvagu at Vipparla in my constituency This scheme serves nearly 3000 acres and will be beneficial to five villages including Vipparla The original estimate for this in 1967 was Rs 7,09,000 but the revised estimate comes to about Rs 11 lakhs and odd Here I must say that the investigation usually takes several years and some more years for the completion of the scheme I wish that Government lays down some procedure and shorten the procedure both for investigation and for execution This will also help in the execution and will give better and quick results in the additional food production There are some villages along the banks of river Krishna These villages are prone to chronic conditions due to lack of minor irrigation facilities nor drinking water facilities An anicut accross Pileru, the scheme of which was investigated in 1968 is still to be taken This will serve 2000 acres of land and also give drinking water

We are experincing shortage of power in the region of Vijayawada and Guntur Thus it is hampering the industrial production in cement factories, tobacco companies and Jute Mills To avoid this contingency a generator with a capacity of 10 M Ws may be installed at any suitable central place before the Thermal Station comes up at Ibrahimpatnam Thank you Sir

Sri Syed Hassan —Sir, In the policy statement of the Government some jumbled figures have been given, some technical figures have been given and myself and including the Minister incharge would not be able to understand that

Mr Deputy Speaker —How can you say that?

Sri Syed Hassan —This is my opinion Apart from that some schemes have been given with a promise in future, Similar schemes were promised by the predecessors but neither the predecessors are there nor the members before whom those promises were made are there to ask the Government whether those schemes were fulfilled or not However, it is a sorry affair that has to be noted and nothing more to be sa d on this point

We need electricity for better living and for our existence Agriculture, Industries need electricity Even in the cities to avoid crimes, accidents we need light or the electricity But they some times say that because drought conditions prevailed, there is the shortage of power It is high time for the Minister to consider that how best we can make our effort to increase the electric power so that the people can get employment through the running of the factories and through agriculture and other industries Briefly I am speaking on this subject I would like to say that as in any other department corruption here also prevails Probably the Minister would not like me saying that corruption prevails Therefore, I would like to give two instances about corruption here In Ward No 20 the power was severed to Bharat Oil Mill some two years back Still that Mill is running un-officially This Coca cola Company are having one overhead line aue they are coutinuously misusiug the power When connections are taken away for the people who have got the arrears of Rs. 5 or Rs 10/- why not action be taken against this Company? Why not those who are responsible for this be dealt with severely? This Government has to answer that

Many other irregularities can be pointed out in this regard As you know Mr G M Khan a person who had served for the country for years together was denied power for 23 months due to mistake of the Electricity department He was denied power not for his mistake and not for non-payment of bills but due to some error of the department Continuosly for 23 months a lame person had to go to the offices and once they were rude also and that rudeness wass taken him to the court and later the department told him that if he withdraws the case in the court, power would be restored and now they are asking for 23 months minimum charges The other day the Minister was telling that it is the duty of the Corporation to look into the shortage of bulbs Corporation pays to the Government and it is the duty of

the Department Corporation has no separate staff to look into these things The Corporation pays for it and it has to be seen And another dirty conception also prevails that in the old city because a particular community people live there, they should not be benefitted by the necessities or the essential needs and one of this being electricity All the time, throughout the year, we find that just for 4 to 5 hours they get the power and most of the time all the streets, all the lanes and by-lanes are in the dark No doubt minority people also stay there, but people belonging to all communities stay And the fact is haves do not live there, it is only the have nots, the labour class live there and the persons who roam about in search of day to day existence live there It is not the Muslim community, it is not the Harijan community, it is not some particular community to whom the dirty people would like to dedrive of these necessities that are living there So, Sir, I would like to say that these are the essentialities and it has to be looked into and some vague answers would not be given You should see that those who are in charge of this electricity running take proper steps to see that all the streets irrespective of the fact whether it is old city or new city get light all the time They should not be deprived 12-10 p m.

One more point, Sir, and I would like to close It is a very important point - Meter rent There is hue and cry all over as to why you should collect this meter rent Either you allow us to buy the meter as in the case of water supply and Telephone department or make us the owners of the meters after some time The water supply and Telephone departments they do not charge for the meter They make us buy the meters and we are the owners of the meters Those who have been having the power for centuries, they have to pay all the time for the meter and he does not become the owner of the meter, So, you either allow us to buy the meter or do not charge for the meter

Another point is about deposits Hundreds of rupees are being kept by the Government, the Electricity Board or the Board towards deposits and we are not paid the interest Why should we be deprived of the interest? It is a deposit and the Government has no right to spend that money or use it at its will and pleasure It is the duty of the Government to see that it should remain as a deposit and we should be benefitted by those deposits

Last point, Sir, as you know, the Municipal Corporation and the water Works Department, all have given some special consideration for charitable institutions, educational institutions and religious institutions For example, if there is one pipe-line in an educational, charitable or religious institution it is not charged Similarly the

Municipal Corporation does not tax for religious, charitable and educational purposes Why should this electricity department charge If they want to charge, why should they not charge at consumer rates Why should they charge at commercial rates The commercial rate is double the consumer rate Why should these institutions be charged like this? After all it is humanitation consideration One department is looking into these matters one way and another department depriving these institutions from flourishing Why should this be done? I hope serious thinking will be done and the Minister should know that once he used to sit here with me and he used to raise similar objections Now, he is sitting on the other side and some other Member may take his place But he should be realistic more for the public, more for humanity than justifying the acts of his department

శ్రీ వై చెన్నయ్య (రేపల్లె) —అధ్యక్షా, ఇర్రిగేషను మినిస్టరుగారు, ఎలక్ట్రిసిటీ మినిస్టరుగారు ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ని బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను రేపల్లె తాలూకా చివరి తాలూకా, అక్కడి రైతులు భట్టిప్రోలు మురగు డ్రెయిన్ గురించి బాధ పడుతున్నారు తెనాలి పై తాలూకాల నుంచి వచ్చిన మురుగునీరు మా తాలూకా మీదుగా పోవాలి ప్రభుత్వము వారు స్కీమును శాంక్షను చేసి డబ్బును ఖర్చు పెట్టారు కాని సరియైన ఫలితాలు రైతులకు రాలేదు పాము వంకరులు తిరిగినట్లు ఈ డ్రెయిన్ వంకరులు తిరిగి వుంది వంకరులు కట్ చేస్తే శాశ్వత నివారణ జరుగుతుంది కాని ఎంత డబ్బును ఖర్చు పెట్టినా వంకరలు తీయనందువల్ల మురుగు పోవడము లేదు రేపల్లె డివిజన్ సూపరింటెండింగ్ ఇంజనీర్‌కి చెప్పాను కొద్ది వంకరలు తీసినా మురుగు నీరు పోతుందని, వచ్చి చూడాలని చెప్పాను ఈ విషయములో ప్రభుత్వము తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను రేపల్లె డ్రెయినేజి స్ట్రెయిట్ కట్ వుంది కొంత చేశారు కొంత చేయలేదు చీరాల దగ్గర ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ వల్ల కొంత యిబ్బంది అవుతున్నది దీనివిషయములో తొందరగా చర్య తీసుకోవాలి నగరం డ్రెయినేజి స్కీమును తొందరగా చేయాలని మనవి చేస్తున్నాను ఎలక్ట్రిసిటీ మా తాలూకాలోని కొన్ని ఫిర్కాలలో ఒక్క గ్రామానికి కూడ కరెంటు సౌకర్యము లేదు నిడుబ్రోలు ఫిర్కాలో ఒక్క గ్రామానికి కూడ లేదు ఆ గ్రామాలకు ఎలక్ట్రిసిటీ సౌకర్యమును కలుగచేయాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ వి బసప్ప (ఉరవకొండ) —అధ్యక్షా, ఈ డిమాండును బలపరుస్తున్నాను రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని, కరువుకాటకాలకు నిలయమని ప్రభుత్వము పదే పదే ఘోషిస్తూ వుంది కాని ఆ ప్రాంతములో అభివృద్ధి మాత్రము శూన్యము, రాయలసీమకు చాల తక్కువ కేటాయింపు యిచ్చినట్లు నేను భావిస్తున్నాను ఈ కేటాయింపును పెంచి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి ప్రయత్నము చేయకపోతే ఆ ప్రాంతము కరువుకాటకాలకు గురి అవడమే కాకుండా కొంత కాలానికి అది ఎడారిమయమవుతుందనికూడ ఇదివరకే మనవి చేశాను ఇది భూగర్భశాస్త్రజ్ఞులు చెప్పినమాట ఆ ప్రాంతములో 16, 17 అంగుళాల వర్షము

కంటె ఎక్కువ రాదు అక్కడ మైనరు ఇరిగేషన్ ప్రాజక్టుల అవసరము ఎంతైనా వుంది వచ్చిన కొద్దిపాటి వర్షమును అయినా చిన్న, చిన్న చెరువులను ఏర్పాటు చేసి, నీటిని నిలువచేసి వాటర్ టేబుల్‌ని పెంచితే తక్కువ వర్షము పడినా పంట పండే అవకాశము ఏర్పడుతుంది 0 5 కంటె ఫీజిబులిటీ రాకుండాపోతే వెనుకకు నెట్టివేస్తున్నారు వెనుకపడిన ప్రాంతము, కరువు కాటక ప్రాంతములలో ఎంత ఫీజిబులిటీ వచ్చినా ఆ స్కీములను టేక్ అప్ చేయడానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను హెచ్ యల్ సి, యల్ యల్ సి అను రెండు కెనాల్స్ ద్వారా కొన్ని గ్రామాలకు నీరు యిచ్చారు మా తెం గ్రామంలో వున్న సుమారు 800 ఎకరాలకు హాగ్రీ రివర్‌నుంచి నీరు తీసుకొని పంటలు పండిస్తున్నారు హెచ్ యల్ సి వచ్చిన తర్వాత దీనినుంచి నీరు వస్తుందని ఆ గ్రామ రైతులు ఆశించారు కాని నీరు యిచ్చేదానికి సదుపాయము వున్నా నీరు ఇవ్వలేదు ప్లాన్స్‌లో వున్నాకూడ నీరు ఇవ్వలేదు చాల గ్రామాలకు లిఫ్ట్ ఇర్రిగేషను స్కీములను తప్పకుండా తీసుకోవాలని ఎస్టిమేటు కమిటీవారు తమ రిపోర్టులో చెప్పివున్నారు కాని వాటిని టేక్ అప్ చేయడానికి ప్రయత్నం చేయ లేదు అందువల్ల లిఫ్టు ఇర్రిగేషన్ స్కీములను టేక్ అప్ చేయాలని కోరుతున్నాను ఇక, ఎలక్ట్రిసిటి విషయం చూస్తే నా కాన్‌స్టిట్యూయన్సీలో 30 40 గ్రామాలకు 12-20 p.m. విద్యుచ్ఛక్తి రాలేదు, మా ప్రాంతంలో హాగ్రీ రివర్ పోతున్నది దానిదగ్గర సర్వే చేయించి జలాశయం ఏర్పాటు చేయిస్తే బావులకు నీరు వచ్చే అవకాశం వుంది. అక్కడ అటువంటిది ఏర్పాటు చేయడానికి ఒక స్కీము తయారు చేయించాలని యిదివరకు విద్యుచ్ఛక్తిశాఖా మంత్రిగారికి మనవిచేశాను. వారు ఒక ఆఫీసర్‌ను డెప్యూట్ చేసి తనిఖీ చేయించారు ఎలాగైనా ఆ ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయిస్తే అక్కడ రైతులు పంట పండించుకోడానికి అవకాశం ఏర్పడుతుందికనుక దానిగురించి వెంటనే చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను ఇక, ఎప్పుడు 20 సంవత్సరాలకు పూర్వం వేసిన వైర్లే ఉండటంవల్ల అవి చెడిపోయి విద్యుచ్ఛక్తి సరిగా సరఫరా కావడంలేదు కనుక వెంటనే అటువంటిచోట్ల రీవైరింగ్ చేయించి విద్యుచ్ఛక్తి సరఫరా అయ్యేట్లు చూడవలసిందిగా కోరుతున్నాను కొన్ని ప్రాంతాలలో లోడ్ ఎక్కువఅయి లైట్లు డిమ్‌గా వస్తున్నవి కనుక అటువంటిచోట్ల సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి సబ్ స్టేషన్ ఏర్పాటుచేస్తే మరికొన్ని గ్రామాలకుకూడా విద్యుచ్ఛక్తి ఇవ్వటానికి అవకాశం వుంటుందికనుక సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను అనంతపురం జిల్లాలో చిన్న పరిశ్రమలు నెలకొల్పుకొని నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకోవాలంటే విద్యుచ్ఛక్తి అవసరం కనుక ఆ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి ఎక్కువగా యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

Smt Rani Sundaramani (Punganur) —Speaker Sir, in supporting the demand for grants on Irrigation, I would like to say a few words about my Constituency Since there is no perennial source of water in Punganur Taluk, the whole taluk of Punganur entirely depends on tanks for irrigation Many of the tanks in the taluk are under neglect for the last so many years Even after the Zamindari Estate was taken over by the Government in 1952, under the Estate

Abolition Act of 1948, many of the tanks still continue to be in the neglected condition It is learnt that the Water sources feeding some of the tanks in the Punganur taluk namely Madicheruvu, Ramasamudram and Chembukur tanks have been interrupted in the neighbouring Mysore State These should be got restored The supply channels for many of the tanks in the taluk are to be improved I am repeatedly requesting the successive hon Ministers for minor irrigation since 1971 to open a P W D Sub-Division at Punganur to investigate and attend to the neglected tanks But the authorities have so far not considered to open a P W D Sub Division As all these tanks are rainfed tanks, due to the neglected condition of the tanks no water remain in the tanks for irrigation The entire district of Chittoor is always subject to the vagaries of the monsoon Unless and until the Government open a P W D Sub Division at Punganur immediately, I am afraid that there will be no salvation for many of the neglected tanks in the taluk and the taluk cannot prosper by way of irrigation without the repairs of the neglected tanks

Thank you, Sir

శ్రీ కె రంగదాస్ — అధ్యక్షా, గౌరవనీయులైన విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండు చూస్తే వారికి ఆంధ్రమీద ఇష్టంలేదో, లేక ఎట్లాగయినా జరగనీ అనుకున్నారో—వారి డిమాండు చూస్తే టైటిల్ పేజి తరువాత మొదటి పేజి చూస్తే డిమాండులో నాలుగుకోట్ల 23 లక్షల, 76 వేల రూపాయలు అని చెప్పి ఆ తరువాత పేజీలోనే 43 కోట్ల, 23 లక్షల, 76 వేలు రూపాయలు అని చెప్పారు అహర్నిశలు దీనికోసం ప్రయత్నం చేస్తూ, రాత్రంతా ప్రింట్ చేయించే మంత్రులు, సకాలంలో డిమాండ్స్‌ను ప్రెజెంట్ చేసే మంత్రులు ఇలాంటి మిస్టేక్ ఎందుకు జరిపించారా అని ఆశ్చర్యంగా వుంది ఎవరో ఆఫీసర్ పేరునకూడా లేదు, శ్రీ జి రాజారాంగారి పేరనే వుంది సక్రమంగా పనులు చేయించే మంత్రిగారు ఇట్లా ఎందుకు చేయించారా అని బాధపడవలసివస్తున్నది కనీసం ఇకముందు అయినా ఇటువంటివి జరుగకుండా చూడాలని మనవిచేస్తున్నాను ఈ ఎసంబ్లిలో డిమాండ్స్ ప్రవేశపెట్టేటప్పుడు శాసనమండలి అనే పేరుమీద వస్తూ వుంటాయి శాసనసభను తొలగించారా లేక శాసనమండలి చేశారా అనేది ముఖ్య మంత్రిగారు చెప్పాలని కోరుతూ ఇకనైనా ఇటువంటి మిస్టేక్స్ జరుగకుండా చూడాలని కోరుతున్నాను

ఈ డిమాండులో ఒక చక్కనిమాట చెప్పారు మన రాష్ట్రం మొత్తానికి సరిపోయే పవర్ ఉత్పత్తి కావాలంటే 418 కోట్ల, 35 లక్షల రూపాయల అవసరం వుంటుందని చెప్పారు అది రానురాను 600 కోట్లు అయినా కావచ్చు, అందులో సందేహం లేదు ఈ డబ్బును ఏ విధంగా తీసుకురాగలము, ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేయగలము అనే అంశాలుమాత్రం చెప్పలేదు మంత్రులు అది చెప్పివుంటే బాగుండేది ఈ సంవత్సరం 43 కోట్లు మాత్రమే చూపించారు ఆ ప్రకారం చేస్తే ఇంకా పది సంవత్సరాల్లోకూడా పూర్తికాదు ఒక ప్లాను తయారు చేసినతరువాత,

ఇంత డబ్బు కావాలని నిర్ణయించినతరువాత కనీసం ఆ డబ్బును ఎట్లా సేకరించాలనేదికూడా సూచించివుంటే బాగుండేది కనీసం వారి రిప్లయిలోనైనా చెప్పాలని కోరుతున్నాను ఎలక్ట్రిసిటీబోర్డు చాలా నష్టంలో నడుస్తున్నదని మంత్రిగారు చెప్పారు ఎందుకు నడుస్తున్నది ? సిటీలో ఎన్నిచోట్ల ఎన్నిస్థలాలలో ప్రభుత్వానికి తెలియకుండా కరెంటు వాడుకొనే ఇండస్ట్రీలు నడుస్తున్నాయి ? ఉదాహరణ చెబుతాను ఒకగ్రామంలో విద్యుచ్ఛక్తి ఫీజ్ కట్టలేదని మూడుసంవత్సరాల క్రితం ఆగ్రామానికి విద్యుచ్ఛక్తి తీసేసాం అని రికార్డు వున్నది కాని ఆగ్రామాల వారు విద్యుచ్ఛక్తి వాడుకొంటూనే వున్నారు డబ్బు మాత్రం వసూలుకావడం లేదు ఇట్లా జరుగుతుంటే ఎందుకు నష్టం రాకుండా వుంటుంది ?

శ్రీ జె వెంగళరావు —ఆ గ్రామం పేరు చెప్పండి

శ్రీ కె రంగదాస్ —ఏదో వారు లైట్లు వెలిగించుకొంటూ వుంటే ఆ గ్రామం పేరు చెప్పి వారికి కరెంటు లేకుండా చెయ్యాలి కావాలంటే ఆ బ్లాకు పేరు చెబుతాను మంత్రులే వెళ్ళి విచారిస్తే, రాత్రులు వెళ్ళిచూస్తే లైట్లు వెలుగుతావుంటాయి

శ్రీ జి రాజారాం —ఇక్కడ కాకపోయినా చాటుగా ఆ గ్రామం పేరు చెప్పండి

శ్రీ కె రంగదాస్ —మీకు ఇస్తే ఎక్కడయినా పోవచ్చు ముఖ్యమంత్రిగారికి వ్రాసి ఇస్తాను కాబట్టి యీ రకమైన లీకేజెస్ జరుగుతుంటే 12-30 p m
డిపార్టుమెంటుకు నష్టము రాకుండా లాభము ఎట్లా వస్తుంది ? ప్రభుత్వ కృషి ఫలితంగా ఒరిస్సా ప్రభుత్వము నుండి కొన్ని లక్షల యూనిట్స్ ప్రతి రోజు వచ్చేట్లు సౌకర్యము ఏర్పడింది అన్నారు, చాలా సంతోషము. కాని అక్కడి నుండి తెస్తున్నది ఏడున్నర పైసలకు ఒక యూనిట్ మనవారు మాత్రము ఆరితేరిన బ్లాకుమార్కెటీర్స్ అని చెప్పకనే చెబుతున్నాను అగ్రికల్చర్‌కు 16 పైసల చొప్పున యిస్తున్నారు, ఇండ్లకు అయితే 30, 32 పైసలకు యూనిట్‌కంటే తక్కువ యివ్వడంలేదు ఏడున్నర పైసలకు అక్కడి నుండి పాపం తక్కువకు తెస్తున్నారు, మంత్రిగారు ఈ నష్టాన్ని పూడ్చుకోవడానికి యింకా దీని సమానంగా చేస్తారో డబుల్ చస్తారో కాని యిప్పుడు యిస్తున్నదాని కంటే తక్కువ వుండదు, ట్రిబుల్ ఫోర్ టైమ్సు అంటే ఎట్లా ? ఒకచోటనుండి తెచ్చుకునేదానిలో బ్లాకు మార్కెటు, ప్రతిదానిలో బ్లాకు మార్కెటు చేయడానికి తయారు అయితే ఎట్లా ? ఆ వచ్చే కరంటు విషయము తక్కువ డబ్బుతో ఏదైతే తెచ్చుకుంటున్నారో ఆ తక్కువకే యిచ్చే ఫెసిలిటి కనీసం అగ్రికల్చర్‌కు కలుగజేయాలని కోరుతున్నాను పోతే అణువిద్యుత్ కేంద్రము కావాలని దాదాపు 15 సంవత్సరాల నుండి పోరాటము, పోరాటము చేయడం గాదు, అనుకుంటున్నాము సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పటినుండి అనుకుంటున్నాము. ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒక స్కీము రావడం తటస్థించింది దురదృష్టవశాత్తు అణువిద్యుత్ కేంద్రానికి సంబంధించిన కమీషన్‌వారు వచ్చి చూచినప్పుడు, బ్యాక్‌వర్డు ఏరియా అయినటువంటి మహబూబ్‌నగర్‌లోని నా నియోజకవర్గములోని సోమశిల గ్రామం బాగుందని

రిపోర్టు యిచ్చారు అప్పుడు సుబ్బారెడ్డిగారు నీటిపారుదల శాఖ మంత్రిగా వున్నారు, గట్టిగా ప్రయత్నము చేసి యీ సోమశిలనుండి తీసుకువెళ్ళి వారి సోమశిల దగ్గఱ పెట్టాలని ప్రయత్నము చేశారు అక్కడ లాభము లేదన్నారు, అక్కడ కాకపోతే మరెక్కడైనా పెట్టండి అని గట్టిగా చెప్పడం జరిగింది, అప్పుడు కూడా నేను ఎం ఎల్ ఎ గా వుంటిని ఒకసారి శాసనసభలో గట్టిగా యిట్లా ఎందుకు చేస్తున్నారని అడగడం జరిగింది అట్లా చేయడము ద్వారా యిక్కడనా అక్కడనా అని స్థలము చూచుకునే లోపల మదరాసువారు తీసుకువెళ్లారు సెంట్రల్‌లో నాయకత్వం లేదు, మనము యిట్లా చేయడమువల్ల నష్టము వస్తున్నదని చెప్పినప్పుడు అప్పటి ముఖ్య మంత్రిగారు హుందాతనముతో పొరపాటును అంగీకరించారు అది రికార్డులో వుంది నిజమే, పొరపాటు చేశాము, యికమీదట పొరపాటు చేయకుండా అది యీ సోమశిలకే రావడానికి ప్రయత్నము చేస్తామని హామీ యిచ్చారు, వారు ముఖ్యమంత్రిగా హామీ యిచ్చారు, కాని యీ రోజువరకు ఎక్కడ వేసినగొంగడి అక్కడనే వుంది పోతే కొత్త నినాదం ఒకటి తెచ్చారు. మాచెర్ల వద్ద అయితే బాగుంటుందని స్లోగన్ వస్తున్నది ఏమైనా అది పూర్తిగా టెక్నికల్ విషయము, కనుక వారు యిచ్చే సలహాలను పాటించవలసి వుంటుంది ఇక్కడ టెక్నిషియన్స్ కంటే పొలిటిషియన్స్ పెద్దవారు అయినారు గనుక వారి గట్టి ప్రయత్నము జరిగినట్లయితే టెక్నిషియన్స్ వారు చెప్పినట్లుగానే వింటారు ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది, యీ విషయములో తప్పకుండా శ్రద్ధ తీసుకుంటామని, యిది వరకు వున్నట్లే చేస్తామని హామీ యిచ్చారు ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటే తప్ప అది మనకు రాదు. ఇంతవరకు యితర రాష్ట్రాలకు ఏట్లాగైతే పోయిందో అట్లాగే పోతుంది, మంత్రిగారు ఆరవ పంచవర్ష ప్రణాళికలో బహుశః రావచ్చునన్నారు, ఆరవ పంచవర్ష ప్రణాళికలో బహుశః పదియవ పంచవర్ష ప్రణాళికలో బహుశః అని పెట్టుకో వచ్చును గాని మా హయాములో మా కాలములో దీనికొరకు ప్రయత్నము చేసి తెస్తామనే మాట ఒకటి లేదు కాబట్టి ముఖ్యమంత్రిగారికి సవినయముగా మనవి చేసేది, యిది పెద్ద స్కీము, దాదాపు 200 కోట్లకు మించిన స్కీము, అటువంటి ప్రాజెక్టును తప్పకుండా తెచ్చి మీరు కీర్తి పొందాలి బ్యాక్‌వర్డ్ ఏరియాస్ అయినటువంటి తెలంగాణా, రాయలసీమలకు అది ఎంతో ఉపయుక్తమైన స్కీము ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను ట్రాన్స్‌ఫార్మర్సుగురించి మిత్రులు చెప్పారు నాకు తెలిసిన విషయాలు మంత్రిగారికి మనవి చేస్తాను తెలంగాణా డెవలప్‌మెంటు కమిటీ నుండి కొన్ని గ్రామాల కొరకు కోటి రూపాయలు శాంక్షన్ చేశారు, ఆ సందర్భములో నా నియోజకవర్గములో 6, 7 గ్రామాలకు శాంక్షన్ అయితే అక్కడక్కడ ట్రాన్స్‌ఫార్మర్సు వేయడం, కొన్నిచోట్ల పోల్స్ వేయడం జరిగింది అయితే ఏ గ్రామము అయినా ఎలక్ట్రిఫై చేయించాలంటే వేయి రూపాయలు యివ్వమన్నారు వేయి రూపాయలు యివ్వలేని బీద రైతులు వున్నారు, వేయి రూపాయలు యిచ్చిన చోట్లనే కరంటు యిచ్చారు, కేతపల్లి అనే గ్రామములో యిచ్చారు, వేయి రూపాయలు యివ్వక పోతే విమలాయపల్లిలో యివ్వలేదు పానుగల్లులో ట్రాన్స్‌ఫార్మర్సును వేశారు,

దానిని తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తే రైతులు తీసుకపోనివ్వలేదు, అది మిగిలిపోయింది విచ్చల విడిగా ముడుపులు చెల్లిస్తేనే పనులు కావనే పద్ధతి ఏర్పడింది, స్పెసిఫిక్ కేసు చెప్పమంటారు, ఎన్ని స్పెసిఫిక్ కేసులు తీసుకురావాలో తమరే ఆలోచించండి ఈ రకంగా ప్రభుత్వముయొక్క ఉద్దేశాన్ని అడుగడుగున ఆటంకపరుస్తూ అప్రతిష్టపాలు చేస్తున్న వారి విషయములో సరిన చర్యలు తీసుకుంటేనే తప్ప యీ రకమైన విధానము పోగని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను అటువంటివి మీరు అరికట్టండి నిజముగా మీరు ముఖ్యమంత్రి అయినతరువాత మీమీద ఆశలు ఏర్పడినవి కరప్షన్‌ను అరికట్టి క్లీన్ అడ్మినిస్ట్రేషన్‌ను నడుపుతామన్నారు అదే హోప్స్‌తో వున్నాము కాని క్రింద మార్పులు రావడం లేదు బాధపడుతున్నాము, కనీసము యీ వైపు ఎక్కువ శ్రద్ధ తీసుకొని కఠినమైన చర్యలు తీసుకొని కొందరిపైన తక్షణమే యాక్షన్ తీసుకోకపోతే ఆ శక్తులు, మీ ప్రతిష్టను సభ ప్రతిష్టను అప్రతిష్టపాలు చేస్తాయి కాబట్టి తప్పని సరిగా చర్యలు తీసుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాను పోతే నా నియోజక వర్గము సంగతి చెప్పక తప్పదు నాగర్‌కర్నూలు, కొల్లాపూర్ యీ రెండు వెనుకబడిన ప్రాంతాలు అని చెప్పక తప్పదు మేము ఫార్వర్డు అనుకుంటున్నాము, 118 గ్రామాలు వున్న నా నియోజక వర్గములో 18 గ్రామాలు ఎలక్ట్రిఫై కాబడినవి అంతకంటే ఫార్వర్డు అయిన తాలూకా ఏదైనా వుంటుందా ? అటువంటి నాగర్‌కర్నూలు, కొల్లాపూర్ యీ రెండు ప్రాంతాల విషయము మంత్రిగారు శ్రద్ధ తీసుకొని క్లస్టర్ స్కీమ్స్ శాంక్షన్ చేయించి ఆ భిక్ష పెట్టాలని కోరుతున్నాను నీటి పారుదల విషయములో రెండు మూడు విషయాలు చెబుతాను నాగార్జునసాగరు ప్రాజక్టు ఒక టి బి పేషంటు, అది పూర్తి నిర్మాణం అయ్యేది గాదు, చచ్చేది గాదు, మనము చచ్చేలోగా అది పూర్తి నిర్మాణం అవుతుందనే ఆశ లేదు పూర్తి నిర్మాణము కావడానికి 87 కోట్లు కావాలని మంత్రివర్యులు సెలవిచ్చారు యీ సంవత్సరము 5 కోట్లు కేటాయించారు, పది కోట్లు కేంద్రంనుండి గట్టిగా ప్రయత్నముచేసి తేస్తామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు, తెస్తే చాలా మంచిది అది తాబేటి నడకతో పోతున్నది డామ్ అయిపోయింది కాలవల పని మిగతా పనులు మనము అనుకున్నదానిలో నాలుగవవంతు కూడా కాలేదు ప్రత్యేకించి వరల్డు బ్యాంకు ద్వారా గాని యింకో సోర్స్ ద్వారాగాని డబ్బు అప్పుగా తీసుకొని త్వరగా పూర్తి చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను అలాగే పోచంపాడు ప్రాజెక్టు 12-40 p m త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నాను 25 ప్రాజక్టులు నిర్మాణం ఉన్నాయని వాటికి సుమారు 211 కోట్ల రూపాయలు అవసరమవుతుందని అంచనా వేశారు యీ 211 కోట్ల రూపాయలు అప్పుగా నయినాసరే తీసుకునివచ్చి త్వరగా పూర్తి చేయాలి యీ ప్రాజెక్టుకు రెమ్యునరేటివ్ అయినవి అధిక ప్రతిఫలం ఇచ్చేవి కాబట్టి జాప్యంలేకుండా అనవసరమయిన ఖర్చులు తగ్గించుకుని హెచ్చుగా వీటి పయిన ఖర్చుచేసి త్వరగా ఇవి పూర్తిచేయాలని కోరుతున్నాను

తరువాత జూరాల ప్రాజక్టు మహబూబ్‌నగరు జిల్లాలో ఉంది దీని విషయంలో ప్రాథమిక చర్యలు తీసుకుంటున్నామన్నారు కాని ఇందులో మాత్రము ఒక వంద రూపాయలు కూడా కేటాయించలేదు. ఏమయినప్పటికి

జూరాల ప్రాజక్టు విషయంలో జూరాల వద్ద 12-13 మైళ్లు 1300 అడుగుల ఎత్తున ఆనకట్ట కడితే ఎక్కువ భూమికి నీరువస్తుందని ఒక ప్లానుకూడా ఉంది అది ముఖ్య మంత్రిగారికి ఇస్తాను. యీ విషయంలోకూడా శ్రద్ధవహించాలని ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను తెలంగాణా మైనరు ఇరిగేషనుకు 29 లక్షల రూ లు ఇచ్చారు తెలంగాణా ప్రత్యేక అభివృద్ధికిగాను 49 25 లక్షల రూ లు ఇచ్చారు ఇది చాలదు 1971-72 లో ప్రారంభించిన చెరుకుంటల పూర్తి చేయడానికి కూడా చాలదు మాకు ఒక ఆశ ఉంది ఏమంటే కేంద్రప్రభుత్వం ఇచ్చే భిక్ష తొమ్మిది కోట్లు రూపాయలు వస్తుంది అది యీ విధంగా డైవర్టు అవవచ్చు అనే విశ్వాసం నాకు ఉంది కాబట్టి యీ భిక్షనుంచయినా యీ మైనరు ఇరిగేషనుకు ప్రత్యేకించి తెలంగాణాకు ఎక్కువగా కేటాయించాలని కోరుతున్నాను ఏప్రిలు నెలలో ఒక జి ఓ వెళ్లింది, పాత వర్క్సు పూర్తిఅయిన తరువాత కానికొత్త పనులు టేకప్ చేయడానికి వీలులేదు అని, కాని ఎస్టిమేటులు సర్వే చేసిన స్కీమ్సు ఉన్నాయి చాలా వాటి విషయంలో ఎస్టిమేట్సు సర్వే పూర్తిఅయి టెండరులు చేసినవి కూడా ఉన్నాయి వాటికి ప్రత్యేకమయిన నిధులు కేటాయించాలి ఇక నా కాన్‌స్టిట్యుయన్సిలో జీలదారితిప్ప ప్రాజక్టు ఉంది టెండర్లు కూడా అయినాయి ఒక కాంట్రాక్టరు వెళ్లిపోయినాడు యీ జి ఓ క్రింద దానిని చేర్చకుండా అది ట్రయిబల్ ఏరియా కాబట్టి వెంటనే ఆ పని టేకప్ చేయాలని ముఖ్య మంత్రిగారికి వ్రాశాను లింగపట్టం శ్రీహరి సముద్రం క్రింద 11 గ్రామాలకు నీరు వస్తుంది బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్య మంత్రిగా ఉండగా ఆ చెరువు చూచి పశ్చాత్తాపపడ్డారు. సర్వే చేయమని ఉత్తర్వు చేశారు సర్వే చేసిన తరువాత 26 లక్షల రూపాయలు అవుతుందని అంటే ఒక గ్రామం ఆయకట్టు 500 ఎకరాలు తీసుకుని రెమ్యునరేటివ్ కాదని త్రోసివేసినారు మూడు వేల గ్రామాలకు 11 వేల ఎకరాలకు శిస్తు అవుతుంటే ఒకే గ్రామం తీసుకుని రెమ్యునరేటివ్ కాదన్నారు కాబట్టి అదికూడ పరిశీలించాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు) —అధ్యక్షా, నీటి పారుదల విద్యుచ్ఛక్తి డిమాండులను బలపరుస్తూ ఒక విషయం మనవి చేస్తాను నాగార్జునసాగరు ప్రాజెక్టు పూర్తిచేయడానికి అదనపు నిధులు అడిగితే పంత్‌గారు యల్ ఐ సి నుంచి రాబట్టుకోమని అన్నట్లుగా పేపరులలో చూచి నాకు ఆశ్చర్యం కలిగింది ధాన్యాగారంగా ఉన్న మన ఆంధ్ర ప్రదేశ్ నుంచి అవసరమయినప్పుడల్లా ధాన్యం తీసుకునిపోతారు మూడు లక్షల టన్నుల నుంచి ఆరులక్షల టన్నుల వరకూ సేకరించి కేంద్ర ప్రభుత్వమునకు పంపిస్తుంటే నాగార్జున సాగరు ప్రాజెక్టు పూర్తి అయితే అధికంగా ధాన్యం తీసుకుని వెళ్లే పరిస్థితి ఉన్నప్పుడు వారు ఎందుకని ఆ మాట అన్నారో నాకు ఆశ్చర్యంగా ఉంది యీ విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుంటున్నారు అది సఫలీకృతం కావాలి నాగార్జునసాగరు కృష్ణా నది పయిన ఉన్నప్పుడు ఉన్న డెల్టాకు నష్టం కలుగకుండా చూస్తామని హామీలు ఇచ్చారు అయితే కృష్ణా జలాల విషయంలో బచవత్ తీర్పు కొంత నిరాశ కలిగించింది ఉన్న నీటిని ఎలాగ వాడాలి అనే వివాదం రాష్ట్రంలో ఉన్న సమస్య యీ నాడు ఏ హామీలు ఇచ్చారో ఆ హామీలకు విలువ ఇచ్చి ఉన్న డెల్టాకు తరు

ణంలో సాగుకు నీరు అందాలి కాబట్టి దీనితో పాటుగా పులిచింతల ప్రాజెక్టు పని కూడా తీసుకోవాలి నాగార్జున సాగరు పూర్తి అయిన తరువాత ఇది చేపట్టాలనే ఆలోచన చేశారు ఇప్పుడయినా యీ పులిచింతల ప్రాజెక్టు పని జరగాలి లేకపోతే నష్టం కలుగుతుందని మనవిచేస్తున్నాను అందుచేత యీ పనిలో జాగు చేయరాదు వర్షం వలన వచ్చే నీరుకు చిన్న చిన్న ఏటి నుంచే వచ్చే నీరుకు రిజర్వాయరు అవసరం అందుకు పులిచింతల ప్రాజెక్టు అవసరం, అందుచేత యీ పులిచింతల ప్రాజెక్టు పనిని అధిక వ్యయం అయినప్పటికి తాత్సారం చేయకుండా పూర్తిచేయాలి తరువాత రివరు నుంచి వెళ్లే మెయిన్ కెనాల్సు మీద గ్రామాలలో పెద్ద పెద్ద బ్రిడ్జెస్ ఉన్నాయి పంచాయత్ రాజ్ వారు 50 శాతం ప్రభుత్వంనుంచి నిధులు వస్తే 50 శాతం పంచాయతీవారినుంచి తీసుకుంటు న్నారు అయితే ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో పంచాయితీరాజ్ 50 శాతం సహా యం చేసే పరిస్థితిలో లేదు కాలువల మెయిన్ టెనెన్సు గ్రాంటునుంచి ఎక్కడ అవసరమయితే అక్కడ యీ బ్రిడ్జెస్‌కు 50 శాతం కేటాయించాలని కోరుతు న్నాను

తరువాత గుణదల వద్ద రైవస్ కెనాల్, ఏలూరు కెనాల్ అని రెండు కెనాల్సు ఉన్నాయి గ్రామస్థులు ప్రభుత్వ వాదా లేకుండా ఒక బ్రిడ్జి నిర్మించారు రెండవది ఉంది, అది ప్రభుత్వం వారు కట్టిస్తామని హామీ ఇచ్చారు ఆ బ్రిడ్జి పని సహం అయింది మిగిలిన సహము కాలేదు అందుచేత ప్రభుత్వం వారు వారు ఇచ్చిన హామీ మేరకు యీ బ్రిడ్జి పూర్తి చేయాలని కోరుతున్నాను ఎనికపాడు నది గ్రామమునకు ఒక ప్రక్క ఉంటే కాలువ అవతల ప్రక్క మూడువేల ఎకరాల ఆయకట్టు ఉంది యీ కాలువ దాటి నీరు వెళ్లాలి టోటల్ కాస్టులో గ్రామ స్థులు 25 శాతం కంట్రిబ్యూషనుక్రింద ఇవ్వడానికి అంగీకరించారు

తరువాత విద్యుచ్ఛక్తి విషయంలో విజయవాడ ఇబ్రహీంపట్టణం థర్మల్ స్టేషనుకు ప్రయిము మినిస్టరుగారు ఫౌండేషను స్టోను వేశారు సివిల్ వర్క్సు ప్రారంభించారు యీ నాడు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత తీర్చాలన్నప్పుడు స్లో ప్రాసెస్ ఉండకూడదు ఎక్కువ నిధులు కేటాయించి ముందుగా ఈ ప్రాజక్టు ఫలితం ఇచ్చేట్లుగా చూడాలని కోరుతున్నాను తోట్లవల్లూరు, వల్లూరుపాలెం లంక భూములున్నాయి ఆరు లక్షల రూపాయలతో ఎలక్ట్రిసిటి లైను వేశారు అది గుంటూరుకు కూడా పాస్ అవుతుంది 20 ట్రాన్సుఫార్మర్సు అవసరమయితే రెండు ట్రాన్సుఫార్మర్సు బిగించి 15 మంది రయితులకు సప్లయిచేశారు, మిగిలిన 250 కి కనక్షనులు ఇంతవరకూ ఇవ్వలేదు యీ సందర్భంలో విద్యుచ్ఛక్తి మంత్రిగారు బడ్జటులో డబ్బు కేటాయించి పూర్తిచేయవలసి ఉంటుందన్నారు కాబట్టి ఎక్కువ డబ్బు కేటాయించి మూడువేల ఎకరాలు సాగయే యీ స్కీమును పూర్తిచేయాలని కోరుతున్నాను నాగార్జునసాగర్‌కు నిధులు కొరతగా ఉన్నప్ప టికి యీ శ్రీశైలం ప్రాజక్టు పని ఒక క్రానిక్ డిసీజుగా ఉంది అదనపు నిధులు కేంద్రప్రభుత్వం నుంచి సేకరించి యీ శ్రీశైలం ప్రాజక్టుపనికూడా పూర్తి చేయాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను

12-50 p m శ్రీ వసంత నాగేశ్వరరావు — అధ్యక్షా, ఇటీవల కేంద్రమంత్రి శ్రీ కె సి పంతుగారు చేసినటువంటి ప్రకటన నాగార్జునసాగర్ వస్తుందని ఆశించినటువంటి కృష్ణా జిల్లా ప్రజలకు కొంత ఆశాభంగం కలిగించింది పూజ్యులు శ్రీ వెంగళరావుగారు అనేక సందర్భాలలో 1975, 1976 ప్రాంతానికి నందిగామ తాలూకాకు నాగార్జునసాగర్ నదీజలాలు అందిస్తామని చెప్పడం జరిగింది శ్రీ కె సి పంతుగారు ఈ సంవత్సరం కనీసం 10 కోట్ల రూపాయలు ఇస్తామని ప్రకటన చేయకపోగా ఎల్ ఐ సి వారిని కలవమని చెప్పామని సలహా ఇవ్వడం జగ్గయ్యపేట, నందిగామ నియోజక వర్గాల ప్రజలకు కొంత ఆందోళనకరంగా ఉన్నది ఈ నాగార్జునసాగర్ ప్రాజక్టు నీరు కృష్ణా జిల్లాకు ఇవ్వాలన్నప్పుడు ఈ సంవత్సరం 85 వ మైలురాయి వరకు ఎడమ కాలువలో తీసుకొనివచ్చివచ్చే సంవత్సరం పాలేరునుంచి 96 వ మైలువరకు తీసుకొని రావడానికి 10 కోట్ల రూపాయలు అవుతుంది ఈ సంవత్సరం 5 కోట్ల రూపాయలు, వచ్చే సంవత్సరం 5 కోట్ల రూపాయలు ఎడమకాలువ మీద ఖర్చుపెడితే కాని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు జగ్గయ్యపేట, నందిగామ తాలూకాలకు సాగర్ నీళ్లు రావని తెలుస్తుంది ఇప్పటికి 191 కోట్లు ఖర్చు పెట్టినా ఇంకా 86 కోట్లు ఖర్చు పెట్టాలన్నప్పుడు సంవత్సరానికి 5 కోట్లు చొప్పున ఖర్చుపెడితే ఎప్పటికి పూర్తి అవుతుంది

Mr Deputy Speaker —Sri Ch Parasuramanaidu will wind up the discussion

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —ఒక గంట అయినా పొడిగించాలి

(పలువురు సభ్యులు లేచినారు)

అపోజిషనువారు ఎవరూ మాట్లాడలేదు కనీసం ఒక గంట అయినా పొడిగించాలి

Sri C V K Rao —You can use your discretion and extend the time, Sir

Mr Deputy Speaker —There are about 15 names in the list

Sri C V K Rao —There are precedents where the presiding Member had extended the time It is not fair sir that we should be cut out.

Mr Deputy Speaker .—I will extend half-an-hour

Sri G Rajaram —What is the decision Sir ?

Mr Deputy Speaker —Half-an-hour more is given

Smt J Eswaribai —You extend for one hour . We are ready to sit here till 2-30 P M

శ్రీ సి వి కె రావు —డెప్యూటీ స్పీకర్ సర్, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి ఆంధ్ర ప్రజల భవిష్యత్తుకు చాలా ప్రధానమైనటువంటివి ఆంధ్ర ప్రదేశ్ నీటి విషయంలో చాలా సమృద్ధికరమైనటువంటిది ఇక్కడ రెండు ప్రధానమైనటువంటి నదులు గోదావరి, కృష్ణా, అనేక ఉపనదులు ఉన్నటువంటి పరిస్థితులలో ఈ అవకాశాలు అన్ని ఉపయోగించుకోవాలని అంటే ప్రభుత్వమే సగం సగం సమముల

చేయకుండా పూర్తిగా తగినటువంటి ధైర్యస్థైర్యాలతో పని చేయాలని హెచ్చరిస్తున్నాను సుమారు 25 పథకాలలో ఒక పథకం కూడా పూర్తి కాలేదు అందుచేత మనం సిగ్గుపడాలి నాగార్జునసాగర్ పథకాన్ని 1955 వ సంవత్సరంలో ఇప్పుడు ప్రధాన మంత్రిగా ఉన్నటువంటి శ్రీమతి ఇందిరాగాంధీ గారి తండ్రి జవహార్‌లాల్ నెహ్రూగారు ప్రారంభించారు దానికి 1955 లో 283 కోట్ల రూపాయలు అంచనా వేసినా ఇంకా 86 కోట్ల రూపాయలు కావలసి ఉన్నదంటే డబ్బు రీత్యా యీనాడు చాలా లోపం చేస్తున్నది ప్రభుత్వ యంత్రాంగం పాలసీని అమలు పెట్టడం లేదు ఈ సందర్భంలో ఎంత శక్తిని ఉపయోగిస్తున్నాము అనే విషయాన్ని చూడవలసి ఉంటుంది ఈ సందర్భంలో ప్రభుత్వం చాలా లోపాన్ని చేసిందని చెప్పవలసి ఉంటుంది. తుంగభద్ర ఎగువ కాలువ విషయంలో కూడా 21 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టవలసి నటువంటిది ఇంకా 9 కోట్ల పైగా ఖర్చు పెట్టాలి ప్రధానమైనటువంటి పోచంపాడు ప్రాజెక్టు విషయంలో కూడా 116 కోట్ల రూపాయలు అంచనాలో యింకా 42 కోట్లు మనం ఖర్చు పెట్టవలసి ఉంది. ఈ పద్ధతులలో మనం చాలా వెనుకబడి ఉన్నాము కాకతీయ యుగంలో ఉన్నటువంటి పరిస్థితులను, అప్పుడు ఉన్నటువంటి ప్రాజెక్టుల పరిస్థితిని మనం చూస్తే నాగరికమైన ఈ కాలంలో చాలా వెనుకబడి ఉన్నాము ఈ 25 ప్రోజక్టుల విషయంలో మనం చూసుకుంటే సంతృప్తికరంగా లేదని నేను చెప్పవలసి ఉంటుంది 1970 వ సంవత్సరంలో ధవళేశ్వరం ఆనకట్ట దెబ్బ తిన్నది అప్పుడు మిత్రా సంఘం సిఫార్సులు చేసింది ఈ 4 సంవత్సరాలలో కూడా అది పూర్తి చేయలేదు ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణ సంస్థను పెట్టామని, కాంట్రాక్టర్లను కాపాడడానికి పెట్టామని చెబుతున్నారు అది పెద్ద కాన్‌ట్రాక్టర్లకు స్థానం యిచ్చేటటువంటి నిర్మాణ సంస్థ అని నేను అంటున్నాను ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసామని అంటున్నారు ప్రభుత్వ యంత్రాంగం చేత సక్రమంగా పని చేయించాలనే ఉద్దేశ్యం లేకుండా డొంక తిరుగుడు మార్గంలో రిటైర్డు పెర్సన్సుకు, పొలిటీషియన్సుకు అవకాశాలు యిచ్చి ఒక విధమైనటువంటి డ్యూయల్ మేనేజిమెంటును తీసుకొని రావడం సరైనటువంటిది కాదు దీనినిబట్టి చూస్తే ప్రభుత్వం చాలా అసమర్థతతో వ్యవహరిస్తున్నదని చెప్పవలసి ఉంటుంది

ఇక విద్యుచ్ఛక్తి చాలా ప్రధానమైనటువంటిది దేశము పారిశ్రామికంగా, 1-00 p.m.
వ్యవసాయికంగా అభివృద్ధి చెందాలంటే, ఆర్థిక వ్యవస్థ ఉజ్వలంగా ఉండాలంటే విద్యుచ్ఛక్తి సమృద్ధిగా లభింప చేసుకోవడం చాలా అవసరం మరి ఈ సూత్రాన్ని గుర్తించిన మీదట ఎంతవరకు అమలు జరుపుతున్నాము అన్నట్లయితే మొదటి పంచవర్ష ప్రణాళికలో 25 కిలో వాట్సు ఉండేది, ఇప్పుడు అయిదవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభములో 44 కిలో వాట్సు తలసరి మనము ఇస్తున్నాము ఇది కూడ, అఖిలభారత స్థాయిలో 58 కిలో వాట్సు ఉంటే 14 కిలో వాట్సు మనము పడిపోయినాము ఇది చాలా అసంతృప్తిగా ఉంటున్నది పదవుల కోసం ప్రాకులాడే దాంట్లో చూపుతున్నటువంటి శ్రద్ధతో మంత్రులు తమకు ఇచ్చిన పోర్టుఫోలియోలు అవగాహన చేసుకొని పనిచేస్తే, నిజంగా మన దేశములో ఉన్నటువంటి సంపద,

మన ప్రభుత్వ యంత్రాంగములో ఉన్నటువంటి అనుభవాన్ని చక్కగా ఉపయోగ పడితే, ఎంతో లాభము పొందగలుగుతాము జల విద్యుచ్ఛక్తి ఎక్కువ ఖర్చుతో కూడినది థర్మల్ విద్యుచ్ఛక్తి ఖర్చు తక్కువ అటువంటి థర్మల్ విద్యుచ్ఛక్తికి, తక్కువ ఖర్చుతో కూడినటువంటి దానికి ఎక్కువ ఖర్చు పెట్టడం జరుగుతున్నది ఇది పాలకవర్గము కంట్రాక్టర్సును పెంచడం ద్వారా జరుగుతున్నది వాస్తవంగా తమ శక్తిసామర్థ్యాలను ఉపయోగించి దేశాన్ని ముందుకు తీసుకుపోవాలి అనే దృష్టి ఉండాలని చెప్పుతున్నాను నిజంగా 1790 మెగావాట్సు మనకు రావలసి ఉండగా ఇప్పటికి సుమారు మనము సాధించింది 688 మెగావాట్సు 27 సంవత్సరాలలో 688 మెగావాట్సు మనము సాధించింది మరి 1790 మెగావాట్సు సాధించాలంటే ఇంకొక అర్థ శతాబ్దము ఈ పాలకవర్గము ఉంటే తప్ప ఈ సమస్య పరిష్కారము కాదు మనము ఎక్కడ చూచిన ఎలెక్ట్రిసిటీ బోర్డు ఎంత అసమర్థంగా చేస్తున్నదో దానిని చూచి ప్రభుత్వము సిగ్గుపడవలసి యున్నది కనుక అతి త్వరితంగా దేశములో ఉన్నటువంటి సంపదను, సామర్థ్యాన్ని ఉపయోగించుకొని ఈ ప్రధానమైనటువంటి నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలను త్వరగా అమలు చేయాలని హెచ్చరిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీమతి జె ఈశ్వరీబాయి —అధ్యక్షా, ఈ డిమాండ్సుపైన నిన్నటి నుంచి మాట్లాడుతున్నారు ఎంత మాట్లాడినా, చెవిటివాని ముందు శంఖు ఊదినట్లు, అనవసరం అనిపిస్తుంది పరిశ్రమలు నడవాలంటే పవర్ ఎంతో అవసరము, అదే విధంగా అగ్రికల్చర్‌కు పవర్ చాలా అవసరం కాని ఇక్కడ మన ప్రభుత్వానికి మన మినిస్టర్సుకు ఏమీ అవసరం లేదు అగ్రికల్చర్ కొరకు రైతులకు ఎక్కువ విద్యుచ్ఛక్తి ఇవ్వాలి ఇండస్ట్రీసుకు కూడ ఎక్కువగా ఇవ్వాలి అది ఇవ్వనందుకు ఎన్ని ఇండస్ట్రీసు దెబ్బతిని మనకు ఎంత లాస్ వస్తున్నది అనే సంగతి మనము గుర్తించాలి అంతే కాకుండా డీసిల్ ఇంజన్ పంపు సెట్సు కూడ ఎలెక్ట్రిక్ పవర్ మీద ఆధారపడి ఉన్నాయి అటువంటప్పుడు రైతులకు ఈ విద్యుచ్ఛక్తి అందించేటటువంటి పరిస్థితిలో లేము అంటే సిగ్గుచేటు మనకు స్వాతంత్రింవచ్చి 27 సంవత్సరాలైంది ఆంధ్రప్రదేశ్ వచ్చి 18 సంవత్సరాలైంది అయినప్పటికి దీనిని ఏవిధంగా పెంచాలో ఆ విధంగా కృషిచేయడానికి ప్రభుత్వము ఏమీ చేయడంలేదు మన ఫస్ట్ ప్రయింమినిస్టర్ పండిట్ జవహర్లాల్ నెహ్రూగారి టైములో ఆయన ఫస్ట్ ప్రయారిటీ పవర్‌కు ఇవ్వాలని చెప్పినాడు **Great Lenin formulated the first five year plan for the Soviet Union in 1920. Power is the sole of all round development not only in Soviet Russia but the entire world** అంతే కాకుండా, జె వి నరసింగరావుగారు ఉన్నప్పుడు కొత్తగూడెం ప్రాజెక్టు నంబరు 2,72 లో స్టార్టుచేశారు అప్పుడు ఇనాగ్‌రేషన్ ఫంక్షన్ అయింది అది అయి మూడు సంవత్సరాలు అయినాకూడ ఆ విషయంలో ఏమీ చర్యలు తీసుకోవడంలేదు ఎందుకో అర్థంకావడంలేదు మరి సరిన్‌గారు ఆయన పోయేటప్పుడు నేను పోకముందు ఈ కొత్తగూడెం థర్మల్ స్టేషన్ నంబర్ 2 దానిని మొదలుచేసి పోతాను అని చెప్పాడు మరి ఆయనపోయి ఆరు మాసాలు అయినాకూడ ఇంతవరకు అది టేకప్ చేయలేదు మరి ఈ థర్మల్ స్టేషన్ విషయంలో

ఎందుకు వెనుకపడ్డారో మినిస్టర్ గారు తమ రిప్లయిలో చెప్పాలి వోటు ఇచ్చే టటువంటి ప్రజలను మోసముచేయడానికి ఈవిధంగా ఏవేవో ఇనాగురేషన్ ఫంక్షన్సు చేస్తూ ఉంటారు గాని ఆ ఎలక్షన్సు అయిపోయిన తరువాత అవేమీ పట్టించుకోరు. ఎలెక్షన్ టైములో వాళ్లకు ఎలక్ట్రిసిటీ ఇస్తామని అక్కడ పోల్సు తీసుకొచ్చి పడేస్తారు అక్కడక్కడ వైరుకూడ పడేస్తారు కాని ఎలెక్షన్ కాగానే అవన్నీ తీసుకొనవచ్చేస్తారు ముఖ్యంగా ఈ సిటీలో ఎప్పుడుకూడ పవర్ ఫెయిల్ అవుతూఉంటుంది దానికి ఒక టైముఇచ్చి, ఈ టైములో మేము ఇవ్వడానికికాదు అని చెప్పితే బాగుంటుంది ఆ విధంగా కాకుండా వాళ్లకు ఇష్టము వచ్చినప్పుడు పవర్ వస్తుంది, పోతుంది దీనివలన ఇండస్ట్రీస్ అగ్రికల్చర్ ఎంత దెబ్బతింటుందో చెప్పనలవికాదు, వారికి కోర్స్ ఆఫ్ రుపీస్ నష్టం అవడమే కాకుండా గవర్నమెంటుకుకూడ ఆదాయము తగ్గిపోతుంది అనే విషయము గవర్నమెంటు ఆలోచించాలి ఈ సెషన్ మొదలు పెట్టినప్పటినుంచి ఈ విషయము కాల్ అటెన్షన్సు రూపములో గాని, 341 క్రింద గాని ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నప్పటికి, ఎంతోమంది సభ్యులు ఈ విషయంగురించి మాట్లాడినప్పటికి మన ఎలిక్ట్రిసిటీ మినిస్టరు వేగ్ గా సమాధానములు ఇస్తున్నారు నిజంగా దీన్నిగురించి ఏమిచెప్పాలో తెలియకుండా ఉన్నది సినిమాలలో మనకు ఎంటర్ టెయిన్ మెంటు టాక్సు క్రోర్సు ఆఫ్ రుపీస్ వస్తున్నది. అటువంటప్పుడు సెకండ్ షోకు పోయి సినిమానుంచి వస్తూవుంటే స్ట్రీట్ లైట్స్ వుండవు మరి ఆ చీకట్లో ఎవో దొంగతనాలు, స్టాబింగు, డెకాయిటీలు ఇవన్నీకూడ జరుగుతున్నాకూడ, ప్రభుత్వము దీనినిగురించి ఆలోచించడంలేదు ఈ విషయాలు మినిస్టరుగారు శ్రద్ధగా విని వీటన్నిటికి జవాబు ఇవ్వాలని కోరుతున్నాను నేనుకూడ ఏదో అవకాశము దొరకగా ఫారిన్ కంట్రీసుకు పోవడం సంభవించింది అక్కడ ఎక్కడాకూడ ఒక దినముకూడ పవర్ ఫెయిల్ అయింది నేనుచూడలేదు ఇంకా వాళ్లకు కోల్ మైన్స్ లేవు మనదగ్గర బంగారులాంటి కోల్ దొరుకుతుంది తరువాత షెడ్యూల్ కాస్ట్ చేరీసులో వాళ్లందరికి ఎలక్ట్రిసిటీ ఇవ్వాలని గవర్నమెంట్ ఆర్డర్స్ ఉన్నాయి మరి ఎన్ని హరిజన వాడలలో ఇచ్చారో అదికూడ చెప్పాలి ఈ స్లాట్ బిల్డింగ్ క్రిష్ణమూర్తినాయుడుగారు ఏర్పాటుచేస్తామని చెప్పియుండిరి, కాని అదేమీ జరగలేదు మరి ఈవిధంగా మంత్రులు ఎందుకు అబద్ధాలు చెప్పాలో నాకు అర్థంకావడంలేదు

శ్రీ వి కృష్ణమూర్తినాయుడు — అబద్ధాలు అనిచెప్పడం అన్యాయము. నేను ఉంటే చేసిఉండేవాడిని నేను లేనుకదా ?

శ్రీమతి జె ఈశ్వరీబాయి — గవర్నమెంట్ మీటర్స్ రెంటు సంవత్సరాల 1-10 p m తరబడి మా దగ్గరనుండి కలెక్టు చేస్తున్నది హవుసింగు సొసైటీ ఇళ్లు కొంత కాలానికి ఓనర్స్ కు ఇచ్చినట్లు—ఆ మీటర్స్ కూడ వాళ్ళకు ఇవ్వాలని కోరుతున్నాను హుస్సేన్ సాగర్ థర్మల్ స్టేషన్ విషయం చూడాలి ఈ జంట నగరాలకు నీరు సరిగా దొరికేటట్లు చూడాలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యూక్లియర్ పవర్ స్టేషన్, థర్మల్ స్టేషన్ నెక్స్టు ప్లాన్ లో వస్తుందని అన్నారు

దానివిషయంలో కూడ నేను మంత్రిగారిని అడుగుతున్నాను ఇక్కడ కేటాయించిన డబ్బు—తెలంగాణాకు 29 లక్షలు కోస్టల్ ఆంధ్రకు 61 లక్షలు, రాయలసీమకు 60 లక్షలు కేటాయించారు తెలంగాణాలో సర్‌ప్లెసెస్ ఉన్నవి ఆ సర్‌ప్లెసెస్ అంతా ఏమయినవి ? తెలంగాణాకు 28 లక్షలు ఇస్తే ఏమి సరిపోతుంది ? తెలంగాణా వెనుకబడిన ఏరియా అని అందరికి తెలుసు ఒకవైపు ముఖ్యమంత్రిగారు మేము జస్టిస్ చేసాము అంటారు తెలంగాణాకు ఏమి జస్టిస్ చేస్తున్నారు ? తెలంగాణాకు ఎక్కువ కేటాయించాలని చెబుతున్నాను. మా సర్‌ప్లెసెస్ ఉన్నవని చెబుతున్నాను ఒక కోటి రూపాయలు రీజనల్ కమిటీ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు ఇచ్చింది ఆ డబ్బు ఏమిచేశారు ? ఆ కోటి రూపాయలకు వచ్చే వడ్డీతోసహా—ఆ డబ్బు అంతా తెలంగాణా జిల్లాలో ఖర్చు పెట్టాలి, క్లస్టర్ స్కీమ్సు తీసుకొంటాము అన్నారు మంత్రిగారు—లెటర్ వ్రాశామని, ఇంకా జవాబు ఢిల్లీనుంచి రాలేదని అంటున్నారు ఇపుడు సిమెంటు ధర పెరిగిపోతున్నది మన నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టుల ఎస్టిమేట్సు కూడ పెరిగిపోతున్నవి వాటిని త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నాను

శ్రీ ఎం ఓంకార్ —అధ్యక్షా, ఈ ప్రొడక్షన్, యీ టార్గెట్స—వాటి వివరాలలోనికి నేను పోవటంలేదు, మనం యీ నడకలో నడిచినట్లయితే—గొర్రె తోక బెత్తెడు అన్న మాదిరిగా ఉండటంతప్ప అంతకంటే అభివృద్ధి ఏమీ జరగదు వరంగల్ జిల్లాలో ప్రత్యేకమైన పరిస్థితి ఉంది అక్కడ హరిజనులకోసం గ్రాంట్ ఫండ్స క్రింద సి ఐ వెల్స తీశారు సుమారు 200, 300 బావులు ఉన్నవి వాటి ప్రక్కనుంచే—ఒకటి రెండు పోల్స దూరంమీద కరెంటు లైన్ పోయింది వారు ఆ కనక్షన్స ఇవ్వాలని చాలాకాలంనుండి అడుగుతున్నారు ఎస్టిమేట్స ప్రెపేర్ అయినవి సుమారు 8 లక్షల ఖర్చుతో కూడుకొన్నది అది అది వెనువెంటనే చేపట్టాలి వారికి ఇదివరకే మోటార్స కొని ఉంచబడ్డాయి వారు తక్కావి రుణాలక్రింద తీసుకొన్నారు అది వెనువెంటనే చేపట్టాలని మనవిచేస్తున్నాను ఇపుడు యీ మీటర్ అద్దె నెలకు మూడు రూపాయలు చొప్పున తీసుకొంటున్నారు మీటర్ వీరినే కొనుక్కోమనండి లేకపోతే అద్దె వసూలుచేయటం మానివేయండి చాలాచోట్ల లైన్సమాత్రం పోతున్నాయి స్పిల్ ఓవర్ వర్క్సమాత్రం పూర్తిచేయకుండా ఆపేస్తున్నారు. ఎవరు ముందు డబ్బు ఇస్తే వారికి ముందు కనక్షన్ ఇస్తున్నారు లేకపోతే రాజకీయ పలుకుబడి ఉన్న వారికి ఇస్తున్నారు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో రాజకీయ పక్షపాతము, లంచగొండివిధానము చాలా ప్రధానంగా కూర్చున్నది డబ్బు ఇస్తే రెమ్యూనరేటివ్ అవుతుంది డబ్బు ఇవ్వకపోతే రెమ్యూనరేటివ్ కాదు ఒక్క నల్లగొండజిల్లాలో యీ రోజున 15, 20 లక్షల విలువ కలిగిన స్పిల్ ఓవర్ వర్క్స మిగిలివున్నవి టి ఆర్ స్, వి ఎల్ పి, వి ఎ పి పి నార్మల్—యీ నాలుగు రకాల స్కీమ్సక్రింద తీసుకోబడిన వర్క్స వున్నవి ఈ స్పిల్ ఓవర్ వర్క్స పూర్తిచేసే విషయంలో ప్రత్యేక కేంద్రీకరణ మొత్తం రాష్ట్రంలో చూపాలని కోరుతున్నాను ట్రాన్సఫార్మర్స తగలబడితే నెలలతరబడి తీసుకోవటంలేదు ఇదివరకు సి ఇ గారి దృష్టికి తీసుకువచ్చాము ఉదాహరణకు—పుట్టవాక, అనపర్తి, పెదకొండ—

ఇటువంటివి వున్నవి బిల్ కలెక్టర్స్ ఇండ్లకు రాకుండానే డి ఆర్—డోర్ లాక్—అని వ్రాసుకుపోతున్నారు వారు బజార్లలో ఎక్కడో కూర్చుని—డోర్ లాక్ అని వ్రాసుకొని—రెండు నెలలు తర్వాత వచ్చి ఫిక్సెడ్ యూనిట్స్‌కన్నా ఎక్కువ వాడుకొన్నారనే పేరుతో పెనాల్టీస్ వేస్తున్నారు ముఖ్యంగా హాల్లర్స్ ఉపయోగించేవారిని మరీ బాధపెట్టి దోచుకుతింటున్నారు ఈ అక్రమాలు జరగకుండా చూడాలి ఇరిగేషన్ విషయంలో—ఇవి కాంట్రాక్ట్ ఓరియంటెడ్ వర్క్సుగా మిగిలిపోయాయిగాని, ప్రజలకు ఉపయోగపడే వర్క్సుగా లేవు ఎప్పటికప్పుడు—ఎస్టిమేట్స్, రి ఎస్టిమేట్స్, రి ఎస్టిమేట్స్—మళ్లీ రి ఎస్టిమేట్స్—యీ విధంగా వేయటంతప్ప పనులలో నాణ్యత శూన్యం అవుతున్నది పని స్పీడ్ తగ్గుతున్నది నాగార్జునసాగర్, శ్రీశైలం మొదలైన పెద్ద ప్రాజెక్టులు మొదలుకొని చిన్న ప్రాజెక్టులవరకు ఇదే పద్ధతి వర్తిస్తున్నది నాగార్జునసాగర్, పోచంపాడు శ్రీశైలం ప్రాజెక్టులను నేషనల్ ప్రాజెక్టులుగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం పూర్తి చేయాలని కోరుతున్నాను మా ప్రాంతంలో—అడవి ప్రాంతాలలో చాలా మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ సర్వే అయివున్నవి పందికొండులవాగుది—పాకాల డైవర్షన్ స్కీము, మగ్దుమ్ పురం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము, మోరంటి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము—వీటిని గురించి యిదివరకే మెమోరాండం యిచ్చాము వాటి కాపీస్ మీ సమక్షంలో తిరిగి మంత్రిగారికి అందజేస్తున్నాను ప్రభుత్వం దయచేసి వాటిని పూర్తిచేయాలని కోరుతున్నాను.

శ్రీ జి సోమశేఖర్ (హిందూపూర్) —అధ్యక్షా, ఎలక్ట్రిసిటి అండ్ ఇరిగేషన్ బడ్జెట్‌ను నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను మైనర్ ఇరిగేషన్‌కు 7 కోట్ల రూపాయలు మాత్రమే యిచ్చారు అది చాలా తక్కువ వెంటనే సామాన్య రైతులకు వుపయోగపడేటటువంటివి యీ మైనరు ఇరిగేషన్ వర్క్స్, వైట్ ఎలిఫెంట్‌గా ఉన్నటువంటి నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు ఎప్పుడో ఉపయోగానికి వచ్చే ప్రాజెక్టులు, యీరోజు-ఒకటి రెండు నెలలలో పూర్తిఅయి, వెంటనే రైతులకు ఉపయోగపడేటటువంటి, ఇరిగేషన్‌కు పారుదలఅయ్యే చిన్నచిన్న ప్రాజెక్టులు ఎన్నో ఇన్‌వెస్టిగేషన్ అయి ఉన్నప్పటికీ—వాటిని ప్రభుత్వం చేపట్టటంలేదు వాటికి చాలా తక్కువ కేటాయించారు మధ్యతరహా ప్రాజెక్టులకు సంవత్సరానికి 2, 3 కోట్లు ఇస్తే- ఆ డబ్బు మొత్తం అక్కడి స్టాఫ్‌కే సరిపోతున్నది మూడొంతులు స్టాఫ్‌కు, ఒకవంతు మాత్రమే అక్కడ పనికి ఉపయోగపడుతున్నది ఉదాహరణకు శ్రీశైలం ప్రాజెక్టు చూడండి ఇదివరకు 46 కోట్ల ఎస్టిమేట్స్‌తో స్టార్టు చేసింది- యీ 15 సంవత్సరాల తర్వాత- ఇపుడు 126 కోట్లకు ఎస్టిమేషన్ వచ్చింది అది ప్రభుత్వము యొక్క బలహీనతా? ఆ జాప్యం జరగటానికి కారణము మన కేంద్రప్రభుత్వమా? లేక మన రాష్ట్రంలో జరిగిన అలజడులా? మొన్న శ్రీశైలం ప్రాజెక్టు పని 15, 20 రోజులు నిలిపివేశారు. అడ్మినిస్ట్రేటివ్ మేటర్సులో, పి డబ్ల్యు డి సెక్రటరికీ- టెక్నికల్ పీపుల్- ఇంజనీర్స్‌కు సరిపోక, కాంట్రాక్ట్సు విషయంలో వారికి, వారికి అభిప్రాయ భేదం వచ్చి-సుమారు 15 రోజులు పని నిలిపివేశారు ప్రతిరోజు 700 యూనిట్సు కట్టబడే ప్రాజెక్టు- యీ

వర్షాకాలంలో నిలిచిపోతే- దాని పరిణామం ఆరునెలలు అదనంగా తీసుకొంటుంది మొన్న పి డబ్ల్యు డి సెక్రటరీ వచ్చిన తర్వాత— రాజారాం పవర్ మంత్రితో కలిసి వెంటనే పని ప్రారంభింపజేశారు ఇకముందు అట్లా పని నిలిచిపోకుండా సక్రమంగా జరిగితే తప్ప ఇపుడు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానం ప్రకారం జరగదు 40 మంది శాసన సభ్యులు కె సి పంత్‌గారిని కలిసినపుడు- వారు- యీ పంచవర్ష ప్రణాళిక 5 సం లు అయిపోయి, ఆరవ ప్రణాళికలో 2 సం లు అయిన తర్వాత యీ ప్రాజెక్టు పూర్తి కావచ్చును- అనే ధోరణిలో చెబుతుంటే— అది ఇంకా ఎంత ఆలస్యం జరుగుతుందో తెలియటంలేదు ఆ ప్రాజెక్టుకు ఇపుడు 10 కోట్ల రూ లు ఇచ్చారు చాలా సంతోషము, చిన్న చిన్న వనరులు—తెగి పోయిన చెరువులు 147 ఉన్నవి, అవి ఎప్పుడో కృష్ణదేవరాయలకాలంలో కట్టిన చెరువులు. ఆ తెగిపోయిన చెరువులను- మైనర్ ఇరిగేషన్ వర్క్సు క్రింద- ఇంత వరకు కట్టలేదంటే చాలా విచారకరము వెంటనే తెగిపోయిన చెరువులను కట్టే ఏర్పాటుచేయాలి పూడిపోయిన చెరువులలో పూడిక తీయించాలి. ప్రతి చెరువు నిండితే- దానిక్రింద వెయ్యిఎకరాలు సాగుఅయితే—ఇపుడు ఆ చెరువు పూడిపోయి నందువల్ల- ఆ వెయ్యి ఎకరాలు సాగుఅవటం కష్టంగా ఉన్నది ఆ చెరువులపై అజ్మాయిషీ సక్రమంగా లేదు ఆ చెరువులు పి డబ్ల్యు డి వారివి అజ్మాయిషీ రెవిన్యూవారిది ఆ చెరువులపై అజ్మాయిషీ సక్రమంగా లేక రైతులు దెబ్బ తింటున్నారు పంటలు దెబ్బ తింటున్నవి ఆ చెరువులపై అజ్మాయిషీ సక్రమంగా చేయాలి క్లస్టర్ స్కీమ్సు క్రింద పవర్ ప్రాజెక్టులు వెనుకబడిన ప్రాంతాలలో చేకవ్ చేయాలి కొన్ని నియోజకవర్గాలలో 10, 12 గ్రామాలలో చేకవ్ చేయలేదు మన మంత్రిగారు సెంట్రల్ గవర్నమెంటుతో పోట్లాడి వెనుకబడిన ప్రాంతాలలో క్లస్టర్ స్కీమ్సు చేర్చి, వాటిని అభివృద్ధి చేయాలి దీనికి డబ్బు కావాలి డబ్బు మనదగ్గర లేదు నాగార్జునసాగర్ క్రింద 10 లక్షల ఎకరాలు ఉన్నవి ఒక ఎకరానికి 100 రూ లు చొప్పున బెటర్‌మెంట్ వేస్తే 10 కోట్ల- రూ లు వస్తుంది ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన 10 కోట్లు- ఆ 10 కోట్ల మొత్తం 20 కోట్లతో ఆ ప్రాజెక్టును త్వరితంగా నాలుగైదేండ్లలో కంప్లీటు చేయవచ్చును

1-29p m సేల్స్‌టాక్స్ ఇన్‌కంటాక్స్, కోర్టు ఫీ, రిజిస్ట్రేషన్ ఫీజ్ కొంత హెచ్చించి ఈ ప్రాజెక్టులను కంప్లీట్ చేయకపోతే మనం అనుకొన్న కార్యక్రమం త్వరగా జరగవు ఇప్పటికే ధరలు పెరిగిపోతున్నాయి ఈనీళ్లంతా వృధాగా సముద్రానికి వదలివేస్తున్నాము కాబట్టి ఎక్కడికక్కడ చిన్న ప్రాజెక్టులు కట్టి నీటివసతి ఏర్పాటు చేయాలి కదిరి తాలూకాలో 48 లక్షల రూపాయలకు ఒకటి, 54 లక్షల రూపా యలకు ఒకటి ఎస్టిమేట్ వేశారు అవి యింతవరకు **complete** చేయలేదు 55 ఏళ్ళకు అనంతపురం జిల్లా డెజర్టు అవుతుందని చెప్పారు మాకు ఏ ప్రాజెక్టు లేదు చిన్న చిన్న ప్రాజెక్టులు కట్టడానికి ఈరకంగా డబ్బు తీసుకొని ఇమీడియేట్‌గా గవర్నమెంట్ చేకవ్ చేయకపోతే రాయలసీమ దుస్థితికి వస్తుంది చిన్న చిన్న ప్రాజెక్టులు అయినా చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ డి వెంకటేశం —అధ్యక్షా, మైనర్ యిరిగేషన్ గురించి కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను మన చెరువుల స్టాండర్డ్స్ ఎంత ఉన్నాయి? **What is the capacity in the tank 1/4 of the previous capacity**

లేదని ప్రభుత్వానికి తెలుసు రిపేర్స్ చేయిస్తున్నారు చిత్తూరు జిల్లాలో all most all are small tanks ఒక పంట పండాలంటే మూడు సార్లు చెరువు క్రింద వాటర్ వస్తే తప్ప పంట పండే అవకాశం లేదు ఆ చెరువులు రిపేర్ చేసినంత మాత్రాన బాగుపడడం లేదు కాబట్టి ఒక సలహా చేయదలచుకొన్నాను మన రెయిన్ ఫాల్ తక్కువ చెరువులలో స్ప్రింగ్స్ ఉన్నాయి అటువంటి చోట్ల కమ్యూనిటి వెల్స్ పెట్టి పంప్ సెట్స్ ద్వారా నీరు సప్లయిచేసే అవకాశం ఉంటుంది లేకపోతే డీప్ బోర్స్ వేయిస్తే అండర్ గ్రౌండ్ వాటర్ వచ్చేదానికి అవకాశం యున్నది ఆ బోర్స్ ద్వారా 2 అంగుళాల స్లూయిస్ ద్వారా నీరు ఎప్పటికి తీయకుండా వచ్చే అవకాశం యున్నది మామూలుగా మనం ప్రతిఏటా లక్షలరూపాయలు ఖర్చుపెడుతున్నాము మైసూరు స్టేట్‌లో టాంక్ బెడ్ బాక్ సైడ్ నుంచి టర్బింగ్ చేస్తున్నారు ఫ్రంట్ సైడ్ రివెట్ మెంట్ కడుతున్నారు ఇక్కడ మనం యార్డ్ స్టిక్ 15 రూపాయలని రిపేర్ చేస్తున్నాము కాని దీని వల్ల లాభం లేదు ఈ విధంగా అయితే ఒక తూరి రిపేర్ చేశామంటే కొన్ని వందల సంవత్సరాలు అయినా ఆ చెరువు రిపేర్ చేయవలసిన అవసరం లేదు కాబట్టి దీనిని ప్రభుత్వం యోచన చేయవలసిందిగా మనవి చేస్తున్నాను ఇన్వెస్టిగేషన్ అన్నారు ఎప్పుడో కంపోజిట్ మద్రాస్ స్టేట్‌లో యిన్వెస్టిగేషన్ జరిగినాయి కాని పాలారు రివర్ పైన మా జిల్లాలో యింతవరకు టేకప్ చేయ లేదు పాలార్ బేసిన్ రూల్స్ అని అడ్డం పెడుతున్నారు ఇన్వెస్టిగేషన్‌కు పోతే రూల్స్ ఉన్నాయి అంటున్నారు ఆ పాలార్ రివర్ వాటర్‌ను ఎరెస్ట్ చేసేదానికి ఆ రూల్స్‌ను రిలాక్స్ చేయాలని మనవిచేస్తున్నాను సైకిల్ సిస్టమ్ అని పెట్టారు 5 సంవత్సరాల కొక తూరి చెరువులను రిపేర్ చేయాలని, ఇటువంటి బాటిల్ నెక్స్ పెట్టడం ఎందుకు? ఎక్కడ అవసరం ఉన్నదో అక్కడ చేసుకోడానికి అవకాశం ఉండాలి అదికూడ రిలాక్స్ చేయాలని మీ ద్వారా దృష్టికి తీసుకువస్తున్నాను

పవర్, మినిమమ్ గ్యారంటి అని మంత్రిగారు చెప్పారు 69 నుంచి 73 వరకు వేవ్ ఆఫ్ చేశామన్నారు ఎంతమందిరైతులకు రిఫండ్ యిచ్చారు ?వసూలు చేశారు వేవ్ ఆఫ్ చేశామన్నారు నిన్నకూడ స్టేట్ మెంట్‌లో చెప్పారు. అవిధంగా వసూలుచేసిన డబ్బు వాపస్ యిచ్చే అలవాటు ఈ ప్రభుత్వానికి లేదు యిప్పటికైనా ప్రభుత్వం గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను మీటర్ చార్జెస్ విషయం పదే పదే చెపుతున్నాను మీటర్స్ మేమే కొనుక్కుంటాము అంటే ప్రభుత్వం ఒప్పుకోదు కాని వడ్డీపైన వడ్డీ అనే పద్ధతిలో మూడు రూపాయలు నెలకు అని వసూలు చేస్తున్నారు అది పొరపాటు తెప్టు ఆఫ్ ఎనర్జీ అని అంటున్నారు బాక్స్ పోల్‌లో ఉంటుంది రైతుకు సంబంధం లేదు దానిలో పైన సీల్ పోతే తెప్టు ఆఫ్ ఎనర్జీ అని వేలకు వేల రూపాయలు గుంజుతున్నారు మీరు పెట్టే బాక్స్ పోల్‌లో ఉంటాయి రైతు ఎట్లా బాధ్యుడో నాకు అర్థం కావడం లేదు దానిని గురించి ప్రభుత్వం రైతును పీడించవద్దని కోరుతున్నాను అగ్రికల్చర్ కనెక్షన్స్ యివ్వాలంటే 120 రూపాయలు వసూలు చేస్తారు రైతు 120 రూపాయిలు ఎందుకు కట్టాలి బ్యాంక్‌నుంచి అప్పు తేవడం లేదు ప్రభుత్వం

పరిపాలనకు ఆటంకంగా ఉంటుందా అనేది కూడ దూరదృష్టితో ఆలోచించవలసిన అవసరం యున్నది ఎలక్ట్రిసిటి అనుభవం తరువాత, ఈ ఎలక్ట్రిసిటి బోర్డులో ప్రజా ప్రతినిధులు చెప్పినదానిని గాని ప్రభుత్వంలో ఉండేవారు చెప్పిన దానికి ప్రాధాన్యత యివ్వడం లేదా ? వినే అలవాటు ఉన్నట్లు కనిపించడం లేదు ముఖ్యంగా ఈ అటానమస్ బోర్డ్సు అనేవి యిది ఏవో స్వంత రాజ్యం, నవాబు రాజ్యం అనే మనస్తత్వం ఈ బోర్డుసులో, కార్పొరేషన్సులో పెరిగిపోతున్నదని మనవి చేస్తున్నాను ఈ మనస్తత్వం పెరగడం అనేది ప్రజాస్వామికి పరిపాలనకు, వ్యవహారానికి అంత మంచిదికాదు అందువల్ల అటానమస్ బోర్డ్సు, కార్పొరేషన్స్ క్రియేట్ చేసేటప్పుడు దానిమీద పూర్తి అధికారం, పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉండే ఆ శాఖకు సంబంధించిన మంత్రులకు ఉండవలసిన అవసరం ఉన్నదని, దీని దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను ఎలక్ట్రిసిటీ బోర్డు విషయంలో ఒక మాట చెప్పదలుస్తే — మూడు నాలుగు 1 30 p m మాసాలనుంచి ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్ లేరు ఒక చైర్మన్‌ను వేయడానికి ప్రభుత్వం ఎందుకు యింత జాప్యం చేస్తున్నదో నాకు అర్థం కావడం లేదు ఏ సమస్య వచ్చినప్పటికీ కూడా, ఎలక్ట్రిసిటీ బోర్డులో ఉద్యోగులు, వర్కు టు రూల్ సమస్యగాని, యింకే సమస్యగాని, ఎక్స్‌టెన్షన్ స్కీములకు సంబంధించిన సమస్య గాని అన్నీ పెండింగుగానే వున్నాయి గాని ఎలక్ట్రిసిటీ బోర్డులో ఎట్టి చలనమూ లేదు

థర్మల్ పవర్ స్టేషన్ విషయంలో ఒక మాట చెప్పదలచుకున్నాను ఈ థర్మల్ కొత్తగూడెం పవర్ స్టేషన్‌కు బొగ్గు సింగరేణి కాలరీస్ నుంచి బొగ్గు సప్లయ్ చేస్తారు ఉన్న ఎగ్రిమెంటు ప్రకారం సింగరేణి కాలరీస్ నుంచి వాగన్స్ లోనే యీ బొగ్గు సప్లయ్ చేయాలి కాని వాగన్సు ద్వారా బొగ్గు సప్లయ్ చేయడంకాకుండా ఎలక్ట్రిసిటీ బోర్డులో వున్న కొంతమంది అధికారులు వారి స్వలాభాన్ని దృష్టిలో పెట్టుకుని లారీలద్వారా బొగ్గును ట్రాన్స్‌పోర్టు చేసే పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది ఈ లారీలలో బొగ్గు రావడంవల్ల మెషినరీ చెడిపోతున్న దని రిపోర్ట్సు కూడా థర్మల్ పవర్ స్టేషన్‌లో వున్నాయి, వాగన్స్‌ద్వారా వచ్చే బొగ్గు స్క్రీన్ చేసిన తరువాతనే, ఆ సైజువారీ పంపే బొగ్గును థర్మల్ పవర్ స్టేషన్‌లో వుపయోగిస్తేనే ఆ మెషినరీ బాగుంటుందిగాని లారీలద్వారా వచ్చే బొగ్గును వుపయోగించడంవల్ల యీ మెషినరీ దెబ్బతింటుంది ఈ పద్ధతి కొన సాగినట్లయితే మూడు నాలుగు సంవత్సరాలలో థర్మల్ పవర్ స్టేషన్ మెషినరీ పూర్తిగా చెడిపోతుంది అది పనికిరాకుండా పోతుందని కూడా మనవిజేస్తున్నాను దీనితోబాటుగా థర్మల్ పవర్ స్టేషన్, మెషినరీయొక్క మెయిన్‌టెనెన్స్ కూడా ప్రాపర్‌గా లేదు చాలా అశ్రద్ధ జరుగుతున్నది ఇది ఫారిన్ మెషినరీ కాబట్టి యింతమాత్రం అయినా పని చేస్తున్నది కాబట్టి ఎలక్ట్రిసిటీ బోర్డు దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరమున్నది ముఖ్యంగా పవర్ శాఖామంత్రిగారు దీనిపై ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసి వున్నది ఎందుకంటే థర్మల్ పవర్ స్టేషన్ మనకు ప్రాణంలాంటిది అందువల్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మనవిజేస్తున్నాను

శ్రీ సిహెచ్ పరశురామనాయుడు — అధ్యక్షా, మొట్టమొదట ఇరిగేషన్ డిమాండుపై మనవిజేస్తాను ఇది మొత్తం 95 కోట్ల రూపాయలు అయితే, మైనర్ ఇరిగేషన్‌కు మాత్రం 7 కోట్ల చిల్లర 23 కోట్ల మల్టిపర్పస్ రివర్ ప్రాజెక్టుల కొరకు, 64 కోట్లు మిగతావాటికి ప్రభుత్వం ఒక నేషనల్ పాలసీగానే, మొదట చేయవలసిన పనులు మొదట చేయడం లేదు మైనర్ ఇరిగేషన్ పనులు మొట్ట మొదట చేయవలసినవి, కాని వాటిని అశ్రద్ధ చేయడం పరిపాటి అయిపోయింది, అలవాటు అయిపోయింది కొద్ది డబ్బుతో సత్ఫలితాలు వచ్చేవి మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు పెద్ద కట్టడాలు అవసరంలేదు ? అట్టే సిమెంటు అవసరం లేదు, సిమెంటు వచ్చిందాలేదా ? ఏమీ చెయ్యాలి అని వెతుక్కోవలసిన అవసరం లేదు కాని యీ ప్రభుత్వం మాత్రం మైనరు ఇరిగేషన్‌కు యివ్వవలసిన ప్రాధాన్యత యివ్వడం లేదు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, యీ ప్లాన్ పిరియడ్‌లో జైగాంటిక్, విజనరీ ఆలోచనలు ఎక్కువ అయిపోయినవి ప్రపంచ మంతటా కూడా ప్రదర్శించడానికి అవసరమైన స్కీమ్సు తీసుకొచ్చి, అంతర్జాతీయ నాయకులను తీసుకొచ్చి, మా దేశం చాలా ప్రోగ్రెసివ్‌గా వెడుతున్నదని చెప్పు కోవడం ముఖ్యమైపోయిందిగాని, త్వరగా తక్కువ ఖర్చుతో వేగంగా తయారయి ఎక్కువ పంటలు పండటానికి వుపయోగపడే స్కీముల గురించి మాత్రం ఆలోచించడంలేదు 25 ఏళ్లబట్టి పంట తక్కువ ధరలు ఎక్కువ యిదే పరిస్థితి కొనసాగు తున్నది. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా గురించి చెబుతాను మా జిల్లాలో ఎన్నో నీటివనరులు వున్నాయి, ఎన్నో గడ్డలు వున్నాయి బ్రూక్‌లెట్, రివర్ లెట్స్ అనంతంగా వున్నాయి పారుతూనే ఉంటాయి. సముద్రంలోకి నీరు పోవడంతప్ప, వాటిని వుపయోగించుకునేందుకు ప్రయత్నించడం మాత్రం జరగ లేదని మనవిజేస్తున్నాను మంత్రిగారు మా జిల్లావారు అయినప్పటికి, యీ సమస్యపై చిన్నచూపు వున్నదిగాని సరిగ్గా కన్నువిప్పి సహాయం చేయడం మాత్రం కనబడడం లేదు నాగార్జున సాగర్ వంటి తెల్లటి ఏనుగును ఏర్పాటుచేయడం కంటే శ్రీకాకుళం జిల్లాలోను, చిత్తూరు మొదలయిన రాయలసీమ జిల్లాలలో అనేకం చిన్ననీటి వనరులున్నాయి నాకు స్వయంగా తెలిసిన విషయం మనవి జేస్తాను మాకు వరహాలగడ్డ అని పార్వతీపురం మీదనుంచి పారుతుంది చిన్న గడ్డ, 5 లక్షలు ఎస్టిమేషన్, 1952కు పూర్వం నుంచీ నేను ప్రతిపాదిస్తూనే వున్నాను అది ఎప్పుడూ జరగదు ఎప్పుడూ ఏదో ఒక ఆటంకం చెబుతూనే వున్నారు దానివల్ల పది గ్రామాలకు ఎస్యూర్డ్ వాటర్ వస్తుంది ఆనకట్టకట్టి ఆ నీటిని పొలాలకు — ఎర్రనీరు. మేము నిలవనీరు కూడా అడగడం లేదు — రెండుమూడేళ్లనుంచి మా జిల్లానుంచి ఇద్దరు మంత్రులువున్నారు పర్సెంటేజ్ మాకు ఎక్కువే. పదవివుందితప్ప మాకు మరేమిలేదు అందువల్ల యీ లోపాన్ని తీర్చవలసినదిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను అదేవిధంగా జంఝావతి వున్నది దానిని నేను ఉదాహరణగా చెబుతున్నాను జంఝావతి యిన్వెస్టిగేషన్ జరిగింది 22 వేల ఎకరాలకు నీరు పారుతుందని అంచనా వేశారు కోటి 50 వేలు దాని ఎస్టిమేషన్. 20 వేల ఎకరాలకు తక్కువగాకుండా ఎస్యూర్డ్‌గా పారే అవకాశం వున్నదని అన్నారు. అంటే

అంటే ఎకరం ఒక్కంటికి రూ 800లు ఖర్చు, తక్కిన ప్రాజెక్ట్సుకు ఎకరం రూ 1300, 1400లు ఖర్చు ఇటువంటి చిన్న స్కీమ్సు తక్కువ ఖర్చుతో త్వరగా నీరు వస్తుంది, ఎక్కువగా సాగవుతుంది, పంట అధికంగా వస్తుంది అదే విధంగా వంశధార వుంది, పదికోట్లు దాని ఎస్టిమేషన్ మాకు హక్కుతక్కువగా వుంది ముఖ్యమంత్రిగారు యీ ఏడాది దీనిక్రింద 80 లక్షలు అన్నారు 80 లక్షలంటే లెక్కా, జమా ? పదికోట్లతో కొన్ని లక్షల ఎకరాలు రెండేళ్ళలో పంటకువచ్చే పరిస్థితి వుంటే దీనిని యీ విధంగా నెగ్లెక్ట్ చేయడం అన్యాయం 50 కోట్లు, వందకోట్లు 20 ఏళ్ళకు వచ్చేవాటికి చేస్తారు తప్ప అత్యావసరమైన వాటిని నెగ్లెక్ట్ చేస్తున్నారు ఈ విధమైన తలక్రిందుల పని చాలా కాలంగా జరుగుతున్నది వెంగళరావుగారు ప్రాక్టికల్ మాన్ డైనమిక్ పర్సన్ నాకు లావుగా చెప్పడానికి అవకాశం చాలదు నా నియోజక వర్గంనుంచి, 1.40 p m
మా తాలూకా నుంచి 25 మంది కిసాన్సు డెలిగేషనుమీద యిక్కడకు వచ్చి వున్నారని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను ప్రభుత్వానికి మా జిల్లామీద దృష్టి వున్నదా లేదా అని మొరపెట్టుకోడానికి వచ్చారు ఇదివరకు గోపాల నాయుడుగారు, చిత్తూరువారు ఉండేవారు ఆయనకు యీ కొన కనబడేది కాదు మైనరు యిరిగేషను మా జిల్లాకువున్న యిద్దరు మంత్రులలో ఎవరికైనా ముఖ్యమంత్రిగారు అప్పజెప్పితే — కొంచెం యీ లోపం తీర్చడానికి అవకాశం ఉంటుంది అందరూ కలిసి యీ చిన్న నీటి వనరులను పెంపు చేయాలి మా తాలూకాలో రెండువేల చెరువులు ఉన్నాయి జిల్లా మొత్తం మీద చూస్తే 13 వేల చెరువులు వున్నాయి చిరకాలం నుంచీ — పెద్ద ఇరిగేషను స్కీములు రాకపూర్వం—రాయలసీమలోనూ, తెలంగాణాలోనూకూడ చెరువుల మీదనే ఆధారపడి వ్యవసాయం చేసి తిండిగింజలు పండించే విధానం ఉన్నది జమీందారీ కాలంలో వుండే చెరువులు రానురాను పూడుకు పోయాయి అవి మెట్ట అయిపోయి ఉపయోగం లేకుండా పోయాయి మొత్తం 13 వేల చెరువులుంటే 25 ఏండ్ల స్వాతంత్ర్య కాలంలో వేయి చెరువులకు రెస్టొరేషను జరిగింది 25 ఏండ్ల కాలంలో వేయి చెరువుల రెస్టొరేషను జరిగితే 13 వేలకు 13×25 - 325 సంవత్సరాలు పట్టుతుంది ఇంతకాలంలో యీ ప్రభుత్వంవారు పూర్తి చేస్తారా అనేది కూడా అరుదుగా కనిపిస్తున్నది

శ్రీ టి ఎన్ అనసూయమ్మ (తంబళ్లపల్లి) —కాంగ్రెసు ప్రభుత్వం అన్ని సంవత్సరాలూ ఉంటుంది లెండి

శ్రీ సిహెచ్ పరశురామనాయుడు —కాంగ్రెసు ప్రభుత్వం అని నేను అనలేదు నేను అప్లికేషనుకూడా పెట్టినవాడను నేను విమర్శించ లేదు ప్రభుత్వంవారు అటు చిత్తూరు వైపు, యిటు మా జిల్లా వైపు కూడా చూడాలని నేను చెబుతున్నాను మీడియం స్కీమ్సుకు కూడా — వంశధారకు ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టితే ఫలితం వచ్చేది పోచంపాడుకు 14 కోట్లు యిస్తామన్నారు దానికి కొంచెం ఎక్కువ చేసి యీ స్కీము పూర్తి చేస్తే తొందరగా ఫలితం వస్తుంది ఇరిగేషను స్కీములు వేయడంలో డిఫెక్టు ఏమిటంటే—ఉన్నడబ్బును అన్నిటికీ పంచడం, పరశురామనాయుడు అడుగుతున్నాడని అర్ధ రూపాయి,

రంగదాసుగారడుగుతున్నారని పావలా, యింకొకరికి రెండణాలు—యిట్లా చాలీ చాలకుండా పంచడంవల్ల ఏది జరగకుండా సంవత్సరాలకొలదీ, తరాల కొలదీ ఆ స్కీములు పూర్తి కాకుండా వుండిపోవడం జరుగుతున్నది నీరు పారదు, వడ్డీ పెరుగుతుంది, అప్పులు పెరుగుతాయి తరువాత డెట్ రిడంప్షన్ కోసం రెవిన్యూ వినియోగపడుతుంది ఈ పద్ధతి మాని ఇరిగేషను స్కీములు తొందరగా జరిగేటట్లు చూడవలసినదని కోరుతున్నాను ఇరిగేషను గురించి నేను మరొక విషయం మనవి చేస్తున్నాను డ్రౌటు గురించి ప్రతి సంవత్సరమూ 10 కోట్లు 25 కోట్లు ఉపయోగిస్తున్నాము కాని డ్రౌటు యిన్సూరెన్సు లేదు అండర్ గ్రౌండ్ వాటర్ పూర్తిగా ఎక్స్‌ప్లాయిట్ చేయాలి వర్షం ఫెయిలయినా సరే క్రిందినుంచి నీరు తీసుకొనేటట్లుండాలి బోర్ వెల్సు ఫిల్టర్ వెల్సు, రిగ్సు కావాలి 25 సంవత్సరాల స్వతంత్ర పరిపాలనా కాలంలో క్రిందటి సంవత్సరం మంత్రి మానిక్‌రావుగారు యీ అసెంబ్లీ దగ్గరనే రిగ్స్ తెప్పించి డిమాన్‌స్ట్రేషన్ చేయించారు ఈ నాటికి కూడ రిగ్సును ఇంపోర్టు చేసుకొనే స్థితి ఉన్నదా అంటే మరి ప్రభుత్వంవారు తల వంచాలో, ఎత్తాలో వారే నిర్ణయించుకోవాలని మనవి చేస్తున్నాను అగ్రికల్చరల్ ఇంప్లిమెంట్సు, బోర్ వెల్సు వగైరాలు అనంతంగా తెంపు లేకుండా ఎక్కడికక్కడ వుంటే అవకాశం కలిగించాలని కోరుతూ ఇరిగేషను వద్దు విడిచిపెట్టి ఎలక్ట్రిసిటీ కోసం మరొక 5 నిముషాలు తీసుకుంటాను

మిస్టర్ స్పీకర్ —మీ కిచ్చిన టైము అయిపోయింది

శ్రీ సి హెచ్ పరశురామనాయుడు — నాది వైండింగ్ చేసే ఉపన్యాసం మరొక 5 నిముషాలివ్వాలని కోరుతున్నాను ఎలక్ట్రిసిటీ ముఖ్యమైనది

శ్రీమతి టి ఎన్ అనసూయమ్మ — అధ్యక్షా, చీకటి పరశురామనాయుడుగారిని వెలుగుమీద మాట్లాడనీయండి

శ్రీ సి హెచ్ పరశురామనాయుడు —ఎలక్ట్రిసిటీ గురించి పాలసీ స్టేటుమెంటుగా మనవిచేస్తాను మన పవర్ మంత్రిగారికి వున్న పవర్ ఎంత అంటే హార్ మెజస్టీస్ ది క్వీన్ ఆఫ్ ఇంగ్లండు—ఆమె భర్తకు ఎంతవరకు వున్నదో అంత పవరు వున్నది మన విద్యుచ్ఛక్తి మంత్రిగారికి ఎందుకు యీ మాదిరి డిజగ్నేషను పెట్టారో నాకు బోధపడడంలేదు ఎలక్ట్రిసిటీబోర్డుకు ఆఫీసర్సు వున్నారు స్టేటుకు సబార్డినేట్సు కాబట్టి ఇండైరెక్టుగా ఇన్‌ఫ్లుయన్స్ చేసి వ్యవహారం చేయడం తప్ప ఏమీ లేదు వారు ఎలక్ట్రిసిటీ మంత్రిగారికి వ్రాశారు — నీవు అట్టే ఇంటర్‌ఫియర్ అయితే ఒప్పము అని అయితే అసెంబ్లీలో ఆన్సరు చేస్తాననే సందు ద్వారా ఎస్సర్ట్ చేసుకోవడంకోసం ప్రయత్నం చేయడం తప్ప యీ మంత్రిగారి ఊసు ఎక్కడా కనపడదు, ప్రభుత్వం ఊసుకూడా ఎక్కడా కనపడదు ఈ పాలసీలో మార్పు రావాలి ఎలక్ట్రిసిటీబోర్డువారు యిండిపెండెంట్, అటానమస్ ఆర్గనైజేషన్ క్రింద ఎవరి లక్ష్యం లేకుండా కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్ వలె ఇష్టం వచ్చినట్లు జేస్తున్నారు యాన్యువల్ మినిమం ఛార్జస్ గురించి మిత్రులు చెప్పారు, దీనిని గురించి ఎగ్రిమెంటులో ఉన్నది మా ఇష్టం వచ్చినప్పుడు మీతో సంబంధం లేకుండా, కాంట్రాక్టుతో సంబంధం లేకుండా

ఆర్బిట్రరీగా మాకు తోచినట్లు రేట్లు పెంచుతాము మా జీతాలు ఎక్కువచేస్తాము, మేము మాత్రం యీ కరెంటు దొంగతనం జరగనిస్తాము, లానెస్ - లీకేజెస్ జరగనిస్తాము, మా దగ్గర ఎఫిషియన్సీ లేకపోయినా అందుగురించి అడగడానికి వీలు లేదు, మాది అటానమస్ బాడీ కాబట్టి మాకు ఆ విధమైన స్వరాజ్యం ఇచ్చారు అనే విధంగా వారు చెబుతున్నారు పాలసీ మార్పు తెచ్చి, చట్టాన్ని సవరించుకొని గవర్నమెంటు-మంత్రిగారు ఎస్సర్ట్ చేసుకొనే విధంగా ఉండాలి దీనిని పూర్తిగా గవర్నమెంటు డిపార్టుమెంటుగా చేయాలని కోరుతున్నాను యాన్యువల్ మినిమం ఛార్జస్ సంగతి వున్నది కరెంటు డిస్‌కనెక్టు చేశారు — ఆనాటి ఎగ్రిమెంటు పోయింది రెండు డిసిషన్సు ఉన్నాయి బోర్డువారు ఒక లా చేశామన్నారు 69 తరువాత మేము మళ్ళా ఒక లా చేస్తున్నామన్నారు హైకోర్టు బెంచి డిసిషను ఉన్నది-కరెంటు డిస్‌కనెక్టు చేసినప్పుడే ఎగ్రిమెంట్సు కాన్సిల్ అయ్యాయని తీర్పు ఇస్తే వీరెవ్వరు రీకనెక్టు చేయడానికి ? ఆ పని లెజిస్లేచరు చేయాలి

Let the department be made a useful one and let the Minister be made useful to the department In spite of two decisions, they arrogate to themselves the power of Legislature in missing a certain thing First of all tame this Board to bring under the control of the Government We are here either to quarrel or request the Government for so many remedies With these few words, I take leave

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు — అధ్యక్షా, దాదాపు 29 మంది 1-50 p.m. మాట్లాడారు చాలా విషయాలు, మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి చెప్పడమే కాకుండా యితర విషయాలపై చాలా సూచనలు చేసారు నాకు యింకా టైం యిస్తే ఎక్కువగా విషయాలపై చెప్పడానికి అవకాశం ఉంది కాని ముఖ్యమైన విషయాలపై మనవి చేస్తాను మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలని చాలా మంది సభ్యులు చెప్పారు ఎప్పటినుంచో స్పిలోవర్ అయిన మైనర్ ఇరిగేషన్ పనులుండి పోయినాయి, వాటిని పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని సూచించారు స్పిలోవర్ మైనర్ ఇరిగేషన్ వర్క్సు 750 ఉన్నాయి వాటికి మొత్తం కావలసిన డబ్బు 10 75 కోట్ల రూపాయిలు , ఇప్పటి ధరలను బట్టి, ఈ సంవత్సరం, అనగా 1974-75 లో 475 స్కీములు పూర్తి కావడానికి అవకాశం ఉంది. అందువల్ల 128 వేల ఎకరాలకు ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ అవుతుంది ముఖ్యమంత్రిగారు జిల్లాల వారీగా పెట్టిన సమావేశాలలో కాని ఇతరత్రా చెప్పిన సందర్భాలలో కాని ఒకటి సువిదితమైనది మూడు సంవత్సరాలలో స్పిలోవర్ వర్క్సు పూర్తి చేయాలని దీనిపై ఒక నిర్ణయం తీసుకోడం జరిగింది కన్సల్టేటివ్ కమిటీలో ఒక నిర్ణయం తీసుకోడం జరిగింది 7 సంవత్సరాలు పైగా స్పిలోవర్ అయిన వాటిని టాప్ ప్రయారటీ యిచ్చి పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఉంది భగవంతుడు అనుకూలిస్తే, మూడు సీజన్స్‌లో స్పిలోవర్ మైనర్ ఇరిగేషన్ వర్క్సు పూర్తి చేయాలని ప్రభుత్వానికి సంకల్పం ఉంది చేస్తామనే ఆశ కూడా ఉంది పాలసీ స్టేటుమెంటులో ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పరేషన్ గురించి

చెప్పడం జరిగింది తద్వారా ఈ వర్క్సు ఎగ్జిక్యూట్ చేయాలని ఆశయం వీటి ద్వారా లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్సు తీసుకోడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను ఎక్సు జమీందారీ చెరువులు 10 వేలున్నాయి వీటినన్నింటిని స్టాండర్డ్సు బట్టి రిస్టోర్ చేయాలంటే 25 కోట్ల రూపాయిలు కావాలి 25 కోట్ల రూపాయిలు ఖర్చు చేసి 10 వేల చెరువులు మరమ్మత్తు చేయాలంటే సాధ్యమయ్యే పని కాదు తొందరగానే ఒక ఫేజ్డు ప్రోగ్రాం వేసుకొని పూర్తి చేసే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ —ఎందుకు సాధ్యం కాదు ?

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు —ఇంటరప్ట్ చేస్తే టైం పోతుంది

మిస్టర్ స్పీకర్ — మీరు అటు తిరుగవద్దు, చెబుతూ పొండి

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు — మేజర్, మీడియం స్కీములు విషయంలో చాలామంది చాలా విషయాలు చెప్పారు ప్రప్రథమంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ కూడా ఈ విషయంలో మనవి చేసాను ఇప్పటికే దీనిపై 191 కోట్లు ఖర్చు అయినది ఈ పనిని పూర్తి చేయడానికి 280 కోట్లు కావలసి ఉంటుంది అనుకున్నాం ఇప్పటి లెక్కలను బట్టి చూస్తే 280 కోట్లు పైగానే కావలసి ఉంటుంది ఈ టెంపో కంటిన్యూ చేయడానికి 5 కోట్లు కాకుండా యింకా కేంద్ర ప్రభుత్వం నుంచి 10 కోట్లు వస్తాయని ప్రభుత్వానికి ఆశ ఉంది ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత ఇంకా దీనిపై అనుమానాలుండవలసిన పని లేదని మనవి చేస్తున్నాను మొత్తం 15 కోట్లు రూపాయిలు ఈ సంవత్సరం ఖర్చు చేస్తే ఒక లక్ష ఎకరాలకు పైగా ఎడిషనల్ యాకరేజి వస్తుంది ఇదే టెంపోను ఐదు సంవత్సరాలు కంటిన్యూ చేసి నాగార్జునసాగర్ పని పూర్తి చేయాలని మేము అనుకుంటున్నాం పోచంపాడు విషయంలో ప్రపంచ బ్యాంకు సహాయం ఉంది కనుక ఈ రకమైన యిబ్బంది లేదు గోదావరి బరాజికి ప్రపంచ బ్యాంకు ఛైర్మెన్ మెక్‌నమారాగారితో మాట్లాడడం జరిగింది ఆ సంప్రదింపులు జరిగిన సందర్భంలో నేను కూడా అక్కడే ఉన్నాను ఢిల్లీ వెళ్ళి ఇరిగేషన్, పవర్ మంత్రిగారితోను ఇతర అధికారులతోను సంప్రదించిన తరువాత ప్రపంచ బ్యాంకునుంచి సహాయం వస్తుందనే ఆశ ఉంది నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయవచ్చుననే విశ్వాసం కూడా ఉంది వంశధార విషయమై పరశురామనాయుడుగారు మాట్లాడారు 80 లక్షల రూపాయిలు కేటాయింపు చాలదని అన్నారు ఇప్పుడున్న అంచనాల ప్రకారం ఈ సంవత్సరం టెంపో తీసుకురావాలంటే మరొక 70-80 లక్షలు కావాలని అధికారులు కూడా కోరడం జరిగింది. దీనిని కూడా పరిశీలన చేస్తున్నాం కేంద్ర ప్రభుత్వం అదనంగా ఇస్తున్న సహాయంలో కొంత డైవర్టు చేయడానికి అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రిగారు శ్రీకాకుళం జిల్లా శాసన సభ్యుల సమావేశంలో చెప్పడం జరిగింది అది వాగ్దానం కాకపోయినా, 80 లక్షలు పైగా ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను మొత్తం మేజర్, మీడియం స్కీములు నాగార్జునసాగర్ తప్ప మిగతావి 8 ఉన్నాయి

వంశధార, గోదావరి బరాజి, సోమశిల ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ఇంప్రూవ్ మెంట్ మినహాయించినట్లయితే మిగతావి ఆల్మోస్టు ఆల్ కంప్లీట్ అవుతున్నాయి కొద్ది మొత్తాలతో పూర్తి కానున్నాయి, ఇటువంటివి ఎన్ని ఉన్నాయో పాలసీ స్టేటుమెంటులో ఇచ్చి ఉన్నాం మీడియం స్కీములు ఇన్‌కంప్లీటుగా ఉన్న 18 లో 9 పూర్తి ఐనవి. వాటిలో కొద్ది మొత్తాలతో 6 ఈ సంవత్సరం పూర్తి అవుతాయి 1975 లో మరొకటి పూర్తి అవుతుంది 1976 లో మిగిలిన రెండూ పూర్తి అవుతాయి వీటిపై విడివిడిగా చెప్పడానికి టైంలేదు ఇప్పుడే పరశురామ నాయుడుగారు మీడియం స్కీములు విషయంలో క్రొత్తవి ఎక్కడ తీసుకుంటామనే ప్రశ్న వచ్చి నప్పుడు. ఐదవ ప్రణాళికలో 12 1/2 కోట్లు మీడియం స్కీముల క్రింద ఖర్చు చేయ డానికి అవకాశం ఉందని చెబుతున్నాను. తెలంగాణాలో 5 కోట్లు, రాయల సీమలో 5 కోట్లు, మిగతా రెండున్నర కోట్లు సర్కారు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలకు ట్రైబల్ ప్రాంతాలలోను ఖర్చు చేయడానికి అవకాశం ఉంది జంఝావటి, రైవాడ ప్రాజెక్టులు గురించి చెప్పారు ఇటువంటి స్కీములను, వెనుక బడిన ప్రాంతాలలోను ట్రైబల్ ప్రాంతాలలోను ఈ సంవత్సరం కాని వచ్చే సంవ త్సరం కాని తీసుకుని డిటైల్డ్ ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసినట్లయితే ప్రారంభించడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను కంట్రాక్టులకు సంబంధించి ఒక కార్పొ రేషన్ ప్రారంభించాం అని పాలసీ స్టేటుమెంటులో చెప్పాను ఈ కార్పొరేషన్ స్వంతంగా వర్క్సు ఎగ్జిక్యూట్ చేయడమేకాక ఇతర కంట్రాక్టర్లతో కంప్లీట్ చేయాలనేది కూడా ఆశయంగా ఉంది క్రమక్రమ ఈ కార్పొరేషన్ వర్క్సు చేయ డమేకాక ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ కూడా పెంచుతుందని మనవిచేస్తున్నాను నందిగామకు నాగార్జునసాగరు నీరు వచ్చే విషయంపై చాలా మంది సభ్యులు అడిగారు వచ్చే సంవత్సరం ఎంతవరకు వస్తుందో పాలసీ స్టేటుమెంటులో మనవి చేసాను నందిగామ విషయంలో ఇబ్బందిపడవలసిన పనిలేదు ఈ విధంగా మేజరు, మీడియం, మైనర్ వర్క్సు అన్నింటిని మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలనే సంకల్పం ఉందని మనవిచేస్తూ సభ్యులు చెప్పిన విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని శ్రద్ధ తీసుకుని వారు అనుకున్న మేరకు కృషి చేస్తామని మనవిచేస్తూ ఈ డిమాండును పాస్ చేయాలని కోరుతున్నాను

శ్రీ పి జనార్ధనరెడ్డి —నాగార్జున సాగర్‌లో ఇదివరకు చీఫ్ ఇంజనీర్ గోపాలరావుగారు చెప్పిన స్కీము 2-00 p m

శ్రీ జె వెంగళరావు —అసలు కాలువ త్రవ్వడానికి డబ్బు లేకుండా ఉంటే దానికి ఎక్కడనుంచి వస్తుంది?

శ్రీ జి రాజారాం —అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రప్రథమంగా విద్యు చ్ఛక్తి ఉత్పత్తి విషయం గాని సరఫరా విషయం గాని చక్కని సూచనలు చేయ డమే కాకుండా శ్రద్ధతో దీనిని ముందుకు తీసుకుని వెళ్లాలని చెప్పిన అభిప్రాయానికి ముందుగా వ్యక్తిగతంగా కృతజ్ఞతలు చెబుతున్నాను వాస్తవంగా ఈ నాడు దేశం అభివృద్ధి ఏ రంగంలో గాని విద్యుచ్ఛక్తిపైన ఆధారపడి ఉందనేది నిర్వివా దాంశం, అందులో సందేహం లేదు అందుకొఱకు ఆంధ్ర ప్రదేశ్ మొట్టమొదటిలో

విద్యుచ్ఛక్తి రంగంలో వెనుకబడినా అనేక కార్యక్రమాలు చురుకుగా తలపెట్టి యితర రాష్ట్రాలతో సమానంగా రావడానికి ప్రయత్నం చేసుకున్నాం ఉదాహరణకు ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిననాడు 360 గ్రామాలు విద్యుదీకరణ జరిగింది ఈ నాడు 10,453 గ్రామాలకు విద్యుచ్ఛక్తి యివ్వడం జరిగింది అనేది కొద్దిగా ఆలోచించవలసిన విషయం ఈ నాడు మళ్లా వచ్చే సంవత్సరం కూడా 400 గ్రామాలు తీసుకువస్తున్నాం కాని 4 వ ప్లానులో కొద్దిగా డబ్బు లేనికారణం వల్ల రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కొద్దిగా చురుకుగా జరగక పోవచ్చు ఈ సంవత్సరం రెండు విధాల యిబ్బంది ఉంది జనరేషను లేదు జనరేషను పెంచేవరకు గ్రామాలకు వెళ్ళినట్లయితే సప్లయి సరిగా ఉండదు లో వోల్టేజి సమస్యలు ఉత్పన్నమై మోటార్సు కాలిపోతున్నాయంటారు అధికంగా ఉత్పత్తి పెంచాలని ప్రాజెక్ట్సు నిర్మాణంలో ఉన్నాయి 5 వ పంచవర్ష ప్రణాళికలో ఈ ప్రాజెక్ట్సు తొందరగా షెడ్యూలుకంటె ముందుగా నిర్మాణం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాం 5 వ పంచవర్ష ప్రణాళికలో కొత్తగూడెం థర్మల్ స్టేషను థర్డ్ స్టేజి, లోయరు సీలేరు ఫస్టు స్టేజి, శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ఫస్టు స్టేజి, కొత్తగూడెం థర్మల్ స్టేషను ఫోర్తు స్టేజి, విజయవాడ థర్మల్ స్కీము ఫస్టు స్టేజి యివన్నీ కూడ నాగార్జున సాగర్ కూడా చేర్చబడ్డాయి అందుకొరకు యివన్నీ కూడా షెడ్యూలు ప్రకారం లోయరు సీలేరు, శ్రీశైలం కొత్తగూడెం, వీటికి ఎంతడబ్బు కావాలో అంత కేటాయించబడి నిర్మాణంలో డబ్బు యిబ్బంది ఉండదు ఈ ప్రకారం పోయినట్లయితే 1974–75 లో కొత్తగూడెం యొక్క యూనిట్స్ బిఫోర్ డిసెంబరు రావడానికి అవకాశంఉంది దానివల్ల 220 మెగావాట్సు కెపాసిటి పెరిగింది 1975–76 లో యింకో 200 మెగావాట్సు పెరుగుతుంది లోయరు సీలేరువల్ల 1976-77 లో 200 మెగావాట్స్ 1977-78లో 300 మెగావాట్సు, 1978–79లో 340 మెగావాట్సు, ఈప్రకారంగా 5 పంచవర్షప్రణాళిక పూర్తయేసరికి అదనంగా 1790 మెగావాట్సు యిన్‌స్టాల్డ్ కెపాసిటీ పెరుగుతుంది అందుకొరకు జనరేషను మీద ఏ మాత్రం జాప్యం లేకుండా రాష్ట్రప్రభుత్వం అన్నితీరుల డబ్బు యిస్తూ ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి తొందరపడుతున్నాం క్రయిసిస్ గురించి చెప్పారు ఈ నాడు మన రాష్ట్రం లోనే కాదు దేశం మొత్తంమీద విద్యుచ్ఛక్తి కొఱత ఉంది అయినప్పటికి అన్ని రాష్ట్రాలకంటె ఈ నాడు ఆంధ్రప్రదేశ్ కొద్దిగా మెరుగ్గా ఉందంటే ఎవరూ సందేహపడకూడదు, ఆశ్చర్యపడకూడదు కొంత సంతోషించవలసిన విషయం గౌరవసభ్యులు పక్క రాష్ట్రాలకు ఈ మధ్య వెళ్ళిచూస్తే అనుభవించే ఉంటారు అక్కడ ఎటువంటి పరిస్థితులున్నాయో, దానికి కారణం అధ్యక్షా ప్రప్రథమంగా ఈ సభద్వారా పవరు ప్రాజెక్ట్సు జనరేషను దగ్గర పనిచేస్తున్న ఇంజనీర్సు వర్కర్సు వీరందరు బాధ్యులు, వీరందరిని అభినందిస్తున్నాను ఎందు కంటె ఈ రాష్ట్రంలో యిన్‌స్టాల్ కెపాసిటీలో 80 % జనరేటు చేస్తున్నారు అది వేరే రాష్ట్రాలలో లేదు అందుకొరకు ఈ నాడు మనం మెరుగుదశలో ఉన్నాం రూరల్ ఎలక్ట్రిఫికేషను కావాలని అందరు గౌరవసభ్యులు కోరుతూనే ఉంటారు ఇదివరకు మనవిచేశాను మెయింటినెన్సు, లైను లాసెస్, సిస్టం యింప్రూవ్‌మెంటు విషయం పదే పదే చెప్పాను. 220 మెగావాట్సు 182

మెగావాట్సు సబ్‌స్టేషన్సు రాష్ట్రం మొత్తంమీద లైను లాసెస్‌ను తగ్గించడానికి సిస్టం యింప్రూవ్ చేయడానికి 50 కోట్లు రూపాయల విలువగల స్కీములను రూరల్ ఎలక్ట్రిఫికేషను కార్పొరేషన్‌కు పంపడం జరిగింది వారి శాంక్షను అవైట్ చేస్తున్నాం శాంక్షను అయితే ఈ కార్యక్రమం చాలా చురుకుగా జరిగి లైను లాసెస్ తప్పించుకోవడమే కాకుండా సప్లయి పాయింటులో వస్తున్న యిబ్బందులు పవరు ఫెయిల్యూర్సు డిస్టర్బెన్సెస్ చాలవరకు దూరం కావడానికి అవకాశం వస్తుంది ఇంక రెండు మూడు విషయాలు మనవిచేస్తాను యాన్యువల్ మినిమం గ్యారంటీ విషయం పదే పదే అంటున్నారు మన రాష్ట్రంలోనే కాదు అన్ని రాష్ట్రాలలోను అవసరం డబ్బు ఖర్చు పెట్టినప్పుడు ఒక స్కీము రెమ్యూనరేటివ్ కావడానికి మినిమం గ్యారంటీ లేకుండా యిది సాధ్యం కాదు ఎంత డబ్బు ఈ గ్రామాలలో స్కీములకు ఖర్చు పెడుతున్నామో వాటిమీద పన్నెండున్నర శాతము రావాలి అని యాన్యువల్ మినిమం గ్యారంటీ పెట్టారు అయినప్పటికి వర్కింగులో చూస్తే 7% కూడా రావడం లేదు వరల్డ్ బ్యాంకుకి మా కమిట్‌మెంట్సు ఉన్నాయి చెల్లించవలసిన అవసరం ఉంటుంది అందుచేత అన్ని రాష్ట్రాలలో యాన్యువల్ మినిమం గ్యారంటీ ఉంది, దానిని తొలగించాలంటే అది సాధ్యం అయ్యే పని కాదు తొలగిస్తే అనేక చిక్కులకు దారి తీస్తుంది అప్పుడప్పుడు అనావృష్టివల్లనో నేచురల్ కెలామిటీస్ వల్లనో రైతులకు యిబ్బందులు ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రివిన్యూ శిస్తు రెమిషను యిచ్చినప్పుడు ఎలక్ట్రిసిటీ బోర్డు తప్పనిసరిగా యిస్తుంది ఈనాడు కొరత ఉంది ఈ కొరతవల్ల మినిమం సప్లయి చేయడం లేదు కాబట్టి యాన్యువల్ మినిమం గ్యారంటీ తగ్గించాలని చాలా రిప్రజెంటేషన్సు వచ్చినవి బోర్డు దానిపైన ఆలోచిస్తున్నారు తొందరగానే ఏదో ఒక నిర్ణయం తీసుకుంటారు ఇవ్వని వారిని యిబ్బంది పెట్టి తీసుకోవాలనే దృక్పథం లేదు విద్యుచ్ఛక్తి బోర్డు 1968–69 లో కాని 70–71 లో కాని యాన్యువల్ మినిమం గ్యారంటీని వెయివ్ చేయడం జరిగింది అగ్రికల్చరల్ రేట్సు 12 నుంచి 16 పైసలకు పెంచారన్నారు దేశంలో ఎక్కడచూచినాగాని మనకంటె తక్కువ లేదు ముందుగానే ఉన్నారు ఎక్కడైతే హైడల్ పవరు ఉందో చాలా చౌకగా ఉంటుంది, తమిళనాడు, కేరళలో 11–12 పైసలకు యిస్తున్నారు ప్రత్యేకంగా మన రాష్ట్రంలో 60 per cent of power is generated in this way, which costs very much ఇవ్వాళ, రేపు బొగ్గు, ఆయిల్ తదితర అన్ని పరికరాల ధరలు పెరిగిపోవడం దీనితో కాస్ట్ ఆఫ్ జనరేషన్ 28 పైసలు పర్ యూనిట్ అవుతున్నది అటువంటి సందర్భంలో 16 పైసలు ఈనాడు రైతులకు యూనిటుకు చార్జి చేస్తున్నాం అది కూడా 10% సర్‌చార్జి ఉండేది అగ్రికల్చరిస్టుకు తీసి వేయడం జరిగింది కాబట్టి రైతులపైన బరువు ఉండదు ఇక తగ్గించాలంటే వీలు లేదు వీలైతే గౌరవసభ్యులు విద్యుచ్ఛక్తిని అన్ని గ్రామాలకు తీసుకుని వెళ్లాలి అందరూ అనుభవించాలంటే బోర్డుయొక్క ఫైనాన్సులు పెంచడానికి సహకరించాలని మనవిచేస్తున్నాను ఐతే మీటరు రెంటు వద్దు, మీటరు మేము కట్టుకుంటామంటున్నారు. ఎట్లా కట్టుకుంటారు ? వాటికి స్టాండర్డ్సు ఉన్నాయి.

కంపెనీలు టెస్టు చేసి ఎలక్ట్రిసిటీ బోర్డువారు మెయింటెయిన్ చేస్తారు ఆ బాధ్యతల బోర్డు మీద ఉంటుంది

శ్రీ జె దామోదరరావు —ఆ బాధ్యత రైతుల మీద విడిచిపెట్టండి

శ్రీ జి రాజారాం —మీటరు ఎప్పుడైతే చెడిపోయిందో దానిని రీప్లేసు చేయవలసిన బాధ్యత విద్యుచ్ఛక్తి సంస్థపైన ఉంటుంది కన్స్యూమరు పొరపాటు వల్లగాని నిర్లక్ష్యంవల్లగాని చెడిపోయిందని రుజువు అయితే కన్స్యూమరుపైన వేస్తారు కాని

శ్రీ బి ఎల్లారెడ్డి —ముందే చార్జి చేస్తున్నారు

శ్రీ జి రాజారాం —రీప్లేసుమెంటు కూడా చేస్తుంది బోర్డు

శ్రీ బి ఎల్లారెడ్డి —200 రూపాయలు చార్జి చేస్తున్నారు

శ్రీ జి రాజారాం —నేను రీప్లేసుమెంటు గురించి చెబుతున్నాను This includes maintenance, and everything It is in all States This is not peculiar to Andhra Pradesh

2-10 p m

మన రాష్ట్రములోని అనేక క్లస్టర్ స్కీములను కేంద్రప్రభుత్వానికి బోర్డ్ తరఫునుంచి గవర్నమెంటు తరఫున పంపించాము ఇంతవరకు 18 స్కీములు మంజూరు అయినవి అనేక స్కీములు అమలులో వున్నవి రాష్ట్రము మొత్తముమీద వెనుకబడిన ప్రాంతాలలో క్లస్టర్, మిని క్లస్టర్ స్కీములు తయారుచేస్తూ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్‌కి పంపించడం జరుగుతున్నది వాటి శాంక్షను విషయములోకూడ ప్రభుత్వము ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొంటున్నది హరిజన బస్తీల విద్యుదీకరణ గురించి ఈశ్వరీబాయిగారు, అనందాబాయిగారు చెప్పారు ఈనాటికి 10,450 గ్రామాలలో విద్యుద్దీకరణ జరిగితే 8000 పైచిల్లర హరిజన బస్తీలకు విద్యుద్దీకరణ జరిగింది ఇంకా 2000 గ్రామాలలో జరగాలి రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్‌వారు దాదాపు 958 గ్రామాల హరిజన బస్తీలకు శాంక్షను చేశారు ఇంకా అదనముగా 150 హరిజన బస్తీలు ఎలక్ట్రిఫై చేయాలి స్కీమ్స్ పంపించారు ఇదివరకే గ్రామాలు ఎలక్ట్రిఫై అయి వుండినట్లయితే అక్కడున్న హరిజన బస్తీలను ఎలక్ట్రిఫై చేయడానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ కార్యక్రమాన్ని తలపెట్టడమే కాకుండా చురుకుగా పనిచేస్తున్నది ఏగ్రామానికైనా క్రొత్తగా విదుద్దీకరణ శాంక్షను చేసేటపుడు హరిజనవాడకూడ ఇన్‌క్లూడ్ అయిన తరువాతనే ఆస్కీము శాంక్షను అవుతుంది లేకపోతేకాదు ఇదివరకువున్న 2 వేల హరిజన బస్తీలను దీనిక్రిందకు తీసుకువస్తున్నాము తమిళనాడు బోర్డర్‌మీద కర్నాటక, మహారాష్ట్ర బోర్డర్ మీదవున్న విలేజెస్‌ని వారు విద్యుద్దీకరణ చేశారు మనమే వెనుకబడిపోయి వున్నామనేదివుంది అందువల్ల బోర్డర్ విలేజెస్ అన్నీ ప్రయారిటీ బేసిస్‌మీద ముందుగానే ఎలక్ట్రిఫై చేయాలని ఎలక్ట్రిసిటీ బోర్డ్ నిర్ణయము తీసుకొన్నది కాబట్టి ఆ బాధవుండదు నా పాలసీ స్టేట్‌మెంటులో చాల క్లుప్తముగా చెప్పాను. టైము లేనందువల్ల వ్యక్తిగతముగా అందరి

గౌరవసభ్యులకు సమాధానము చెప్పలేకపోవడమే కాకుండా ఈ డిమాండుకే న్యాయము చేయడములేదు అనుకుంటున్నాను అయినప్పటికి గౌరవసభ్యులు నా డిమాండ్‌పైన వున్న కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకొని ఏకగ్రీవముగా ఒప్పుకొన్నప్పుడు అందరూ ఈ డిమాండును ప్రోత్సహించినట్లు భావిస్తాను అని మనవిచేస్తున్నాను

Mr Speaker —I shall now put the cut motions to vote

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 7,66,97,000 for Irrigation by Rs 100

1 మైనర్ ఇరిగేషన్‌కు తగు నిధుల కేటాయించనందులకు

2 గత సంవత్సరం కేటాయించిన నిధులను కూడా ఖర్చుచేయలేని ప్రభుత్వ అసమర్థతను నిరశించడానికి

3 కొద్ది వ్యవధిలో నిర్మాణం పూర్తి అయి, అధికోత్పత్తికి దోహదం చేయగల అనేక మైనర్ యిరిగేషన్ స్కీములు ప్రభుత్వానికి పంపినప్పటికి వాటి నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోనందుకు, ప్రారంభించిన స్కీములకు కూడా సరిపడు నిధులు కేటాయించనందులకు

The Cut motion was negatived

Sri M Nagi Reddy pressed for division and the House then divided Ayes—11, noes—52

The Cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 7,66,97,000 for Irrigation by Rs 100

దిండి ప్రాజెక్టు డాం పై షట్టర్సు నిర్మాణం కొరకు ప్రజల కోర్కెను మన్నించని ప్రభుత్వ చర్యకు నిరసనగా

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 64,45,44 000 for Irrigation by Rs 100

నాగార్జునసాగరు ఎడమ కాల్వ నిర్మాణానికై తగినన్ని నిధులను కేటాయించి, నల్లగొండ, ఖమ్మంజిల్లాలకు సత్వరం నీటిని అందించలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగ

To reduce the allotment of Rs 64,45,44,000 for Irrigation by Rs 100

ఖమ్మం జిల్లాలో నాగార్జునసాగరు కాలవతో ఉపయోగం లేని మెరక ప్రాంతమైన ఖమ్మం తాలూకాలో ప్రవహిస్తున్న "మునేరు, బుగ్గా, ఆకేరు" నదులకు ఇరిగేషన్ సౌకర్యం కలిగించలేని, ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా.

To reduce the allotment of Rs 64,45 44,000 for Irrigation by Rs 100

పోచంపాడు ప్రాజెక్టు త్వర నిర్మాణానికి గాను నిధులను పొందుటలో వైఫల్యము చెందిన ప్రభుత్వ విధానానికి నిరసనగా

The Cut motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 64,45,44,000 for Irrigation by Rs 100

శ్రీశైలం ప్రాజెక్టు 1963 లో ప్రారంభించి ఎంతో కాలము గడిచినప్పటికి దానికవసరమైన నిధులను కేటాయించి, త్వరగా పూర్తి చేయలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

The Cut motion was negatived

Sri M Nagi Reddy pressed for division and the House then divided Ayes—10, Noes—54

The Cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 64,45,44,000 for Irrigation by Rs 100

విశాఖపట్నం తాలూకాలో కణితి గ్రామ పెద్దచెరువు మరమ్మత్తు సక్రమంగా చేయనందున, చెరువు పూడ్చుకుపోతున్నందున, తగు చర్య తీసుకోనందున

To reduce the allotment of Rs 64,45,44,000 for Irrigation by 100

విశాఖపట్నం తాలూకా మధురవాడ దగ్గర—నద్దిగెడ్డ లిఫ్టు ఇరిగేషన్ స్కీమును మార్చి చెరువుగా మార్చినందున

To reduce the allotment of Rs 64,45,44,000 for Irrigation by Rs 100

విశాఖపట్నం తాలూకాలో నున్న దేవాడ గ్రామం నాన్ జేకవ్ విలేజ్ అని ఉన్న 30 చెరువుల మరమ్మత్తు చేయనందున

To reduce the allotment of Rs 64,45,44,000 for Irrigation by Rs 100

విశాఖపట్నం తాలూకాలో ఒక్కని పాలెం దగ్గర "తమురుగెడ్డ" నిర్మాణమునకు ప్రభుత్వం శాంక్షన్ ఇచ్చినా ఇంతవరకు నిర్మాణము ప్రారంభించనందున

To reduce the allotment of Rs 64,45,44,000 for Irrigation by Rs 100

విశాఖపట్నం తాలూకాలో 20 ఎకరాలు పైన ఆయకట్టుగల చెరువులను మరమ్మత్తు చేయనందున

To reduce the allotment of Rs 64,45,44,000 for Irrigation by Rs. 100

To reduce the allotment of Rs 43,23,76,000 for Power Development by Rs 100

వ్యవసాయ నీరపు గ్యారంటీ పా ఎమ్ జి ని రద్దు చేయలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

To reduce the allotment of Rs 43 23,76,000 for Power Development by Rs 100

సాంకేతిక పొరబాట్లతో మీటర్లు కాలిపోతే వీటి స్థానే ప్రభుత్వ ఖర్చులతో కొత్త మీటర్లను యివ్వలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

To reduce the allotment of Rs 43,23,76,000 for Power Development by Rs 100

గ్రామీణ ప్రాంతాలన్నింటిని విద్యుద్దీకరించలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

The Cut motions were negatived

Mr Speaker —The Question is

To reduce the allotment of Rs 43,23,76 000 for Power Development by Rs 100

విద్యుత్ ఉత్పాదక శక్తిని పెంచడానికి మన రాష్ట్రంలో చాలా అవకాశాలున్నప్పటికి మన రాష్ట్ర ప్రభుత్వం వాటిని క్రమంగా వినియోగించలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా.

The Cut motion were negatived

Sri M Nagireddy pressed for a division and the House then divided Ayes—10, Noes—54

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 43 23,76 000 for Power Development by Rs 100

వ్యవసాయానికై పెంచిన విద్యుత్ రేట్లను రద్దు చేయలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగ

To reduce the allotment of Rs 43,23,76,000 for Power Development by Rs 100

విశాఖపట్నం తాలూకాలో, తుంగలాం, నాతయ్యపాలెం, అక్కిరెడ్డిపాలెం, పిల్లపాలెం, దెదగంట్వాడ, దేవాడ గ్రామాలకు వ్యవసాయాభివృద్ధికై, గ్రామాలకు లైటింగుకు కరెంటు సప్లయి చేయనందున

To reduce the allotment of Rs 43,23,76,000 for Power Development by Rs 100

For failure to provide adequate funds to Power Projects

The Cut motions were negatived

Mr Speaker —The question is

"That Government be granted a sum not exceeding Rs 7,66,97,000 under Demand No XXXV — Minor Irrigation"

"That Government be granted a sum not exceeding Rs 23,69,70,000 under Demand No XLIV — Multipurpose River Projects"

"That Government be granted a sum not exceeding Rs 64,45,44,000 under Demand No XLV — Irrigation"

AND

"That the Government be granted a sum not exceeding Rs 43,23,76,000 under Demand No XLVI — Power Development'

The Motion were adopted

Please note the change in the timings The time for meeting on Monday is mentioned as 8-30 A M But the House now stands adjourned to meet at 9--30 A M on Monday, the 8th July 1974

2-35 P M The House then adjourned to meet again at 9-30 A M, on Monday, the 8th July, 1974